website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

ఆగష్టు 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-






మయూర్ హెర్బల్ ఫినాయిల్

ROSE, JASMINE, SANDAL, FRESH, LEMON

అందరికీ అందుబాటు ధరతో కేవలం రు. 2/- లకే పౌచ్ ప్యాక్.

మీ పరిసరాల పరిశుభ్రతే పరిపూర్ణ ఆరోగ్యం !




జన్మదిన శుభాకాంక్షలు !
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు
శ్రీ జ్వాలపురి శ్రీకాంత్‌గారి 17-8-2015 తేది జన్మదిన
సందర్భముగా వారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
ఈ సందర్భముగా చిత్తూరు జిల్లాలోని 21 దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు,
తిరుపతి - కాణిపాకం రోడ్డు మార్గంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానములో
అన్నదాన కార్యక్రమము జరిపించబడును.
ఇట్లు,
శివానందస్వామి
అర్చకులు,
పాకాల, చిత్తూరు జిల్లా.
సెల్ : 94948 07544
యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.
=150/-
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 . 94404 58966
యజ్ఞోపవీతం వారి
వివాహ బంధం - 3
కొద్ది కాపీలే వున్నాయి.
ఈ ప్రత్యేక సంచికలో 500 మంది అమ్మాయిల వివరాలు.
300 మంది అబ్బాయిల వివరాలు
200/- M.O. / D.D. D.T.D.C.
240/-
సెల్ : 99662 50595 . 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు
బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి.
అపుడే సమాజం బాగుంటుంది.
"సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే
బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి,
తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు
తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.
ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే
"స్వర్గధామమే" అవుతుంది.
ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక.

---

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.
మేనేజర్, యజ్ఞోపవీతం,



ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.






**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువ: । ఓం త థ్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యో న: ప్రచోదయాత్

సంపుటి : 13 (8) ఆగష్టు 2015 సంచిక : 5



## విషయసూచిక




| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| ఆగష్టు,సెప్టెంబరు,నవంబరు,డిశంబరు,జనవరి నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| ఐలయ్య కారుకూతలను ఖండించిన షణ్ముఖశర్మ | : | 7,8 |
| ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ వ్యాఖ్యలపై చింతలపాటి అక్షరాస్త్రాలు | : | 9,10 |
| ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ "కొత్తపలుకు"కు ఆంధ్రభూమి శాస్త్రి "చెత్తపలుకు" సమాధానం | : | 11 |
| రాధాకృష్ణ రెండవ కొత్తపలుకుకు "యజ్ఞోపవీతం" సమాధానం | : | 12,13,14,15 |
| త్వరలో ఆంధ్రప్రదేశ్‌కు సింగపూర్ ద బాస్ | : | 16 |
| ప్రకాశంజిల్లా బ్రాహ్మణ సంఘాల ఆవేదన | : | 17 |
| శ్రీవరలక్ష్మీ వ్రత కల్పం | : | 18- 22 |
| వార్తలు | : | 23,24 |
| పంచాంగములలో సిద్ధాంతం ఏకత్రిటిపై తీసుకరాలేమా?- శ్రీకప్పగంతుల | : | 25 |
| **ధారావాహికం:**బ్రాహ్మణ ఆణిముత్యాలు-గాయకుడు రామకృష్ణ,డా॥కలాం | : | 26 |
| **ధారావాహికం:** ఇంటి పేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 27 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస- శ్రీకప్పగంస్తుల సుబ్బరామ సోమయాజుల సిద్ధాంతి | : | 28,29 |
| **ధారావాహికం:** ధర్మసంఏహాలకు సమాధానాలు -శ్రీతెలకపల్లి | : | 30 |
| **ధారావాహికం:** జ్యోతిర్మార్గదర్శిని -శ్రీఅమరా సురేష్‌కుమార్ | : | 31 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : | 32 |
| **ధారావాహికం:**చిన్నారుల పేజి-ఇంద్రద్యుముని కథ | : | 33 |
| ఆగష్టునెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37 |
| ప్రకటన, వివవాహ పరిచయవేదికల సమాచారం | : | 38 |


గమనిక : స్థలాభావం కారణంగా ధారావాహికంగా ప్రచురిస్తున్న మానవధర్మచంద్రిక మరియు ఆధ్యాత్మరామాయణం లను ప్రచురించలేక పోతున్నాము. వచ్చే నెలలో యధాతధంగా ప్రచురించగలం.- సంపాదకులు


email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

### విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.7842691270.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260.
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీదేవులపల్లి పవన్‌కుమార్‌శర్మ,ఎర్రగొండపాలెం,ప్రకాశంజిల్లా,సెల్:9494868251.
శ్రీసోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.
శ్రీకె.రామారావు,విజయనగరం,సెల్:7075487254.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: **9966250595**ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవలెను.

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు


## జులై నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా నెల్లూరు ప్రతినిధి శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు-3 వార్షికచందాలు.
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు- 1వార్షిక చందాలు.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు- ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులుశ్రీకలువకొలను ప్రసాద్,కొలమిగండ్ల,కర్నూలుజిల్లా -1చందా.
మా ఆత్మీయులు శ్రీ యస్.నాగేశ్వరరావు,నరసరావుపేట - ఒక జీవితచందా.
మా ఆత్మీయులు శ్రీ ప్రసాద్,వినుకొండ- ఒక వార్షిక చందాను చేర్పించారు

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

**నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్తమైనదిగా ఉండాలి.శాశ్వతమైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి సంచిక వెలువడింది).అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.**

పత్రిక అంటే: *ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*





## తత్కాల్ టిక్కెట్ల కొనుగోలుకు గుర్తింపు కార్డు అవసరంలేదు

తత్కాల్‌లో టిక్కెట్లు బుక్ చేసుకొనే ప్రయాణికులు తమ గుర్తింపునకు సంబంధించిన రుజువును చూపాల్సిన అవసరం లేదు. ఈ మేరకు రైల్వే శాఖ తన నిబంధనలను సడలించింది. సెప్టెంబరు 1కల్లా ఇది అమల్లోకి వస్తుంది. మారిన నిబంధనల ప్రకారం కంప్యూటరీకరించిన రిజర్వేషన్ కౌంటర్‌లో తత్కాల్ టికెట్ కొనుగోలు చేయడానికి గుర్తింపు ధ్రువీకరణ నకలును సమర్పించాల్సినఅవసరం ఉండదు. అలాగే ఇదే తరహా టికెట్‌ను కౌంటర్ లో కానీ ఇంటర్నెట్‌లో కానీ కొనుగోలు చేసేటప్పుడు సదరు గుర్తింపుకార్డు నెంబరును కూడా ఇవ్వక్కరలేదని రైల్వే శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ప్రయాణ సమయంలో మాత్రం ప్రయాణీకులు తమ గుర్తింపు ధ్రువీకరణకు సంబంధించిన అసలు ప్రతిని చూపాల్సి ఉంటుంది. లేదంటే జరినామా కట్టాల్సి వస్తుంది. ప్రయాణీకులకు ఇబ్బందులు తొలగించేదుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

(కాశీనాథ్‌శర్మహైదరాబాద్)

నీవేమి చేయగలవో ప్రపంచానికి చెప్పకు,చేసి చూపించు.-నెపోలియన్.

గాయత్రి యంత్రం







# సంపాదకీయం


## పుష్కర మరణాలపై బాబుగారూ పశ్చాత్తాప పడినా, పీఠాధిపతులు, ప్రబోధకులే కారణమన్న ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ


**పు**ష్కర మరణాల ఘటన యావత్ భారత ప్రజల్ని కలిచివేసింది. ఇందుకు బాధ్యతగా భావించిన చంద్రబాబు సైతం పశ్చాత్తాపం చెందారు. కేవలం ఒక్క ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ (మేనేజింగ్ డైరెక్టర్) మాత్రమే ఈ దుర్ఘటనకు పీఠాధిపతులు,ప్రవచనకర్తలదే బాధ్యత అని **"ఆంధ్రజ్యోతి"**జులై 19న **కొత్తపలుకు** శీర్షికలో ఆయన ఆరోపించారు. రెండవకారణంగా మీడియా అని ఆయన విమర్శించారు. 144 సంవత్సరాలకు వచ్చిన ఈ మహాగోదావరి పుష్కరాల పుణ్యస్నానాలు ఆచరిస్తే మంచిది అని పీఠాధిపతులు,ప్రవచనకర్తలు చెప్పడం వల్లనే జనాలు తాము స్నానాలు చేయకపోతే పాపాత్ములుగా మిగిలిపోతామని భావిస్తూ తండోప తండాలుగా విచ్చేయడం వల్లనే త్రొక్కిసలాట జరిగిందట, అందుకే 29మరణాలు సంభవించాయని రాధాకృష్ణ ఆయన కొత్తపలుకులో వెల్లడించారు. ఈ ఘటనపై సాక్షాత్తు ఆ జిల్లాకలెక్టరే ఆరోజు సామాన్య ప్రజలకోసం కేటాయించబడిన పుష్కరఘాట్‌లో ముఖ్యమంత్రి ఆ ఘాట్‌లో రెండున్నర గంటలసేపు పూజాదికాలు చేపట్టడం,అంతవరకు వచ్చిన ప్రజల్ని ఆ ఘాట్ ముందు గేటు వద్ద నిలిపివేయడంతో లక్షలాదిమందితో ఆఘాట్ కిక్కిరిసిపోయిందని,చంద్రబాబు పూజాదికాలు పూర్తిచేసుకున్న తర్వాత ఆ గేటు ఒక్కసారిగా తెరవడంతో ప్రజలందరూ ఒక్కసారిగా ఘాట్‌లో ప్రవేశించడం, త్రొక్కిసలాట జరిగి మరణాలు సంభవించాయని కేంద్రానికి నివేదిక పంపినట్లు మనం పత్రికల్లో చూచాం.

అయితే రాధాకృష్ణకు చంద్రబాబుతో వున్న అనుబంధం,వ్యాపారలావాదేవీలువల్ల అసలు ప్రధాన కారకుడైన చంద్రబాబు పశ్చాత్తాపపడినా, రాధాకృష్ణ తన స్వామి భక్తిని చాటుకొనేందుకు ఆ ఘటనకు పీఠాధిపతులు,ప్రవచకులను బాధ్యులను చేస్తూ ఆయన **"కొత్తపలుకు"** పలికారు. చంద్రబాబు ఆఘటనపై చలించకపోతే మరణించిన వారి కుటుంబాలకు రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించేవారే కాదు. ఆయన్ను దగ్గరనుండి చూచిన వారికి ఎవరికైనా ఇది బోధపడగలదు. అంతటితో ఆయన పశ్చాత్తాపాన్ని ఆపుకోలేదు. ఆయన్ని నిద్రపోనివ్వలేదు. తొలిరోజు ఘటన జరిగిన తర్వాత మిగతా 11రోజులూ అన్నీ తానై అర్థరాత్రి అపర్రాత్రి కూడా అప్రమత్తతతో వ్యవహరించి తొలిరోజు మచ్చను పోగొట్టుకొనేలా చేశారు. అయితే ఈఘటనకు తానే బాధ్యుడనని పశ్చాత్తాపాన్ని బాహాటంగా అంగీకరిస్తే ప్రతిపక్షాల చేతిలో చిక్కినట్లు అవుతుదని ఒప్పుకోక,ఘటనపై న్యాయవిచారణకు ఆదేశించారు. ఇది నేటి సమకాలిన రాజకీయలాలలో పరిపాటి.

ఇక ప్రొఫెసర్ ఐలయ్య విషయం. ఇతనికి హిందూమతంపై,బ్రాహ్మణులపై ద్వేషం. పాపం ఆయన్ను పిలిచిన సభల్లో ఆయన ప్రసంగంలో వ్యక్తంచేయడం దీనికి వత్తాసుగా **"ఆంధ్రజ్యోతి"**లో తెలంగాణా,ఆంధ్రా ప్రధాన ఎడిషన్లలో ప్రచురించి పెద్దసంచలనవార్తగా ప్రచురించారు. మన వార్తలైతే హైదరాబాద్ ఎడిషన్‌లోనో,లేదా ఆజిల్లాలోనో లేదా జోన్‌లోనో ప్రచురిస్తారు. ఇది రాధాకృష్ణ నైజం. ఐలయ్య హిందూమతంపై,బ్రాహ్మణులపై చేసిన విమర్శలపై వి6అను టీవి ఛానల్ జులై16 చర్చావేదిక పెట్టింది. ఆయన దళితులకు జంధ్యంవేయాలట,వేదం నేర్పాలట ఇది ఐలయ్య కోరికట. దీనికి ఎవరు అడ్డుచెపుతున్నారు?బ్రాహ్మణులు దళితులకు జంధ్యంవేయరు. వేదం చెప్పాల్సిపనేముంది. ఇపుడు ఎవరికి వారే అన్యులు జంధ్యాలు వేసుకొంటున్నారు. వేదం నేర్చుకుంటున్నారు. బహుశా ఈ విషయం ఐలయ్యకు తెలియలేదు కాబోలు.


**గమనిక:** స్థలాభావం కారణంవల్ల మరిన్నివిషయాలు వ్రాయలేకపోతున్నాను.





ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

**సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: yagnopaveetham@gmail.com**



# ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల పండుగలు, సెలవులు మరియు శుభముహూర్తాలు

**ఆగష్టు 2015**
3. సంకట హర చతుర్థి, ఆశ్లేష కార్తె
10.శుక్రమౌఢ్యమి ప్రారంభం
12.మాసశివరాత్రి, గురుమౌఢ్యమి ప్రారంభం
15.భారతస్వాతంత్ర్య దినోత్సవం,
17.మఖ కార్తె, సింహసంక్రమణం
18.నాగ చతుర్థి, మంగళగౌరి వ్రతం
20.నాగపంచమి, శుక్రమౌఢ్యమి త్యాగము, సూర్యషష్ఠి వ్రతం
27.దామోదరద్వాదశి
28.వరలక్ష్మివ్రతం
29.రాఖీపౌర్ణమి, హయగ్రీవ జయంతి
31.పుబ్బకార్తె

**సెప్టెంబరు – 2015**
2.సంకటహర చతుర్థి
5.ఉపాధ్యాయదినోత్సవం, శ్రీకృష్ణాష్టమి,
9.గురుమౌఢ్య త్యాగము
11.మాస శివరాత్రిచ
13.పోలాల అమావాస్య
14.ఉత్తర కార్తె
16.వరాహజయంతి
17.వినాయకచవితి
18.ఋషిపంచమి
21.జ్యేష్ఠపంచమి
24.పరివర్తనైకాదశి, వామన జయంతి
25.బక్రీద్
26.శని త్రయోదశి
27.అనంతపద్మనాభ వ్రతం
28.హస్త కార్తె, మహాలయ పక్షారంభం
30.ఉండ్రాళ్ళ తద్దె
31.సంకటహర చతుర్థి, ఇందిరాగాంధి వర్థంతి

**అక్టోబరు 2015**
1.సంకటహర చతుర్థి
2.గాంధీజయంతి,
5.మద్వాష్టమి,
10.శనిత్రయోదశి
11.మాసశివరాత్రి, చిత్తకార్తె
12.మహాలయ అమావాస్య
13.దేవీనవరాత్రులు ప్రారంభం
15.మొహర్రం నెల ప్రారంభం
18.తులా సంక్రమణం
19.మూలా సర్వతీ పూజ, దేవిత్రిరాత్ర వ్రతం
21.దుర్గాష్టమి
22.మహర్నవమి
23.విజయదశమి
24.స్వాతి కార్తె, మొహర్రం
27.వాల్మీకి జయంతి
30.అట్లతద్దె

**నవంబరు 2015**
7.విశాఖ కార్తె
9.మాస శివరాత్రి
10.నరకచతుర్థి
11.దీపావళి అమావాస్య
12.కేదార గౌరి వ్రతం, కార్తీక స్నానారంభం, ఆకాశదీపారంభము
13.భగినీహస్త భోజనము
14.త్రిలోచన గౌరీవ్రతం, నేహ్రూ జయంతి
15.నాగుల చవితి
21.యజ్ఞవల్క్య జయంతి, అనూరాధ కార్తె
23.చిల్కుద్వాదశి, శ్రీసత్యసాయి జయంతి
25.కార్తీక పూర్ణిమ, గురునానక్ జయంతి
29.సంకటహర చతుర్థి

**డిసెంబరు 2015**
3.జ్యేష్ఠ కార్తె
6.అంబేద్కర్ వర్థంతి
9.మాస శివరాత్రి
16.మూల కార్తె
17.సుబ్రహ్మణ్య షష్ఠి
19.కాలభైరవాష్టమి
21.గీతాజయంతి, ముక్కోటి, వైకుంఠ ఏకాదశి
22.మత్స్య ద్వాదశి
23.హనుమత్ వ్రతం
24.మిలాదున్‌నబీ
25.క్రిస్‌మస్, దత్తాత్రేయ జయంతి
26.శివ ముక్కోటి
29.సంకటహర చతుర్థి, పూర్వాషాఢ కార్తె

**జనవరి 2016**
1.ఆంగ్ల సంవత్సరాది
6.సఫలైకాదశి
8.మాస శివరాత్రి
11.ఉత్తరాషాఢ కార్తె
12.శ్రీవివేకానంద జయంతి
14.భోగి, మకర సంక్రమణం
15.మకరసంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం
16.కనుమ
17.ముక్కనుమ, సావిత్రీ గౌరీవ్రతం
20.పుత్రైకాదశి
21.కూర్మద్వాదశి
24.శ్రవణ కార్తె
26.రిపబ్లిక్ డే
27.సంకటహర చతుర్థి
30.మహాత్మాగాంధీ వర్థంతి

**ఫిబ్రవరి 2016**
6.మాసశివరాత్రి, శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్టమి
18.భీష్మఏకాదశి, రామకృష్ణపరమహంస జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహర చతుర్థి

## ఆషాఢ మాసములో ముహూర్తాలు లేవు

శ్రీమన్మథనామసంవత్సరము గురుమౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు. శ్రీమన్మథనామసంవత్సరం నిజాషాఢ బహుళ ఏకాదశి సోమవారం తేదీ 10.8.2015 నుండి శ్రీమన్మథనామ సంవత్సర శ్రావణ శుద్ధ సప్తమి 22.8.2015 శనివారం వరకు శుక్ర మౌఢ్యమి. శ్రీమన్మథనామ సంవత్సర నిజ ఆషాఢ బహుళ చతుర్దశి తేదీ 13.9.2015 గురువారం నుండి శ్రీమన్మథనామసంవత్సరం శ్రావణ అమావాస్య తేదీ. 13.9.2015 ఆదివా రం వరకు గురు మౌఢ్యమి. అందువలన ముహూర్తాలు లేవు.

## అక్టోబరు శుభముహూర్తాలు

అక్టోబరు 18 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ పంచమి, జ్యేష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.49ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు.

అక్టోబరు 19 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.56 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

అక్టోబరు 23.శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.25 ని॥కు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

అకోబరు 26 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం.

అక్టోబరు 30 శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ తదియ, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.55 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

## నవంబరు శుభముహూర్తాలు

నవంబరు 1 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.28 ని॥లకు ఉపనయనంనూతన విద్యారంభం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు..

నవంబరు 2 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.58 ని॥లకు అన్నప్రాశన, గృహప్రవేశం, క్రవిక్రయాదులకు.

నవంబరు 5 గురువారం ఆశ్వీయుజ శుద్ధ దశమి, మఖనక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.15 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం నూతన వ్యాపారాదులకు

నవంబరు 6 శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ ఏకాదశి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.15ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయం, నూతన వ్యాపారాదులు

నవంబరు 16 సోమవారం కార్తీక శుద్ధ పంచమి, పూర్వాషాఢ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45 ని॥లకు నూతనవిద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

నవంబరు 18 బుధవారం కార్తీక శుద్ధ సప్తమి, శ్రవణ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 22 ఆదివారం కార్తీక శుద్ధ ఏకాదశి, ఉత్తరాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.9.45 ని॥లకు విద్యారంభంఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 27 శుక్రవారం కార్తీక బహుళ విదియ, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

నవంబరు 30 సోమవారం కార్తీక బహుళ పంచమి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.05 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

## డిసెంబరు శుభముహూర్తాలు

డిసెంబరు 2 బుధవారం కార్తీక బముళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.55 ని॥లకు నూతన విద్యారంభం ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 16 బుధవారం మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి వ్యాపారాదులకు.

డిసెంబరు 17 గురువారం మార్గశిర శుద్ధ షష్ఠి, శతభిష నక్షత్రం, ధనురల్గ్నం, ఉ.8.10ని॥లకు నూతనవిద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 18 శుక్రవారం మార్గశిర శుద్ధ సప్తమి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకువిద్యారంభం, ఉపనయనం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు

డిసెంబరు 20 ఆదివారం మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు విద్యారంభ, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 21 సోవవారం మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

డిసెంబరు 24 గురువారం మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 27 ఆదివారం మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.15ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు

డిసెంబరు 31 గురువారం మార్గశిర బహుళ షష్ఠి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.6.55ని॥లకు విద్యారంభం ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

## పుష్యమాసము – శూన్యమాసము ముహూర్తాలులేవు. (డిసెంబరు'15, జనవరి'16)

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,

2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం

2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు

2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.

2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.

మన సమస్యలకు పరిష్కారాలు మనదగ్గరే వుంటాయి, కానీ మనం ఎవరో పరిష్కరిస్తారనుకుంటాము.-షేక్స్‌పియర్.

# హిందూమతంపై,బ్రాహ్మణులపై ఐలయ్య కారుకూతలు.ఖండించిన పెద్దలు!

## ఆ తెలివి బీసీలకు లేదు!


- బ్రాహ్మణులపై దళిత, క్రైస్తవులే పోరాడాలి
- వేదాలకు వ్యతిరేకంగా రచనలు చేయాలి
- పుష్కరాలకు ఒక్కరూ పోకుండా చూడాలి..
- కంచె ఐలయ్య వ్యాఖ్యలు



పుస్తకావిష్కరణలో ఏపీ హోం ముఖ్య కార్యదర్శి ప్రసాదరావు, రిటైర్డ్ ఐఏఎస్ మాధవరావు తదితరులు

హైదరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): వేదాలు, బ్రాహ్మణులకు వ్యతిరేకంగా రచనలు చేయాలని ప్రొఫెసర్ కంచె ఐలయ్య పిలుపునిచ్చారు. ఐఆర్‌టీఎస్ రిటైర్డ్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్ రచించిన 'మెమొరీస్ ఆఫ్ దళిత్ సివిల్ సర్వెంట్' పుస్తకాన్ని బుధవారం హైదరాబాద్‌లో ఏపీ హోంశాఖ ముఖ్య కార్యదర్శి బి. ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంచె ఐలయ్య ప్రసంగిస్తూ... "ఈ దేశంలో బ్రాహ్మణ, అగ్రకుల ఆధిపత్యం నశించి... అంబేడ్కర్, జ్యోతిబా పూలే కలలు నెరవేరాలంటే వేదాలకు వ్యతిరేకంగా రచనలు చేయాలి. బ్రాహ్మణులపై పోరాడే తెలివి వెనుకబడిన వర్గాలకు లేదు. క్రైస్తవులు, దళిత మేధావులే ఆ పని చేయాలి" అని సూచించారు. ఈ దేశంలో హిందుత్వం ఉండరాదని కూడా అన్నారు. గోదావరి పుష్కరాలకు ఒక్కరు కూడా వెళ్లకుండా క్రైస్తవులు, దళితులు చూడాలన్నారు. భరత్ భూషణ్‌లో మంచి సేవాగుణం ఉందని ప్రసాదరావు ప్రశంసించారు. స్వీయ అనుభవాలతో భరత్ భూషణ్ రచించిన పుస్తకం అందరూ చదవతగ్గదన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూళ్ల కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... భరత్ భూషణ్ రాసిన పుస్తకంలో ఎన్నో మంచి విషయాలున్నాయన్నారు. కడుపు నింపుకోలేని, కాలికి చెప్పుల్లేని వారి గురించి ఆలోచించే మంచి మనసు ఆయనకుందని పుస్తకం చదివాక తెలుస్తుందని చెప్పారు. తెలంగాణలోని రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులతో విజ్ఞానాన్ని పెంపొందించే జైభీమ్ దీక్ష చేయిస్తున్నామని తెలిపారు. దళితులు రచనల్లో మరింత శ్రద్ధ చూపాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు సూచించారు. ఈ పుస్తకాన్ని తన తల్లికి అంకితమిస్తున్నట్లు రచయిత భరత్ భూషణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు దళిత, క్రైస్తవ అధికారులు, ప్రముఖులు హాజరయ్యారు.

## ప్రొఫెసర్ నోటిదులలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీసామవేదం షణ్ముఖశర్మ ధీటైన సమాధానం.



వేదాలు,బ్రాహ్మణులకు వ్యతిరేకంగా రచనలు చేయాలని ఈ మధ్య ఒక ప్రొఫెసర్ పిలుపునిచ్చారు.క్రైస్తవులు,దళిత మేధావులే ఆపనిచేయాలి. ఈ దేశంలో హిందుత్వం ఉండరాదు.గోదావరి పుష్కరాలకు ఒక్కరు కూడా వెళ్ళకుండా క్రైస్తవులు,దళితులు చూడాలి అని మాట్లాడారు. ఈ సభలో దళిత క్రైస్తవ అధికారులు ప్రముఖులు హాజరయ్యారు.ఇది **"ఆంధ్రజ్యోతి"** దినపత్రికలో ఇటీవల ముద్రితమైన వార్తాంశం.

ఇలాంటి సంఘటనలు కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నా హిందువులు ఉపేక్షిస్తున్నారు. అసలు దళితుల అభ్యున్నతి కోసం జరిగే సభలకి క్రైస్తవులు హాజరు కావడం దేనికి? క్రైస్తవం దళితులకు మాత్రమే పరిమితమా? అగ్రవర్ణాల్లో క్రైస్తవులు లేరా? ఆ అగ్రవర్ణ క్రైస్తవులు తమ కుల నామాలతోనే వ్యవహరింపబడుతున్నారే! వారు ఈ దళితులను తమ వర్గంలో కలుపుకోగలరా? పై వార్త ప్రకారం భారతదేశాన్ని క్రైస్తవ దేశంగా మార్చాలనే లక్ష్యం దానికి అడ్డుగా వున్న దేశపు సహజ మతమైన హిందూ ధర్మాన్ని కూలదోయాలి.అందుకోసం ఈ సంఘటన. ఇందులో దళిత జనోద్ధరణ క్రైస్తవోద్దేశ్యం కాదు.అందున అంబేద్కర్,జ్యోతిరావుపూలే వంటి మహాత్ముల వంటి ప్రస్తావన కూడా తెచ్చారు.కానీ వారు ఉభయులు కూడా క్రైస్తవులు కారు. అంబేద్కర్ హిందూమతంలో తనకు జరిగిన అనుభవాలు అవగాహనల మేరకు తాను బౌద్ధమతాన్ని స్వీకరించారు. ఇప్పుడా బౌద్ధాన్ని సదరు క్రైస్తవ మహాశయులు వ్యాప్తిచేయగలరా? ఇపుడు దళితులు అను పిలవబడుతున్న వర్గం వారి ఉద్ధరణకోసం స్వాతంత్ర్యానికి పూర్వమే హిందూమతంలో ఎందరో ఎన్నో సంస్కరణలు ఏర్పాటు చేశారు.

గాంధీ వంటి వారు హరిజనోద్ధ్యమాన్ని నడిపారు. ఆలయ ప్రవేశాలు కల్పించారు.స్వాతంత్ర్యం లభించిన నాటికి రాజ్యాంగ నిర్మాతలలో ప్రముఖులుగా దళితులని పిలవబడుతున్న వర్గంవారినే నియమించారు. ఆసమయంలో నిమ్నవర్గాలవారికి రిజర్వేషన్లు అని పెడితే భవిష్యత్‌లో ప్రమాదం వుంటుందని దేశహిత కాంక్ష అంబేద్కర్ మహాశయులు పేర్కొన్నారని,కాని కొద్ది కాలం నడిపి తర్వాత తొలగిద్దాం అని గాంధీ,నెహ్రూలే ఒత్తిడిచేశారని కొద్దిఏళ్ళక్రితం ప్రముఖ పాత్రికేయులు కులదీప్‌నయ్యర్ వ్రాశారు కూడా.అంబేద్కర్,పూలే వంటి మహాశయులు మనల్ని మనం సంస్కరించుకోవాలని కోరుకున్నారే కాని, పరాయి మతాల దాడులను ఆశించలేదు. ద్వేషాలతో వర్గవైషమ్యాలు కొనసాగాలని భావించలేదు.అలాంటి స్థితిలో రాజ్యాంగం కల్పించిన అనేక విధానాలతో ఈ దళిత వర్గాలవారు ఉన్నత పదవులను ఆర్థికంగా ఉన్నతిని సాధించారు. అందుకే పై వార్త ప్రకారం దళిత అధికారులు,ప్రముఖులు కూడా సభలు నిర్వహించగలిగారు.

**దేశంలో ఒక మతం నశించాలి అంటూ, మరొక మతం వారు సభ పెట్టి చెబితే అది రాజ్యాంగ విరుద్ధం అని కూడా అనలేనంత అణచివేత స్థితిలో హిందూజాతి వుంది.హిందువులు సభ పెట్టి ఈ దేశంలో ఇతర మతాలు వుండరాదు అని ఏనాడూ అనలేదు,అనలేరు. కలిసి బ్రతకడం వీరి స్వభావం,ఔదార్యం,మార్పిడులు,మారణహోమాలు వీరి సిద్ధాంతంలో లేవు.ఫలాన మత గ్రంథాలకు వ్యతిరేకంగా హిందూమేధావులు రచనలు చేయాలి అని హిందూ పెద్దలు ఏనాడూ తీర్మాణాలు చేయలేదు.హిందూ వ్యతిరేకులైన జంట మతాలు తీవ్ర పదజాలంతో ధూషిస్తున్నా సహిస్తున్నారు గానీ, ఎదురు తిరగడంలేదు.అసలు స్వాతంత్ర్యోధ్యమ కాలంలో,తదనంతరం కొంతకాలం వరకు హరిజనులుగా హిందూసమాజ వాహినిలో అంతర్భాగమై ఎదగవలసిన జాతిని దళిత అనే శబ్ధంతో వ్యవహరించవలసిన అవసరం ఎలా ఏర్పడింది? ఎవరైనా ఆలోచించారా?** వారు హైందవ సమాజంలో అంతర్భాగం కాకుండా చీల్చి వేరు చేయడానికి ఈ దళిత శబ్ధం వాడబడింది. నిజానికి అగ్రవర్ణాలవారు కొందరు పూర్వ సమాజంలో కొన్ని వైషమ్యాలను అవలంభించిన మాట వాస్తవమే. అది ఆనాటి సామాజిక వ్యవస్థలో కొందరు వ్యక్తుల స్వార్థం వలన ఏర్పడిన ఒక

మిగతా ప్రక్కపేజీలో . . .

వెయ్యిమైళ్ళప్రయాణమైనా కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమౌతుంది.-జపాన్‌సూక్తి.

7వ పేజీ తరువాయి . ..



దోషం. అంతేకానీ అది మతంలోని లోపం కాదు. ఆ దోషాన్ని నిర్మూలించే ప్రయత్నాలు జరుగుతూ హైందవ జాతి సమైక్యమౌతుంటే తట్టుకోలేని మతమార్పిడిదారులు కల్పించిన పదం **ఈ దళిత శబ్దం (రాజీవ్ మల్హోత్ర రచించిన బ్రేకింగ్ ఇండియా గ్రంథ ఆధారంగా)**

క్రైస్తవుల మార్పిడి ధోరణి నచ్చని బౌద్ధుడైన అంబేద్కర్ వంటి వారిని ఈ కుట్రలో వాడుకుంటూ విదేశీ మత మార్పిడి సంస్థలు ధనమధంతో చేసిన ఒక మహావ్యూహంలో భాగాలే పైన చెప్పిన ప్రొఫెసర్,తదితర మత ప్రముఖులు ఈ ప్రొఫెసర్ వంటివాడు గతంలో మీ ఆలయాల్లో దళితుల్ని పూజారులుగా,పీఠాధిపతులుగా పెడతారా? అని ప్రశ్నిస్తుంటారు. కానీ వారికి హిందూ మత స్వరూపం అర్థంకాలేదు అన్ని మతాల వలే హిందూమతం ఉండాలను కోవడం పొరపాటే! **అసలు ఏమతం ప్రత్యేకత దానిదే.** ఆయుర్వేదంలో అల్లోపతి వుండదు.అలాగని వాటిలో ద్వేషాలు లేవు. ఆలయ నిర్వహణకి కావలసిన ఆచారం,విజ్ఞానం,కఠోర నియమాలు, ఆహారవ్యవహారాలు,కుటుంబ పరంపరంగా అలవాటు అవుతాయి. నేర్పబడతాయి. అందుకు ఆబాధ్యత వారికి అప్పగించారు. పీఠాధిపత్యానికి ఉండవలసిన దీక్షావిధానాలు కూడా అటువంటివే. హిందూమతానికి పూజారి కావడమో,మఠాధిపతి కావడం లక్ష్యం కాదు.ఒక భక్తుడిగా,జ్ఞానిగా,యోగిగా పరిణమించడమే లక్ష్యం.

దళితులను,హిందూధర్మాన్ని అధ్యయనం చెయ్య నివ్వకుండా చరిత్రను తెలియనీయకుండా భారతజాతిలో పరస్పర సౌమరస్య స్థితి భంగపడేలా కేవలం ద్వేషాల్ని రెచ్చగొడుతున్న ఈ ధోరణులు సమాజ క్షేమాన్ని ఆశించేవారందరూ ఖండించాలి. ఈ క్రైస్తవ మత మార్పిడి చరిత్ర అనేక దేశాల్లో హింసతో రక్తపు టేరుల్ని పారించింది. వారిదేశాల్లో అనేక జాతుల్ని పశువుల కంటే హీనంగా హింసించిన వైనాన్ని చరిత్రలో చెరగని యదార్థాలు. ఇప్ప టికి అభివృద్ధివారి దేశాలలో వైషమ్యాలు కొనసాగుతూనే వున్నాయి. అటువంటి వారు మన దేశంలోని వైషమ్యాలను ఎత్తిచూపించడం గురివింద గింజ తంతు ఇవన్నీ విదేశీమత సంస్థల హస్తోదకంతో వెళ్ళమారుతన్నవే. కొందరు భూస్వాములు,ధన అధికార మతంతో నిమ్న జాతుల్ని హింసించారు. అది మత దోషం కాదు. మరి సదరు **బ్రాహ్మణులు శుచి, సదాచారం పేరుతో దూరంగా ఉన్నారు. బ్రాహ్మణుడు మడి కట్టుకుంటే తన కొడుకును కూడా దగ్గరికి రానీయడు. అదొక సమాచార వ్యవస్థ.దానిలో ద్వేషం ప్రసక్తి ఏముంది?** కానీ ఇతరుల్ని ఆదుకోవడంలో తమ పరిధిని పాటిస్తూనే ఎందరిపట్లనో సానుబూతి చూపించారు.

అంబేద్కర్ అసలు పేరు భీమ్‌రావు అంబేద్కర్ **అనేది బ్రాహ్మణ కుటుంబాలలో గృహ నామం.** (శాస్త్రి,మిశ్రా,శర్మ వలె) **ఒక బ్రాహ్మణ ఉపాధ్యాయుడు భీమ్‌రావును చేరదీసి తన అంబేద్కర్ ఉప నామాన్ని అతని పేరుతో కలిపాడు.** ఇది వాస్తవ చరిత్ర. కులాలకు అతీతులైన దేవతలని,ఋషులని వారి గ్రంథాలని కూడా కేవలం కులం కళ్ళద్దాలతో పరిశీలించి ద్వేషాన్ని జ్వలింప జేస్తున్నారు. చట్టం కల్పించే సౌకర్యాలని అడ్డం పెట్టుకొని అవేశకావేశాలతో అల్లరిచేసే విధంగా ప్రేరేపిస్తున్నారు. గతంలో వారు హింసించారు,అణచివేశారు కనుక ఇపుడు వారిని మనం హింసించాలి, అణచాలి అనడం ప్రతీకార ధోరణే కానీ పరిష్కార పద్ధతి కాదు. అదే ధోరణి స్వీకరించినట్లయితే స్వాతంత్ర్యానికి ఎందరో హిందువుల్ని ఊచకోత కోసి హిందూస్త్రీలను మానభంగాలు చేసి,గ్రంథాల తగలబెట్టి,ఆలయాలు ధ్వంసం చేసి,రక్తసిక్తం చేసిన ముస్లీం,క్రైస్తవ పాలకులు వారి వర్గాలు ఆచరించిన ధౌష్ట్యాన్ని దృష్టిలో పెట్టుకొని నేడు ముస్లీం క్రైస్తవ సోదరులను ద్వేషించి దూరం చేసుకోలేదు హిందూ జాతి. గతంలో వారు చేసిన దానికి నేడు బ్రతికి వున్నవారు ఎలా బాధ్యులౌతారు? అనే ఉదాత్భావంతో వ్యవహరించింది. హిందూ చాంధసవాది కూడా మత మార్పిడిని సహించదు. కానీ మతాలను గౌరవిస్తాడు. **భారతదేశం నుండి హిందూ మతం పోవాలని సభలు చేయడం నాగరిక సమాజం రాజ్యాంగ పరంగా క్షమించరాని నేరం. నీమతం గురించి చెప్పుకోవడానికి,ఇతర మతాల నిర్మూలను ప్రశక్తి దేనికి? కులాలు లేని మతాలు మాది అని గర్వంగా చాటుకొనే అన్య మతాలకి ఈ కులాల ప్రస్తావన ఎందుకు?**

**పుష్కరాలకు వెళ్ళరాదని పిలుపునిచ్చిన మత మార్పిడి వ్యాపారుల అసలు బాధ. ఈ పుష్కరాల వంటి మహత్ సందర్భాలలో సంఘటిత మౌతున్న హిందూ సమైఖ్యతను సహించ లేక పోవడమే. మత మార్పిడికి రాజద్వారాలు తెరచిన క్రైస్తవ రాజకీయనాయకులు కూడా పుష్కర స్నానాలు చేసి,తర్పణాలు వది లారు కదా? వారిని ఆపలేక పోయారా? ఎన్ని సభలు చేసి పుస్త కాలు ద్వేషాలను రెచ్చగొట్టిన ఋషుల తపశ్శక్తితో ఉద్భవించిన నిత్యసనాతన హైందవ ధర్మం చెక్కు చెదరదు.**

## ఐట్రాక్స్ ఇండియా



***భారతదేశం లోక్‌సభలో 48శాతం బ్రాహ్మణులు,భారత రాజ్యసభలో 36శాతం బ్రాహ్మణులు, గవర్నర్లు 50శాతం మంది, భారత ప్రభుత్వం క్యాబినేట్ మంత్రులు 33శాతం,భారత ప్రభుత్వ కార్యదర్శులు 54శాతం ,పర్సనల్ కార్యదర్శులు 70శాతం ,యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్స్‌లు 70శాతం,సుప్రీంకోర్టు జడ్జీలు 55శాతం, హైకోర్టులో జడ్జీలు 40శాతం, భారత రాయబారులు 41శాతం, భారత బ్యాంకులలో 57శాతం.ఎయిర్‌లైన్స్‌లో 51శాతం, ఐ.ఏ.యస్‌లు 61శాతం, ఐ.పి.యస్‌లు 51శాతం,సి.బి.ఐ/కస్టమ్స్‌లో 72శాతం,టి.వి/బాలివుడ్‌లో 83శాతం,పబ్లిక్ అండర్ టేకింగ్ కేంద్రంలో 57శాతం, ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రాలలో 82శాతం***

eT+~ ɥ²VŸDT TeÜ sÁ **121 కోట్ల భారత దేశ జనాభాలో బ్రాహ్మణులు కేవలం 3శాతంమంది మాత్రమే!**

ఆర్కే తొలి కొత్తపలుకు

# ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ వ్యాఖ్యలపై చింతలపాటి అక్షరాస్త్రాలు



*భారతదేశం సనాతన ధర్మానికి చిరునామా.యజ్ఞయాగాది క్రతువులలో అలరారే కర్మభూమి,పుణ్యభూమి.ప్రప్ర*
*గృహమై దానిలోని పూజా మందిరమే ఈ దేశం. పూజా పీఠంవద్ద చేసే పూజ ఇంటి మొత్తానికి శ్రేయోదాయకం*
*దేశంలో నిర్వహించే పూజలు,పునస్కారాలు, వేదపఠనం,పుణ్యకార్యాలు,ఘోమాలు,యజ్ఞయాగాదులు,నిత్యార్చనలు*
*ప్రపంచానికి శుభకరం.ఇంటిల్లి పాదికి మంచిదని ఎలాగైతే బెడ్‌రూములో,వంటింట్లో,బాత్‌రూములో పూజలు చేయ*
*ఈ భూమిమీద ఎక్కడా ఇది జరుగకపోయినా ఈ గడ్డపై నిర్వహించే క్రతువులు అందర్నీరక్షిస్తుంటాయి.ఇది కోట*

మన ముత్తాలు,వారి ముత్తాతలు అలా ఎన్నో వందల తరాల నుంచి అనుసరిస్తున్న సంప్రదాయం ఇప్పుడీ విశ్వాసాలు పాటిస్తున్న కోట్లమంది,మునుపు పాటించిన వందల కోట్ల మందిని వెర్రివాళ్ళగా జమకడుతూ ప్రింట్,టి.వి.మీడియాల వ్యాఖ్యానాలు,వ్యాసాలు వస్తున్నాయి.“**ఆంధ్రజ్యోతి పత్రికపై** తనకు గౌరవం వుంది.అప్పుడప్పుడు వాళ్ళు మంచి అంశాలు లేవనెత్తుతూ వుంటారు.ఆర్కేగారి వీకెండ్ వ్యాసాలు కూడా అప్పుడప్పుడూ బాగుంటాయి. **కానీ జులై 19 ఆదివారం నాటి వ్యాసం చాలా అభ్యంతరకరంగా వున్నది.**ఎవరికి నచ్చిన విశ్వాసాలను వారు అనుసరించే స్వేచ్ఛ దేశంలో అందరికీ ఉంది. నచ్చిన నటులు,పత్రికలు,టి.వీలు, పార్టీలు, సంస్థలు,సినిమాలు,నాయకులు,పుస్తకాలు,మతాన్ని, గురువులను అభిమానించడం తనకు ఇష్టమని ఫలానేది పాటించేవారు మూర్ఖులని చెప్పడానికి **ఆర్కేగారి అర్హత ఏమిటో?**

కొన్ని సినిమాల విడుదలప్పుడు తొక్కిసలాటలో జనం చనిపోయిన ఘటనలు వున్నాయి.ఆ సినిమాలకు నీ పత్రికలో,టి.వీలో ఇచ్చిన ప్రచారమే కారణం అంటే మీరు అంగీకరిస్తారా? వేల వాహనాల్లో లక్షలాదిని తరలించిన కొన్ని పార్టీలు సభలు పెడతాయి.ఆ క్రమంలో అడపా తడపా ప్రమాదాలు జరిగి చనిపోయిన ఉదంతాలూవున్నాయి. పార్టీలను,సభలను ర్యాలీలు పెట్టవద్దని మీరు సూచిస్తారా? ధర్నాలు,రాస్తా,రైల్‌రోఖోలో,ఉద్యమాల్లో కొలది వాహనాలు నిలిచిపోయి...అంబులెన్స్‌లు ఆగిపోయి ప్రాణాలే పోగొట్టుకున్న దృష్టాంతాలు వున్నాయి.**మీ పత్రికలు,టి.వీల కవరేజ్‌వల్లే అవి జరుగుతున్నాయి కాబట్టి ఉద్యమాలను నిషేధిచాలంటే మీరు ఏమంటారు?** మేడారం,సమ్మక్క,సారక్కల జాతరకు పుష్కరాలకంటే ఎక్కువ జనం వెళతారు. బస్సులపైన కూర్చుని వెళతారు. బస్టాండులలో నేలపై పడుకుంటారు. ఆధ్యాత్మిక ఉత్సవాలకు జనం హాజరు కావడం ఇదేం కొత్తకాదు.పుట్టగొడుగుల్లా ఛానళ్ళు పుట్టుకొచ్చి ఇప్పుడు రద్దీని చూపిస్తున్నాయి తప్ప,జనం హాజరు ఎప్పుడూ వుండేదే.నిన్నటికి నిన్న పూరీ జగన్నాథ రథయాత్రకి 30లక్షల మంది హాజరయ్యారు. అయ్యప్ప జ్యోతి దర్శనానికి లక్షలకు లక్షల భక్తులు వెళతారు.**వీరందరు మీ దృష్టిలో తెలివితక్కువ వారా మిస్టర్ ఆర్కే.?**

**ఆర్కే వ్యాసంలో ప్రస్తావించిన కొన్ని అంశాలకు తన స్పందన తెలిపారు.**

**ఆర్కే:** ***సృష్టిని పూజించాలా?సృష్టికర్తను పూజించాలా?***

సృష్టికూడా సృష్టికర్తలో భాగమే.నదీనదాలను,గోవు,పశుపక్ష్యాదులను,రాయిని,రప్పను పూజించే సంస్కృతి,సంస్కారం ప్రజలకు వుంది. మధ్యలో **మీకెందుకు అభ్యంతరాలు**? తమ ఇంట్లో వాళ్ళ తాతగారు ఇంకు పెన్ను,డైరీలు బయటపారేసిన తన తాత ఫోటోను పూజించమన్నట్లు వుంది మీరిచ్చిన సలహా. ***“యద్భావం తద్భవతి”.***

**ఆర్కే:** ***తెలుగునాట భక్తి పేరిట జరుగుతున్నది వ్యాపారం.***

నిజమే. మీడియా చేస్తున్నది అదేగా. యంత్రాలు,రుద్రాక్షలు, జాతిరత్నాల పేరుతో అరగంట వాణిజ్యకార్యక్రమాలు ఇస్తూ ప్రజల విశ్వాసాలను సొమ్ముచేసుకుంటున్నది మీరు కాదా?

**ఆర్కే:** ***తెలుగునాట ఇప్పుడు భక్తి మాఫియా రాజ్యమేలుతుంది.***

**ఈ పదం అనుచితం,అవాంఛనీయం. చేతిలో కవర్లు,వాటర్‌బాటిల్ పెడితేనే వార్తలు వ్రాసే విలేకర్లు ఉన్నారని...మొత్తం మీడియానే అలా వుందంటే మీరు అంగీకరిస్తారా?** మఠాధిపతులను బ్లాక్‌మెయిల్ చేసి కేసులు ఎదుర్కొంటున్న మీడియాపై లోగడ మీరే కథనాలిచ్చారు.**అలాగని మీడియా అంతా బ్లాక్‌మెయిలింగ్ బాపతే అంటే ఏకీభవిస్తారా?**అన్ని వ్యవస్థల్లో వున్నట్లే ఇక్కడా స్వార్థపరులుంటే నిర్దుష్టంగా ప్రస్థావించండి తప్ప,గాలిలోకి కాల్పులు జరిపినట్టు అస్పష్ట సమాచారంతో మాట్లాడవద్దు.

**ఆర్కే:** ***ప్రవచనాలు చెప్పేవారు పుట్టుకొచ్చారు.***

ప్రవచనాలు చెప్పేవారు పుటుకొచ్చారనడం పుట్టుగ్రుడ్డితనంతో చేసే వ్యాఖ్య.**పూర్వం నుంచి ఊరి శివాలయంలో భారత,భాగవత, రామాయణాదులు చెప్పేవారు ఎప్పటినుంచో వున్నారు.**రేటింగుల కోసం మీమీడియా కళ్ళు తెరచి వారిని చూపిస్తుంది తప్పితే... వారెవరూ రాజకీయనాయకుల్లా కవరేజికోసం ప్రాకులాడరు.

**ఆర్కే:** ***కలుషితంగా వున్నా లెక్కచేయకుండా మునగాల్సిందే,పుణ్యం మూటకట్టుకోవలసిందేనని ప్రజలంతా భావించే స్థితి కల్పించారు.***

కాలుష్యం ఉందని హైదరాబాద్‌లో మీరు తినడం,తిరగడం మానేస్తున్నారా? కాలుష్యమని తెలిసి సగంమంది ప్రజలు మంచినీరు తాగకుండా మానేస్తున్నారా? తరించడానికి 12ఏళ్ళుకోమారు వచ్చే సందర్భం కాబట్టి అసౌకర్యంగావున్నా ఇష్టపూర్వకరంగా వెళ్ళి ఆచరిస్తున్న స్నానాన్ని అజ్ఞానంగా భావించడమూ నిజమైన అపరి పక్వత.

**ఆర్కే:** ***కృత్య అనే రాక్షసి పుష్కర స్నానం చేసిన వారి పుణ్యాన్ని తినేస్తుందని చాగంటిగారు చెప్పటం గురించి-***

శాస్త్రంలోవున్న విషయాన్ని వారు ప్రస్థావించారు.ఆచరించడం, ఆచరించకపోవడం ఎవరి ఇష్టంవారిది.శాస్త్రాన్ని చెప్పడమే తప్పు అనడం ఒప్పు కాదు.మీరు వీకెండ్ ఆర్టికల్ వ్రాసినట్లుగా

**మిగతా ప్రక్క పేజీలో . . .**

**ఎవరేమి అనుకున్నప్పటికీ నీపనిని నీవ్వ నిర్దిష్టంగా చేసుకుంటూ పోవాలి.-పైథాగరస్.**

9వ పేజీ తరువాయి . . . .

పురాణాలను,శాస్త్రాలను ఎవరికి తోచినట్లు వారు వ్రాయరు. సనాతన ధర్మాన్ని అనుసరించి చెబుతారు.మీరు ప్రొద్దున్నే ఇచ్చే ఒక మతం వారి వాణిజ్యప్రకటనల్లోలాగా ప్రార్థన చేయగానే కాళ్ళు లేనివారు నడిచివస్తారని చెప్పలేదుగా.వాటిని ఎందుకు ప్రస్తావించరు? అవి మీకు డబ్బులిచ్చి పోషిస్తున్నందుకా?ఒక్కో ప్రవచకారుడు ఒక్కోటి చెబుతున్నారని మీరు అనవచ్చుగాక. ఒకే రోగానికి ఒక్కో ఆసుపత్రిలో ఒక్కో మందు వ్రాస్తున్నారు.మీరు చెప్పే సోకాల్డ్ సైన్సు చదివిన వైద్యులు.ఎవరు ఒప్పు? ఏ శాస్త్రమైనా... అది వైదికమైన వైద్యమైనా మహాసముద్రమంత లోతు వుంటుంది.ఏ ఒక్కరూ దాని లోతు చూడ లేరు. వారికి అందుబాటులోవున్న,వారి అధ్యయనం చేసిన దాని ప్రకారం నడుచుకుంటారు.మీకు బాగా అర్ధమయ్యేలా చెప్పాలంటే ఒక ప్రెస్‌మీట్/ఘటన జరిగితే ఒక్కో మీడియా ఒక్కో లీడ్ తీసుకున్నట్టు ఒక్కొక్కరి ప్రజెంటేషన్ ఒక్కోలాగా వుంటుంది.

**ఆర్కే:** ***స్వాములు తమకు స్వంతగా భక్తి ఛానళ్ళు ఏర్పాటు చేసుకుంటున్నారు.మీ దృష్టిలో రాజకీయ నాయకులు,రియల్ ఎస్టేట్‌దారులు, అడ్డదారిలో, రాజకీయ ఆశ్రయంతో ఎదిగిన వారు మాత్రమే ఛానళ్ళు పెట్టాలా?***

**ఎక్కడ వుండేవారు ఇప్పుడు ఎలా ఎదిగారో జనానికి తెలియదా?** క్రైస్తవ మత సంస్థల నుంచి కోట్ల రూపాయలు తీసుకుని రోజూ గంటల తరబడి మీ ఛానల్స్‌లో ప్రచారం చేస్తే తప్పుకాదా?పది **శాతం కూడా ఒక మతం కోసం పది ఛానళ్ళు వుండగా లేనిది 80 శాతం ప్రజలున్న హైందవవుల కోసం స్వంతగా ఛానళ్ళు పెట్టుకుంటే మీకు కంటగింపు ఎందుకు? తిరుమల నుంచి మారుమూల గుడి వరకు ప్రతి హిందువూ తన జేబులో నుంచి తీసిస్తున్న విరాళాలతో** పనిచేస్తున్నవే. ప్రజలు వాటిని పోషించుకుంటున్నారు.ప్రజలిచ్చిన **వితరణతో ప్రజలకోసం ఛానళ్ళు పెడితే మీకెందుకు బాధ.విదేశాల నుంచి డంప్ అయిన డబ్బులతో మత ప్రచారం చేసుకునే ఛానళ్ళను ఈ ప్రశ్న ఎందుకు అడగరు?** ఇతర పార్టీల వారిని తమ పార్టీలోకి ఫిరాయింపులు ప్రోత్సహించినట్లు ఎరలతో మత మార్పిడుల నుంచి తమ ధర్మాన్ని కాపాడుకొనే ప్రయత్నాలకు మీరు అడ్డుపడదలచారా?

**ఆర్కే:** ***దళితులు,హిందూ ధర్మానికి దూరంగా ఎందుకు వుండిపోతున్నారు.***

దళితులు అందర్నీ ఒకే గాటన కట్టడం వారిని అవమానించడమే అవుతుంది.కొందరిపై వున్న వివిధ ప్రభావాలను సరిదిద్దివారిని తమతో తీసుకువెళ్ళే ప్రయత్నం నిరంతరం హిందూధర్మం చేస్తుంది. నీ **రాతల్లోనే వివక్ష తప్ప ఎవరిచేతుల్లోనూ లేదు.ఛానల్ పెడుతున్నారని మీరు ఆడిపోసుకున్న స్వామి పరిపూర్ణానంద ఎన్ని గ్రామాల్లో,ఎన్నివేలమంది దళితులతో సహపంక్తి భోజనం,ఆలయ ప్రవేశం చేసారో మీకు తెలుసా?**

**ఆర్కే:** ***ప్రవచనాలతో పరివర్తన వచ్చుంటే ఈరోజు సమాజంలో అధర్మం ఇంతగా విజృంభించి వుండేది కాదు.***

రోడ్డుకు ఎడమవైపు నడవండి అని,వన్‌వే ట్రాఫిక్‌లో ఎదురు వెళ్ళవద్దు అని చట్టం చెబుతుంది.ప్రతిచోటా పోలీసులు బోర్డులు పెడతారు.చాలామంది వాటిని పాటించరు అలాగని చట్టం రద్దు చేయాలా? పాటించని వారి గురించి బోర్డులు పీకి పారెయ్యాలా? ధర్మబోధ,హిత బోధ చేయడం విజ్ఞుల విద్యుక్తధర్మం,పాటించడం శ్రేయోదాయకం.పాటించకపోతే ఫలితాలు అనుభవిస్తారు. కనీసం ఆ చట్టం,ఆబోర్డులు వున్నాయి కాబట్టే ఆమాత్రమైన సురక్షితంగా రోడ్డుమీద నడవ గలుగుతున్నారు.అలాగే ధర్మం ప్రచారం కారణంగానే సమాజం అల్లకల్లోలం కాకుండా అంతో ఇంతో జనం ధర్మబద్ధంగా జీవిస్తున్నారు.అయినా **ప్రవచనాలవల్ల మేము మారామో లేదో మీదగ్గరికి వచ్చి నిరుపించుకోవాలనా? మీ ఉద్దేశ్యం?** మీ మీడియా దృష్టిచర్చల పేరుతో పార్టీలమధ్య తగవులు పెట్టడంపైనే మీ ఆసక్తి. **సెలబ్రిటీలపై గాసిప్స్ పట్లే మీకు అనురక్తి. డబ్బులిస్తే దేని ప్రసారానికి,ప్రచారానికి అయినా వెనుకాడకపోవడమే మీకు భుక్తి.-చింతలపాటి రవి తేజశాస్త్రి,** (WWW.KOSTALIFE.COM)




## రెండురాష్ట్ర ప్రభుత్వాలు రాధాకృష్ణపై క్రిమినల్ కేసులు పెట్టాలి-ద్రోణంరాజు

**పీ**ఠాధిపతులు,ఆధ్యాత్మిక ప్రవచకారులను హిందూ మత సంప్రదాయాలను బ్రాహ్మణులను పదే పదే అవమాన పరుస్తున్న **"ఆంధ్ర జ్యోతి"** పత్రికాధిపతి మీద రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే క్రిమినల్ కేసులు పెట్టాలని అఖిల బ్రాహ్మణ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్ కోరారు.వేమూరి రాధాకృష్ణ వర్గం వారే వ్యాపారాలు విస్తరించుకొని సమాజాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చలాయిస్తున్నాయన్నారు.అన్ని రకాల దినపత్రికలు భక్తి ఛానళ్ళు,పచ్చళ్ళు,ఇతర టి.వి.ఛానళ్ళు ఈవర్గం వారి కనుసన్నలలోనే నడుస్తున్నాయన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో వీరి కుటుంబానికి పొలాలున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం వీరి చేతుల్లోనే నలిగిపోతున్నది. రేపు నిర్మించబోయే రాజధానిలో చిన్న పాన్‌షాప్ నుంచి పెద్ద మల్టీప్లెక్స్‌ల వరకు వీరి చేతుల్లోకి వెళతాయి. వీరి వ్యాపారాల్లో నలిగిపోయేది యితర కులాల వారే. యస్.టి./యస్.సి వారు యిప్పటికే వీరి చేతుల్లో నలిగిపోతున్నారు. యితర కులాల వారికి పైన చెప్పిన ఏ వ్యాపారాలు లేవు.మరి వేమూరి రాధాకృష్ణకు తమ వర్గం వారి దాష్టికాలలో చిద్రమైన యస్.సి/యస్.టి వారి జీవితాలు గుర్తుకు రాకపోవడం శోచనీయం. రాధాకృష్ణ మీవర్గం వారు ఇతర వర్గాల వారి మీద చేస్తున్న దాడులు తెలియవా? చేతిలో పత్రిక,అంగ బలం,ఆర్ధిక బలం,రాజకీయ బలంతో విర్రవీగుతున్న రాధాకృష్ణ టి.వి.ని తెలంగాణాలో ఆపుచేయించినా బుద్ధి రాకపోవటం శోచనీయం. తన వర్గంవారు పీఠాధిపతులుగా,ప్రవచకారులుగా లేరనే అసూయతో రాధాకృష్ణ హిందూ మతం మీద మన వారసత్వ సంస్కృతి మీద మన పురాణాల మీద విషం కక్కుతున్నాడని,వర్గాల కుంపట్లు మళ్ళీ రగిలిస్తున్నడని, బ్రాహ్మణ ఆధ్యాత్మిక ప్రవచనకారులు మీద పడి ఏడుస్తున్నాడని ద్రోణంరాజు తీవ్రంగా విమర్శించారు.

నిరాశ,నిస్పృహలకు లోను కాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏపనైనా సాధించగలం-హెలెన్ కెల్లర్.

ఆర్కే తొలి కొత్తపలుకు

# ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ "కొత్తపలుకు'కు ధీటుగా ఆంధ్రభూమి యం.వి.ఆర్‌శాస్త్రి "చెత్తపలుకు" సమాధానం!





మార్క్‌ట్వేన్ రాసిన "రాజు–పేద"లో దెబ్బలబ్బాయ్ గుర్తున్నాడా? రాజకుమారుడు తప్పుచేస్తే పాఠాల పంతులు దెబ్బలబ్బాయిని కొడుతుంటాడు. ఎందుకంటే బ్రిటీషు మహాసామ్రాజ్యానికి కాబోయే చక్రవర్తి మీద ఎవరూ చేయిచేసుకోకూడదు కనుక. అలాగే ధర్మప్రభువు చంద్రబాబు తప్పుచేస్తే దర్బారు బాకా భజంత్రీలు అందరికీ లోకువైన దెబ్బలబ్బాయిలను ఎడా పెడా బాధేస్తున్నారు. రాజమండ్రి పుష్కరాల రేవులో 27మంది ప్రాణాలుతీసిన తొక్కిసలాటకు ముఖ్యమంత్రి అసలు ముద్దాయి ఎంత మాత్రంకాదట. సామాన్యులకు కేటాయించిన రేవులోకి నాయుడుగారు హఠాత్తుగా చొరబడి ఎన్నో గంటలనుంచి స్నానానికి వేచివున్న లక్షల జనాన్ని ఎటూ మెసలకుండా బంధించి పబ్లిసిటీ యావలో డాక్యుమెంటరీ ఫిల్మ్‌చిత్రీకరణ రంధిలో రెండు గంటల విలువైన సమయం సపరివార జలకాలాటలకు వృధాచేయడం అనర్థానికి మూలమంటే కళ్ళుపోతాయట. మరి జరిగిన ఘోరానికి ఎవరిని తీయాలి ఉరి?

ఉన్నారుగా తేరగా....? అందరికీ అలుసైన వాళ్ళు...! *ధర్మం, శాస్త్రం, సంప్రదాయం గురించి అక్షరం ముక్క తెలియని శుంఠలుకూడా ఒంటికాలిమీద లేచేవాళ్ళు...*

ఇంకెవరు? పీఠాధిపతులు, హిందూమతం పెద్దలూ, పండితులు. తెలుగునాట ఇప్పుడు భక్తిమాఫియా రాజ్యమేలు తున్నదట. స్వయం ప్రకటిత పీఠాధిపతులు, వారికి తోడుగా ప్రవచకారులు పుట్టుకొచ్చి భక్తి పేరిట ప్రజలను మానసిక రోగులుగా మార్చివేశారట. పుష్కరాల ప్రారంభంలోనే స్నానంచేస్తే పుణ్యం వస్తుందని చాగంటి వంటి వారు ప్రేరేపించడం వల్లే ... రోజుకో కొత్తస్వామి ఛానళ్ళల్లో ప్రత్యక్షమై ప్రవచనాల పేరిట ప్రజలను భయకంపితులను చేయటంవల్లే తెలుగు ప్రజలు లక్షల సంఖ్యలో పూనకం వచ్చినట్లు గోదావరిలో మునకలేసారట. పుణ్యస్నానాలు ఆచరించకపోతే పాపులుగా మిగిపోతామన్న భయంతో ముందుగా వెళ్ళి పుణ్యం పొందాలని ఎగబడి 27మంది ప్రాణాలు వదిలారట. అనగా తప్పు విరగ బడిన జనానిదే తప్పా... ఆ జనాన్ని సరిగా నియంత్రించలేక చవకబారు పబ్లిసిటీ కోసం చిత్ర విచిత్ర విన్యాసాలు చేసి మనుషుల ప్రాణాలను తీసిన తమ కులవేల్పుది ఎంతమాత్రం కాదని పచ్చబ్యాండు మేళగాళ్ళ మద్దెల దరువు.

లాభంలేని వ్యాపారి వరదనపోడు. సొంత లాభం లేకుండా ఏ మీడియావాడు గవర్నమెంటుకు గొడుగు పట్టడు. ముఖ్యమంత్రి ఎక్కడికి వెళితే అక్కడ ఓ.బీ వ్యాన్లు, కెమెరాలు పెట్టి, పబ్లిసిటీ ప్రసారాన్ని అన్ని ఛానళ్ళకు పంచి పెట్టే కాంట్రాక్టును ఏ టెండరూ లేకుండా అప్పనంగా కొట్టేసి, ఖర్చులు పోను, నెలకు కనీసం అరకోటి తేరగా నొల్లుకొంటున్నవారికి ఆ ముఖ్యమంత్రి లోపాలు, పాపాలు కలికానికైనా కంటపడవు. వృత్తి ధర్మాలు ప్రజల పట్ల బాధ్యతలు సుతరాము పట్టవు. పి.ఆర్.ఓ. పనికి ఒప్పుకున్నాక సర్కారు అపరాధాలను ఎలాగైనా వెనకేసుక రావాలి. వేరే వాళ్ళని అంటే ఊరుకోరు కాబట్టి ఊరి పిడుగును నోరూవాయీలేని హిందువులమీద పడవేస్తే సరి!

ప్రధానంగా పితృతర్పణం, పిండప్రధానాలకు ఉద్దేసించిన పుష్కర స్నానాన్ని ఇంటిల్లిపాది ఎగబడే వేలం వెర్రిగా మార్చడానికి– పనిలేని ఛానళ్ళల్లో పనికి మాలిన ప్రవచనకారుల పాత్రను మేము కూడా ఖండిస్తున్నాం. కానీ జరిగిన ఘోరానికి ప్రవచకారులను, పీఠాధిపతులను, స్వాములను బలిపశువుల చేసి అసలు నేరస్తులను బయట వేయాలని చూడడం దారుణం. ప్రవచకర్తల అధిక ప్రసంగాలను సమర్థించవలసిన పనిలేదు. కానీ– *వాటిని విపరీతంగా వ్యాప్తి చేయడంలో పత్రికల నిండా, ఛానళ్ళగుండా పుష్కరాల హిస్టీరియాను ప్రేరేపించడంలో ఇపుడు తప్పులెన్నుతున్నవారు మూటకట్టుకున్న పుణ్యం తక్కువ కాదు. 144ఏళ్ళ తరువాత వస్తున్న మహాపుష్కర మంటూ తమ మీడియాలో తాషామర్పాలు మోగించి, ప్రత్యేక సంచికలు వేసి, ప్రత్యేక కార్యక్రమాలు నడిపినవారే 144ఏళ్ళ లెక్క ఎక్కడిదని ఇపుడు ఎదురు సవాలు విసరడం తెంపరితనం.* ప్రవచనాలు చేసే వారిలో కొందరు అయోగ్యులు వున్నంతమాత్రాన ప్రవచనకర్తలందరూ అయోగ్యులనడం దుర్మార్గం. చాగంటి కోటేశ్వరరావు చెప్పేదానికి శాస్త్రప్రామాణికత ఎంత, కల్పిత మెంత, ఆయన పాండిత్యపు లోతు ఎంత అన్న విషయాలు పక్కన పెడితే... కాసుల యావ లేకుండా కోట్ల జనానికి అను నిత్యం తనకు తోచిన మంచిమాటలు చెబుతూ, లక్షలాది యువతను ధర్మమార్గానికి తన పద్ధతిలో మరలిస్తూ... సామాజిక, సాంస్కృతిక విషకాలుష్యాలను తట్టుకోవడానికి ఆయన గణనీయంగా తోడ్పడుతున్నారు. అసమర్థ పాలకుల బాధ్యతారాహిత్యానికి చాగంటి వంటివారా? పాపాల భైరవులు?

పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ఛానళ్ళు, తమకు తోడుబోయిన శాల్తీల చేత ఏదో వాగిస్తే, మధ్యలో పీఠాధిపతులు ఏమి చేశారు? ఎక్కడెక్కడివారూ పోయి పుష్కరంలో మొదటిరోజే మునగాలని, లేకుంటే నరకానికి పోతారని ఏ పీఠాధిపతి ఎప్పుడు చెప్పారు? పుష్కరాల్లో దళితులు పాల్గొనలేదనడమే పెద్ద అబద్ధం కాగా, దాన్ని తీసుకుపోయి స్వాముల మెడకు చుట్టటం ఏ రకమైన పైత్యం? ఎందరో పీఠాధిపతులు మఠాధిపతులు దళితవాడల్లో తిరుగుతూ, సహపంక్తి భోజనాలు చేయిస్తూండగా... ఆ స్వాములు దళితులను ముట్టుకోవటమే మహాపాపంగా చెబుతున్నారని గావు కేకలు పెట్టటం ఎటువంటి వైకల్యం? హైందవ స్వాములు దళితులను తాము ఎంతవరకు దరి చేర్చుకుంటున్నారు? మొసలికన్నీళ్ళు కార్చేవారిలో ఎంత మంది తమ పిల్లలను ఏరికోరి దళితులకు ఇచ్చి పెళ్ళిళ్ళు చేస్తున్నారు? అసలు హిందూమతం మీదే గౌరవం లేనివాళ్ళు ఆ మతానికి దళితులు దూరం అవుతున్నారని వాపోవటం ఎవరిని మోసగించను? సర్కారు బోయీలు, బ్లాక్‌మైలర్లు కూడా పవిత్ర మత విశ్వాసాలను, లక్షలమందికి ఆరాధ్యాయులైన పీఠాధిపతులను ఆక్షేపించే వారేనా?

*(జులై 26వతేది– ఆంధ్రభూమి దినపత్రికలో వీక్‌పాయిట్ శీర్షికన ప్రచురితం)*
యథాతథం ప్రచురించబడింది.

నిస్సహాయ స్థితిలో నిజంగా ఆదుకునేది దృఢమైన నిర్ణయమేనని అనుభవం బోధిస్తుంది-షేక్స్పియర్.

# ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కొత్తపలుకుకు "యజ్ఞోపవీతం" సమాధానం

ఇది రెండవ కొత్తపలుకు



*<u>26వతేదీ ఆంధ్రజ్యోతిలో రాధాకృష్ణ "కొత్తపలుకు"లో ఎవరి విశ్వాసం వారిదే అంటూనే మళ్ళీ ఆయన విమర్శలు చేశారు.</u>*

***రాధాకృష్ణ:*** *దేవుళ్ళ భక్తి విషయంలో తాము ఏమీచేయలేమని **ఎవరి విశ్వాసంవారిదే** అంటూ **సాక్షాత్ సుప్రీంకోర్టే చేతులెత్తేసింది.** పుష్కరాలపై 19వతేదీన తాను వ్రాసిన వ్యాసంపై కొంతమంది కొన్ని అభ్యంతరాలు వ్యక్తంచేసారని అన్నారు. **తాను రాసిన దానిలో ఎక్కువగా అపార్ధాలే ఉన్నాయట.** హిందూమతాన్ని గానీ,బ్రాహ్మణులనుగానీ తాను ఎక్కడా కించపరచలేదని,ఒక హిందువుగా హిందూ మతం చిన్నబుచ్చు కోకూడదని తన అభిప్రాయమని వెల్లడించానని ఆయన వెల్లడించారు.*

**యజ్ఞోపవీతం:మహాశయా! మీరు చేసింది మీకు అర్ధం కావడం లేదా? మీరు చేసిందే అది. హిందూమతాన్ని చిన్నబుచ్చడమే కదా?** దళితులు,బ్రాహ్మణులు కలిసి కొవ్వూరు పుష్కరఘాట్‌లో 24వతేదీన స్నానమాచరించారు. **తాను కోరుకున్నది కూడా అదేనట– మీరనుకున్నది బ్రాహ్మణులేకాదు పీఠాధిపతులు సైతం సామూహిక స్నానాలు చేశారు,సహపంక్తి భోజనాలు చేశారు.పాపం! మీరు ఇప్పుడే (కేవలం) కొవ్వూరులో గమనించినట్లున్నారు.ఇదే బ్రాహ్మణ సంఘ నేతలు పలుసార్లు** సహపంక్తి భోజనాలు చేశారు. మీపేపరులో సైతం పలుసార్లు ఆవార్తలు ప్రచురించారు.బహుశా వాటిని మీకు తీరికలేక గమనించలేదేమో?

***రాధాకృష్ణ:*** *గతంలో బడుగు,బలహీన వర్గాలవారు పుష్కరాలవంటి వాటికి దూరంగా ఉండేవారని,ఈ పర్యాయం పరిస్థితి అందుకు భిన్నంగా వున్నదని,రెక్కాడితే గానీ,డొక్కాడనివారు కూడా వ్యయప్రయాసలకోర్చి పుష్కరాలకు వెళ్ళి స్నానమాచరించారు.*

**యజ్ఞోపవీతం: మహాశయా! ఈ విషయాన్ని కూడా మీరు సక్రమంగా గమనించినట్లు లేదు. ప్రతిపుష్కరాల్లో బడుగు,బలహీన వర్గాలవారు వేలసంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.ఇది నిన్నా,నేడు జరుగుతున్న కార్యక్రమం కాదు.ఇపుడు ప్రభుత్వాలు వారికి వచ్చిన డబ్బుకు లెక్క ఎలా చెప్పాలో ఆరితేరినవారు కాబట్టి, ఈ ఏడాది ఈ తెలుగు రాష్ట్రాలు ఇంతమంది (మన రెండు తెలుగు రాష్ట్రాల జనాభాకు మించినట్లుగా) పుణ్యస్నానాలు ఆచరించారని వారు ప్రకటించగా, మీరు ఈ ఏడాదే కేవలం బడుగు,బలహీన వర్గాలవారు స్నానమాచరించారని భావిస్తున్నారు.( గతంలో కుల, మత,దళిత ప్రాతిపదికగా మీవంటి లెక్కలు వేసేవారు లేరు)**

***రాధాకృష్ణ:*** *హిందువులు భక్తి విషయంలో ఈ చైతన్యం మంచిదా? కాదా? అని మీరు సంశయాన్ని వ్యక్తపరిచారు.*

*(ఎవరి అభిప్రాయం వారిది అంటూనే...)*

**యజ్ఞోపవీతం:** ఎవరి అభిప్రాయం వారిది అయినట్లయితే దీనిని మీరెందుకు చర్చకు తీసుకొస్తున్నారు మహాశయా! చెప్పండి.

***రాధాకృష్ణ:*** *గత వారం తాను వ్యక్తం చేసిన <u>అభ్యంతరం</u> ఒక్కటే. **చేసిన పాపం పోవాలంటే పుష్కరస్నానం చేయండి లేదా ఫలానా పూజ చేయండి అని ప్రజలను తప్పుదారి పట్టించకూడదని కోరాను.పాపం చేసిన వాడు దాని ఫలితం అనుభవించాల్సిందేనని పురాణాల్లో,శాస్త్రాల్లో చెప్పారు! గీతలో కూడా అదే చెప్పారు కదా! అలాంటప్పుడు స్నానంచేస్తే పాపం పోయి, పుణ్యం వస్తుందని చెప్పడం శాస్త్రాలను వక్రీకరించడం కాదా? తప్పు చేసినవారికి శిక్ష ఉండదని చెబితే,సమాజం ఎలా వుంటుందో ఊహించుకోండి. అలాగే పాపం చేసినా ఫర్వాలేదు– పరిహారం ఉంటుందని చెప్పడం వల్ల కూడా నష్టం జరుగుతుంది.ప్రవచకారులు ఎవరైనా సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి ప్రయత్నిస్తే,వారు మహానుభావులు అవుతారు.అలా కాకుండా ప్రజలను మభ్యపెట్టి పాపాలు చేయవచ్చు అన్న రీతిలో ప్రవచనాలు చెబితే, సమాజానికి ద్రోహం చేసినవారు కావడమే కాకుండా పాపం మూటగట్టుకున్నవారు అవుతారు. ఈర్ష్యాద్వేషాలను విడనాడమని,ప్రజలకు చెప్పవలసినవారే ఈర్ష్యాద్వేషాలతో రగిలి పోవడాన్ని ఎలా సమర్ధించుకోగలరు?***

**యజ్ఞోపవీతం:** చేసిన పాపం పోవాలంటే పుణ్యస్నానం చెయ్యాలని ప్రవచనకారులు చెప్పారని మీరు తెలిపారు.మీతల్లిదండ్రులకు, పెద్దలను గౌరవించాలి,వారిని నమస్కరించాలి.ఇది ఎవరికీ కష్టమైన పనికాదు. ఇది ప్రతి ప్రవచకారులు ఏదో ఒక సందర్భంలో కావాలంటే మీరు భక్తి పరమైన ఛానళ్ళలో ప్రవచకారులు వెల్లడిస్తుంటారు. ఎంతమంది ఆచరిస్తున్నారు? ఎవరికి నచ్చిందే వారు ఆచరిస్తుంటారు.పుణ్యం,పాపం విషయంలో పాపం చేసిన వ్యక్తికి తాను చేసింది పాపమనే తెలుస్తుంది. కనుకే పశ్చాత్తాపానికి **(ఉదాహరణకు:పుష్కర మరణాలకు చంద్రబాబు తానే కారణమని పశ్చాత్తాపపడి,ఆభయంచేత తాను చేయదగ్గ కార్యక్రమాలు చేశారు గదా!)** గుర్రై సూక్ష్మంలో సూక్ష్మంలో 144సంవత్సరాలకు వచ్చే పుష్కరాల స్నానమాచరిస్తే పుణ్యమెందుకు లభించదు.(ఈ అవకాశం మళ్ళీ అన్ని సం॥లకే కదా) పాపాన్ని ఎవరు చేసినా అనుభవించాలి కర్మసిద్ధాంతం. పూర్తిగా పాపం పోతుందని ఎవరూ చెప్పరు,చెప్పలేరు. గత జన్మ ఫలాలు పుణ్యాపాపాలు తప్పక ఎవరైనా అనుభవించాల్సిందే! దాన్ని ఎవరూ తప్పించలేరు. ఇది తమకు తెలిసి చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా కొంత ఉపశమనం,భవిష్యత్తుకు ఆశాజనకంగా ఆత్మస్థైర్యం కలిగించగలదు. పదినిముషాల్లో చనిపోయే వ్యక్తికి కూడా వాడికి ఆత్మస్థైర్యం కోల్పోకుండా వుండేందుకు డాక్టర్లు నీకేం ఫర్వాలేదు అంటారు.దానివల్ల ఇంకొంత సమయం జీవించవచ్చు. ఏదైనా అద్భుతం జరిగి నిండునూరేళ్ళు బ్రతకనూవచ్చు. దీనివల్ల ఎవరికీ నష్టం లేదే? నువ్వు పాపం చేసావు కనుక,నీకు

మిగతా ప్రక్కపేజీలో . . .



12వ పేజీ తరువాయి . . .

నిష్కృతిలేదు అని చెబితే. ఆవ్యక్తి ఆత్మస్థైర్యం సన్నగిల్లదా?అతను మానసికంగా కృంగిపోయి,జీవితంపై విరక్తికలిగి ఆత్మహత్యకు పాల్పడడా? అతని చావుకు కారణం కావాలా? పాపానికి పరిహారం పూజలు, వ్రతాల ద్వారా చేసుకోవచ్చని ఈ రోజుల్లో ప్రవచనకారులు, బ్రాహ్మణులే చెబుతున్నారని మీరనుకుంటున్నారేమో,పురాణ ఇతిహాసాల్లో వున్నాయి మహాశయా! పుష్కరస్నానం చేస్తే పాపం పోయి పుణ్యం వస్తుందని శాస్త్రాలను వక్రీకరించడం ఎందుకు అవుతుంది? తప్పు చేసిన వారికి శిక్ష ఉండదని చెబితే సమాజం ఎలా వుంటుందో?అని మీరు సెలవిచ్చారు.ఒక ఉపశమనానికే మాత్రమే ప్రాయశ్చిత్తం అనేది ఉపయోగపడుతుంది తప్ప, మళ్ళీ మళ్ళీ తప్పుచేయమని నిర్దేశించడం కాదు మహాశయా! మీరలా అర్థం చేసుకున్నందుకు మేము ఏమి చెయ్యగలం చెప్పండి.అసలు పురాణ ఇతిహాసాల్లో వుండేది సక్రమ నీతివంతమైన క్రమంలో నడవమనే చెబుతాయి.ఏ దేవుని శ్లోకం చదివినా ఇది పఠిస్తే మంచి ఫలితం వుంటుందని ఆ శ్లోకం చివరలో తెలియజేయబడుతుంది.ఇక ఈర్ష్యాద్వేషాలు విడనాడమని చెప్పాల్సిన ప్రవచనకారులే ఈర్ష్యాద్వేషాలు కలిగి ఉన్నారు అని మీరు విమర్శించారు. ఇది కలియుగం. దాని స్వభావం అదే. కలిపురుషుడు తన ప్రభావాన్ని ఎవరిమీదైనా ప్రయోగించగలడు.అంతెందుకు శనిదేవుడు వస్తున్నాడని తెలిసిన ఇంద్రుడు ఒక చెట్టుతొర్రలో దాక్కోవడం జరిగింది. ఇది శనిప్రభావంచేత కలిగింది.సాక్షాత్ ఇంద్రుడు ఆనాడు శని ప్రభావానికిలోనైతే మనం మానవులం. ఇపుడు కలి మనల్ని ఎందుకు ఆవహించదు.దీనివల్లే ఇలాంటివి జరుగుతాయి. ఇవి శాశ్వతమైనవి కావు.కొంత సమయంలోనే జరుగుతాయి.దాన్ని మీరు బూతద్దంలో చూపించాలని చూడకండి.

**ఇక మీ విషయానికే వద్దాం :** పుష్కర పుణ్యస్నానం ప్రభుత్వం మీపత్రికలకు,మీటీ.వీ ఛానళ్ళకు తమ పబ్లిసిటీకోసం వినియోగించుకున్నారు.మీరు తమకు ఆదాయం వస్తుందని ఆప్రకటనలను తీసుకొని ఊదరగొట్టారు.పుష్కరాల సందర్భంగా దినపత్రికలు ప్రత్యేక సంచికలు ప్రచురించారు.మీ పత్రికలవారు లక్షలాది రూపాయల ఆదాయం పొందారు.ఎక్కడలేని ప్రాధాన్యతను మీరిచ్చిందే. మామూలుగా పితృదేవతలకు (మన తల్లిదండ్రులకు) **పిండప్రదానాలు ఈ పుష్కరాల సమయంలోచేస్తే పితృదేవతలకు ముక్తి లభిస్తుందని, ఈ కార్యక్రమం అనంతరం సహజంగా పిండప్రదానం చేసేవారు స్నానమాచరించడం అనేది జరగాలి. దీనివల్ల వీరికి పుణ్యం లభిస్తుంది.ఇది శాస్త్రం.సత్కర్మ.ఏబ్రాహ్మణుడుగానీ,ఏ ప్రవచకుడుగానీ ఈ కులంవారుగానీ,మతంవారు గానీ,బడుగు,బలహీనవర్గవారుగానీ పుణ్యస్నానం చేయ్యవద్దని ఎవరూ చెప్పలేదు.ఎవరైనా స్వేచ్ఛగా స్నానాలు చేసుకున్నారు.**

**రాధాకృష్ణ :** *వరంగల్‌లో మంగ్యానాయక్ గిరిజనరైతు పట్టాదారు పాస్‌పుస్తకంకోసం క్రిందిస్థాయి అధికారులకు లంచం ఇచ్చికూడా పనికాకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన 24వతేదీన జరిగింది. అటువంటి సంఘటనే కొద్దినెలల క్రితమే విజయనగరం జిల్లాలో జరిగింది ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న సభలోనే ఒకరైతు తనకు పాస్‌పుస్తకం ఇవ్వడానికి అధికారులు వేధిస్తున్నారని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ రెండు సంఘటనలు ఏమి చెబుతున్నాయి? అయ్యోపాపం అని జాలికూడా లేకుండా సన్నకారు చిన్నకారు రైతులను వారికి న్యాయంగా చేయాల్సిన పనులు చేయకుండా డబ్బుకోసం వేధించడం ఎలా అర్థం చేసుకోవాలి? పాపం పుణ్యాల పట్ల అవగాహన వుంటే అధికారులు అంతలా వేధిస్తారా?*

**యజ్ఞోపవీతం: మీకు ఒక పత్రిక ఉంది.ఒక ఛానల్ వుంది.మరి మీరు వారికి న్యాయం చేయలేరా? ఇలాంటి విషయాలను ఎండగట్టి పత్రికల్లో,మీఛానల్‌లో మీరు ఫోకస్‌చేయ్యవచ్చుగదా.** పాపం,పుణ్యాలపట్ల అవగాహన ఉంటే డబ్బుకోసం ప్రజల్ని వేధిస్తారా? అన్నారు మీరు.మంచిదే. **స్వార్థం ముందు ఏమైనా బలాదూరే కొందరికి.** అందరూ అధికార్లు మంచివారుండరు. అందరు అధికార్లు చెడ్డవారుండరు కదా? వారిని ఏ.సి.బి లాంటిది దాడులు చేసి పట్టుకున్నా,వారికి భయంలేదంటే వారిలో పరివర్తన జరగాలి.దీన్ని ఒక ప్రవచనకారుడు చెప్తే కొందరు ఆచరిస్తాడు,(అదీ ఆధ్యాత్మిక చింతన ఉన్నవాడు).అలాంటి చింతన లేనివాడు.వాటిమీద విశ్వాసం లేనివాడికి ఏమి చెప్తే ఏమి ఉపయోగం?

**రాధాకృష్ణ :** *అధికారులకు ప్రభుత్వాలు జీతాలు ఇస్తున్నాయి.అందులోనే తెలుగునాట ప్రభుత్వ ఉద్యోగులజీతాలను ఇటీవల భారీగా పెంచారు. అయినా సంతృప్తి చెందకుండా వేధించడం ఏమిటి?ఇలా చేయడం తప్పు,పాపం అని ప్రవచకారులు ఎందుకు చెప్పలేకపోతున్నారు?హితోక్తులు చెవికి ఎక్కవు కనుక ప్రజలను మభ్యపెట్టి భక్తిపారవశ్యంలో ముంచడం సమర్థనీయం ఎలా అవుతుంది?* ***సమాజంలో అధర్మం పెచ్చరిల్లినపుడు మత ప్రచారకులు రంగంలోకి దిగి ప్రజలను సన్మార్గంవైపు నడపడానికి కృషి చేయాలి.అంతేగానీ వారు కూడా గుంపులో గోవిందంలా వ్యవహరించడం ఎలా సమర్థించగలం?*** *ఫలానా గుడిలో పూజ చేసి లేదా ఫలానా వ్రతం చేసి పరీక్షలు వ్రాస్తే మంచి మార్కులు వస్తాయని చెప్పడం వల్ల విద్యార్థులకు నష్టంచేయడంలేదా? కష్టపడి చదివితే ఫలితం వస్తుందని చెప్పవచ్చుకదా? పూజలు చేసినంతమాత్రాన ఉద్యోగాలు వస్తాయి,వ్యాపారాల్లో లాభాలు వస్తాయని ప్రచారం చేయడం వల్ల స్వశక్తిని నమ్ముకునే సంస్కృతి నుంచి ప్రజలను దూరం చేసినట్లు కాదా?*

**యజ్ఞోపవీతం:** మీరుచేసిన కామెంట్ మరీ విడ్డూరంగా ఉన్నది. **ఆధ్యాత్మిక చింతనాపరుడే ప్రవచనకారుడు మాటల్ని వినగలుగుతాడు. మీరు పత్రికాధిపతి గదా! మీరెందుకు తప్పు,పాపం చేసినవాడిని మీ పత్రికద్వారా,ఛానల్‌ద్వారా ఎండగట్టలేకపోతున్నారు.** ఈరోజు మీడియా ప్రభావం సామాన్యమానవుడి ఎంతో

మిగతా ప్రక్కపేజీలో . . .

ఎవరికైనా విమర్శల బాధలు తప్పవు,సింహమైనా ఈగల బాధలనుండి తప్పించుకోలేదు.-జర్మన్ సామెత.



13వ పేజీ తరువాయి . . .

ఉంది.పదే పదే ఎందుకు మీరు ఆ కథనాలను (ఏది మంచి ఏదికాదు) ప్రసారం చేయకూడదు.మీకెవరైనా మోకాలడ్డుతున్నారా?మీధర్మం మీరు చేయండి. ఎదుటివారిని అనడం చాలాసులభమే మరి.మనం ఎవరినైనా చూపేటప్పుడు,మన మూడు చేతివ్రేళ్ళు మనల్ని ప్రశ్నిస్తాయి.ఇది మీరు గమనించి చూడండి.ఏ ప్రవచనకారుడు,ఏ బ్రాహ్మణుడు వ్రతాలు చేయమన్నా,ఫలాన గుడిలో పూజలు చేయమన్నా చదువకుండా పాసుకావడానికని,కష్టపడి చదవకుండా పూజాదికాలు ఆచరించి పరీక్షహాలుకు పొమ్మని గానీ,ఉద్యోగాలు వస్తాయనిగానీ,వ్యాపారాల్లో లాభాలు వస్తాయని ఎవరూ చెప్పరు మహాశయా! ఆవ్యక్తి నిరాశలో **ఆశను** కలిగించి, అతని కర్తవ్యం చేయడానికి ఉపశమనం,ఆత్మస్థైర్యంకోసమే. ఈ కలియుగంలో షిర్డీబాబా దగ్గరికి వచ్చిన విద్యార్థికి ఆత్మస్థైర్యం కలిగించి,పరిక్ష వ్రాసేలా చేశారు.ఆ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఇది బాబా భక్తులందరికీ తెలిసిన కథే!

**రాధాకృష్ణ :** *కొందరు పీఠాధిపతులను కొంతమంది దేవుళ్ళగా భావించి పూజచేస్తున్నారు.* ***అదివారి ఇష్టం.*** *పీఠాధిపతులు దేవుళ్ళు అయినపుడు అసలు దేవుళ్ళ పరిస్థితి ఏమిటి? చిత్రం ఏమిటంటే* ***ఏ పీఠాధిపతి కూడా తానే దేవుడనని చెప్పుకోలేదు.చెప్పుకోరుకూడా!*** *ఆయా పీఠాధిపతుల భక్తులు లేదా శిష్యులే వారిని దేవుళ్ళగా ప్రచారం చేస్తూ వుంటారు. ఈ సంస్కృతి ఏ పురాణాల్లో,ఏ శాస్త్రాల్లో వుంది? ఇటీవలి కాలంలో* ***కొంతమంది పీఠాధిపతులు తమను దేవుళ్లగా కొలిచే భక్తుల ఇళ్లకు వెళ్ళి కాళ్ళు కడిగించుకొని లక్షల్లో డబ్బు తీసుకుంటున్నారు.*** *ఇలా చేయవచ్చుని ఏ వేదాల్లో చెప్పారు? దేవుళ్ళు భక్తులకు ఇవ్వాలే గానీ,భక్తులు దేవుడికి ఇవ్వడం ఏమిటి?*

**యజ్ఞోపవీతం:** దేనికైనా నమ్మకమే. ఆంధ్రజ్యోతిలో వార్తలు నమ్మకమైనవి అని నమ్మితే మీరు ప్రచురించే విషయానిపై ఎంతటి వాదనలకైనా పాఠకులు దిగుతారు.ఎంతటి పోరాటానికైనా వెనుకాడరు. అలానే పీఠాధిపతులమీద అపారమైన భక్తి విశ్వాసాలున్నవారు వారిపై నమ్మకంతో వారి శిష్యులు ఆయన్ను దేవుడనే చెబుతారు. వారు పొందిన అనుభూతులు చెప్పుకుంటారు.తద్వారా విశ్వాసంతో నమ్మితే వారు ప్రయోజనం పొందుతారు. అలా విశ్వాసం లేకపోతే ఎవరూ బలవంతపెట్టి ఆ పీఠాధిపతిని ఆరాధించరు.ఒక పీఠాధిపతులను ఇళ్ళకు తీసుకెళ్ళి కాళ్ళు కడిగించుకోవడంపై మీ అభ్యంతరం- మంచిదే! ఇది విశ్వాసంతో కూడినది. ఒకవ్యక్తి మీరు చేసిన పనికి కృతజ్ఞతగా మా ఇంటికి భోజనానికి లేదా పార్టీకి రండి అంటారు. కాళ్ళు కడిగించుకొని వారికి డబ్బివ్వడం వారికి అలాంటిదే ఇది.ఇది వేదాల్లో ఉండదండి.కృతజ్ఞతను చాటుకోవడం ఆవ్యక్తి యొక్క సంస్కారానికి నిదర్శనమే అవుతుంది.శక్తిలేనివాడు వారిని ఇంటికి ఆహ్వానించడు.మీ ఇంటికివస్తా డబ్బివ్వమని వారూ అడగరు.వారు దేవుళ్ళుగా వారి శిష్యులే ప్రచారం చేస్తున్నారన్న మీరు, వారి విశ్వాసం వారిదే అన్న మీరు మరలా మీరు వ్యంగ్యంగా వారు దేవుళ్ళు కదా! భక్తులకు దేవుళ్ళు యివ్వాలని,మరి భక్తుల దగ్గర తీసుకోవడమేమిటి?అని ప్రశ్నించారు. ఏదేవస్థానంలోనైనా దేవుడిని దర్శించుకోవడానికే ప్రభుత్వం డబ్బు వసూలు చేస్తుందే. భక్తుడు తన విశ్వాసంకొద్ది తాను ఇష్టపడే దైవసంభూతుడని భావించే పీఠాధిపతుని సత్కరిస్తే తప్పేంటి. *అయినా వారు మనలా స్వంతానికి ఆడబ్బును వినియోగించరు మహాశయా! వారు ఆపీఠానికే ఇస్తారు.దానికి రశీదు కూడా ఇస్తారు.*

**రాధాకృష్ణ:** *ప్రజలు విచక్షణతో వ్యవహరించమని గతవారం చెప్పాను,అలా చెప్పడం తప్పు అని ఎవరైనా అనుకుంటే అది వారిఇష్టం. పాండిత్యానికి తామే చిరునామా అని భావించే కొందరికి ఎదుటివారు బడుద్దాయిలుగా కనిపిస్తారు.తిట్టుకున్నా, పొగుడుకున్నా అది మా వరకే ఉండాలి గానీ,ఇతర వర్గాలవారికి అర్హత లేదని కొందరు భావిస్తారుగాయత్రిమంత్రం ఉపదేశించిన విశ్వామిత్రుడు ఎవరో తెలిసినవాళ్ళు ఇతరులను కించపర్చడం మానుకుంటే మంచిది.*

**యజ్ఞోపవీతం:** పాండిత్యానికి తామే చిరునామా అని గర్వంగా మీతో ఎవరైనా చెప్పారా?మీకు మీరు ఊహించుకొని ఇతరులను విమర్శించకండి.మీ దినపత్రికే ఉదాహరణ తీసుకోండి, ఇతర పత్రికల్లో వచ్చిన వార్తలకు భిన్నంగా లేనిపోనివి వ్రాస్తూ,చదివిన వాడిని బడుద్దాయిని చేస్తున్నాయి.కాదంటారా? చెప్పండి. రూ.5 లకు పత్రిక కొని చదవాలనుకుంటే మీ వ్యక్తిగత వైషమ్యాలతో జగన్‌నో,కే.సి.ఆర్‌నో లేదా గ్యాసిప్ వార్తలు వ్రాస్తున్నారుగా,ఆ వార్తలు చదువుతూనే ఉన్నాంగా మరి.మీరు అన్నదాన్లో పండితులు తిట్టుకున్నా,పొగుడుకున్నా తమ వరకే వుండాలని వారు ఎవరైనా శాసించారా?అయినా మీరు విమర్శించకున్నారా? ఇది విమర్శ కాదా! అయినా ప్రతి మానవుడూ తమ గురించి తిట్టినా,పొగడినా తమ ఇంటిలోనే వారికే పరిమిత మనుకున్నా తప్పులేదే.అయినా మీవంటివారు మీకు నచ్చితే వ్రాయరు కానీ,నచ్చకపోతే ఉన్నవీ లేనివి కల్పించి వ్రాయడం లేదా? మనసుపెట్టి చెప్పండి-. గాయత్రీమంత్రం ఉపదేశించిన విశ్వామిత్రుడు ఎవరో మాకు తెలియకనే,అన్నిటీ.వీ.ఛానళ్ళల్లో,అన్ని దేవాలయాల్లో ప్రవచకులుగా అష్టాదశపురాణాలుసైతం అవలీలగా చెప్పగలమా మహాశయా!

**రాధాకృష్ణ :** *కటిక పేదరికంగా కునారిల్లుతున్న బ్రాహ్మణులను ఎంత మంది పట్టించుకుంటున్నారు?*

**యజ్ఞోపవీతం:** మీరన్నది ముఖస్తుతికోసం అన్నా, ఇది మాత్రం నిజమే. తోటి బ్రాహ్మణుడ్ని ఆదుకొనే ఆర్థిక బలం ఉన్న వారెందరు? ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణాల వారమనే ముద్రవేసి, సంక్షేమ కార్యక్రమాలు గానీ,ఉపాధికార్యక్రమాలు గానీ మా దరికి చేర్చడంలేదు. ఇక పేదరికంతో కునారిల్లక బ్రాహ్మణుడు చేయగలిగించి ఏముంది.అయితే రాజశేఖరరెడ్డి మాకోసం కాకపోయినా,రూ లక్ష ఆదాయం లోపువారికి ఫీజురీయింబర్స్ ఇవ్వబట్టి

మిగతా ప్రక్కపేజీలో . . .

14వ పేజీ తరువాయి . ..



ఆఒక్కటే మా విద్యార్థులు వినియోగించుకుం టున్నారు. ఇక చంద్రబాబుగారు బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. ఇంకా దీని ఫలితాలు ఇంకా అంద లేదు.భవిష్యత్తే చెప్పాలి.

**రాధాకృష్ణ :** *మతం అనేది మనుష్యులు ఉన్నతంగా, ఆదర్శంగా జీవించడానికి దోహద పడాలి. సంకుచిత స్వార్థభావాలనుంచి ప్రజలను దూరంగా వుంచడానికి ఉపయోగపడాలి.పుష్కరాల విషయానికే వద్దాం.పుష్కర స్నానాలు తర్వాత ముఖ్యమంత్రులిద్దరూ సంకుచిత భావాలను విడనాడలేదే! రాజకీయ ప్రయోజనాలను విస్మరించలేదే! పుష్కరుడు కూడా మార్చలేక పోయాడు.*

**యజ్ఞోపవీతం:** మతం అనేది మనుష్యులను ఉన్నతంగా,ఆదర్శంగా జీవించడానికి దోహదపడాలని భావించారు.ఇది మీరొక్కరే కాదు ప్రతిమనిషీ కోరుకునేదే. ఇది ఒక సినిమా డైలాగ్‌లో చెప్పారు.మీకు ఏ మతంపై విశ్వాసం వుంటే ఆ మతం అభిమతంగా చేపట్టండి. అంతేగానీ అలాగని ఫలాన మతం గురించి మీరు విమర్శించే అర్హత మీకు ఎవరిచ్చారు?రాజ్యాంగపరంగా ఇది నేరంకాదా? మీరు పుణ్య పాపాలని గురించిచెబుతూ... సంకుచిత స్వార్థభావాల నుంచి దూరం చేయాలని కోరారు. అయితే మీరు చేస్తుందేమిటి?సంకుచిత స్వార్థ భావాలతో ప్రజల్లో లేనిపోనివి వ్రాసి అలజడులు సృష్టించయత్నిస్తు న్నారు. ఇది నిజంకాదా? ఒక ముఖ్యమంత్రి విషయం మాకంటే మీకే ఎక్కువ పొద్దునలేస్తే వారికార్యకలాపాలపై మీకే యావ.తెలంగాణా లో కే.సి.ఆర్‌ను రెచ్చగొట్టి అక్కడ మీ ఛానల్‌ను బ్యాన్ చేయించు కున్నారు.ఇక మీకు చంద్రబాబుతో వున్న మంచి సంబంధాల గురించి అందరికీ తెలిసిందే.మీరు ఆయన్ను మీ వ్యాపారాభివృద్ధి సాధనంగా మలుచుకున్నారు.అదే ప్రజలకు ఉపయోగపడే విధంగా,పదికాలల పాటు ఆయనకు మంచి పేరు వచ్చేలా తగు సలహాలు,సూచనలు ఇచ్చి ముందుకు నడిపించండి. పుష్కరుడు ఇలాంటివి మార్చలేడు. 365రోజులు చంద్రబాబు వెంట వుండే మీలాంటి పుష్కరులు ఉంటే పాపం 12రోజులు ఉండే ఆ పుష్కరుడు వారిని ఏమి మార్చగలడు మహాశయా?


**కొద్ది కాపీలే ఉన్నాయి!**

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా**

వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.

**వివరాలకు:**

యజ్ఞోపవీతం,శివాలయం వీధి,

మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!


గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ,సెల్: 9966250595కు యస్.యం.యస్.తెలపండి!

## భగవద్గీత మత గ్రంధం కాదు



గీత ఒక మత గ్రంథం కాదు. వివేకం, శాస్త్రం,(సైన్స్), ఎన్నో సమస్యలకు పరిష్కారం.అదే జీవనం.అందుకే గీతను పాఠశాలల్లో నైతిక విద్యగా బోధిస్తాం.యోగాను కూడా హిందూ ధర్మం అన్నారు. కానీ, జూన్ 21న 192 దేశాలు యోగా నిర్వహిస్తే అందులో 47 ముస్లిం దేశాలే. హర్యానా ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేస్తోందని విమర్శిస్తున్నారు.మన సంస్కృతిని మనం నేర్చుకో వడం కాషాకరణ ఎలా అవుతుంది?


– హర్యానా విద్యా మంత్రి రాంవిలాస్‌శర్మ.



## ఒకటో తరగతి నుంచే భగవద్గీతను పాఠ్యాంశం చేయాలి:-జస్టిస్ ఏ.ఆర్.దవే

అహ్మదాబాద్: భారతీయులు తమ పురాతన సంప్రదాయాల వైపు మళ్లాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.ఆర్.దవే అభిప్రాయపడ్డారు. మహాభార తము,భగవద్గీతలను పిల్లలకు చిన్నవయసు నుంచే పరిచయం చేయాలని ఆయన అన్నారు. ఒకటో తరగతి నుంచే పిల్లలకు భారత,భగవద్గీతను పాఠ్యాంశాలుగా చేర్చాలని ప్రతిపాదించారు. లౌకికవాదులు తన అభిప్రా యాలతో ఏకీభవించలేకపోవచ్చని జస్టిస్ దవే పేర్కొన్నారు. తానే కనుక భారతదేశపు నియంతనై ఉంటే ఒకటో తరగతి నుండే భారత, భగవద్గీతలను పిల్లలకు పాఠ్యాశాలుగా చేసి ఉండేవాడినని జస్టిస్ అన్నారు.తీవ్రవాదమ నేది ఇపుడు విశ్వ వ్యాప్తమై పోయింది,ప్రతిమనిషిలోని మంచి అంశాలన్నిటికీ వెలికితీయగలిగితే... హింస అనేది పత్తాలే కుండా పోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రపంచీకరణ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ పొందాలి. లేకుంటే తీవ్ర సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుందని ఆయనతోపాటువున్న జస్టిస్ మోహిత్ షా అన్నారు.

## ఐదేళ్ళలో భారత్,15 ఏళ్ళలో ప్రపంచమంతా "హిందూరాజ్యం"



నరేంద్రమోడీ నేతృత్వంలో 2014 ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన అఖండ విజయం సామాన్యమైంది కాదు.800 సంవత్సరాల బానిసత్వా నికి ఇది ముగింపు. దేశంలో జరుగబోయే మార్పులకు ఈ విజయం నాంది. 2029 నాటికి భారతదేశంహిందూ రాజ్యంగా అవతరిస్తుంది.**2029**నాటికి యావత్ ప్రపంచం కూడా హిందూ సామ్రాజ్యంగా మారుతుందని సాయిబాబా గతంలో నాకు చెప్పారు.అది నిజమయ్యే సూచనలు కనిపిస్తు న్నాయి. ఆ విప్లవం యిప్పుడే మొదలయ్యింది.

*-వి.హెచ్.పి.అగ్రనేత అశోక్‌సంఘాల్.*

ఓ మహాసామ్రాజ్యం కూడా ఒకప్పుడు ఊహగా ఉన్నదే! -ఎమర్ వీలర్.


# త్వరలో ఆంధ్రప్రదేశ్‌కు సింగపూర్ ద బాస్






**"సింగపూర్ ద బాస్"**అంటూ **ఆంధ్రప్రభ** ఒక కథనాన్ని ఇచ్చింది. అందులోని విశేషాలు తెలుసుకోదగినవిగా ఉన్నాయి. సింగపూర్ దేశం ఏ.పిలో ఎందుకు పెట్టుబడులు పెట్టాలని అనుకుంటుంది. దాని వల్ల వచ్చే పరిణామాలు ఏమిటన్నదానిపై అందులో చర్చించారు. **ద గార్డియన్ అనే అంతర్జాతీయ పత్రిక దీనికి సంబంధించిన విశేష కథ** నాన్ని ఇస్తూ,తన విస్తీర్ణానికి పదింతలు పెద్దదైన భారతీయ నగరాన్ని నిర్మించడానికి ఆశక్తి చూపడానికి కారణాలపై విశ్లేషించిందని తెలిపారు. ప్రస్తుతం భారత్,చైనాలు ఇప్పుడు పెట్టుబడుల అనుకూలంగా ఉన్నాయని, ఇప్పటికే చైనాలో పెట్టుబడులు పెట్టిన సింగపూర్ ఇప్పుడు భారత్‌పై దృష్టిపెట్టిందని పేర్కొంది. సింగపూర్ వద్ద ధనరాశులు ఉన్నాయని,భారత్‌లో అవకాశాల కోసం ఎంతోకాలం ఎదురు చూసిందని, ఏ.పి.రాజధాని నిర్మాణంలో తన సామర్థ్యాన్ని చూపడం ద్వారా భారత కేంద్రప్రభుత్వం నుంచి స్మార్ట్ సిటీల కాంటాక్టులు పొందాలని యోచిస్తుందని తెలిపారు. **సింగపూర్ విస్తీర్ణం కేవలం 716 చదరపు కిలోమీటర్లు అయితే,అమరావతి నగరం విస్తీర్ణం 7వేల253 చదరపు కిలోమీటర్లు అని వివరించారు. బహుశా సింగపూర్ సంస్థలు 16.5మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టవచ్చని అంచనా వేస్తున్నారు.అయితే అనేక షరతులు పెట్టబోతున్నారు.ఏ.పి.ప్రభుత్వ భూమిని సింగపూర్ సంస్థలకు అప్పగించవలసి ఉంటుంది. అక్కడ భవనాల నిర్మాణం పూర్తిఅయిన తరువాత 50ఏళ్ళ నుంచి 150ఏళ్ళ పాటు ఈ సంస్థలే వాటిపై పూర్తి ఆధిపత్యం కలిగివుంటాయి. అంతవరకు వీటి వినియోగదార్లనుంచి డాలర్ల రూపంలో ఋసుం వసూలు చేస్తారు. ఈ చెల్లింపులన్నిటికి రాష్ట్రప్రభుత్వం జవాబుదారీగా ఉండాల్సి వుంటుంది. అంచనా వేసిన స్థాయిలో ఆదాయం రాకపోతే రాష్ట్రప్రభుత్వం దానిని చెల్లించవలసి వుంటుంది. వీరు చేసే వసూళ్ళ స్థానిక వడ్డీ వ్యాపారులకంటే ఎక్కువ వడ్డీ గిట్టుబాటు అవుతుందని ఈ కథనంలో తెలిపారు. ఈ రకంగా ఈ మహానగరం మూడు,నాలుగు తరాల పాటు సింగపూర్ పరోక్షపాలనలో వుంటుందని ఈ పత్రిక కథనం విశ్లేషించింది. సింగపూర్ సృష్టించే నగరంలో సామాన్యులు,మధ్యతరగతివారికి అవకాశం వుండదు. ఇప్పటికే ఇండోనేషియా,ఫిలిప్పైన్స్,వియత్నాం వంటి దేశాలలో సింగపూర్ సంస్థల పెట్టుబడులను ఋసుములు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని,ముందుగా సింగపూర్‌తో పూర్తి ఒప్పందం చేసుకొనేముందు ఆ దేశాల అనుభవాలను తెలుసుకోవడం మంచిదని ఆ కథనం వ్యాఖ్యానించింది.**

## వార్తా చిత్రాలు



### శృంగేరి స్వామిచే గోదావరి పుష్కర దర్శనమ్ పుస్తకావిష్కరణ

దర్శనమ్ విశిష్ట ప్రచురణ **"గోదావరి పుష్కర దర్శనమ్"** అను పుస్తకాన్ని బెంగుళూరులోని చామరాజ్‌పేట లోగల శ్రీశృంగేరి మఠములో శృంగేరి జగద్గురు శంకరాచార్య శ్రీ భారతీతీర్థ మహాస్వామి ఇటీవల ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో **దర్శనమ్** సంపాదకులు మరుమముల వెంకట రమణశర్మ, బృందం సభ్యులు నటరాజ్,శ్రీనివాస్‌లు పాల్గొనగా, శృంగేరి చిన్న స్వామి శ్రీవిదుశేఖర భారతిస్వామివారికి తొలి ప్రతి అందజేశారు.



### ఒంగోలులో ఘనంగా జరిగిన సద్గురు కందుకూరి శివానందమూర్తి సంస్మరణ సభ

జులై 2వతేదీన ఒంగోలులోని ఫాన్సీమర్చంట్స్ అసోసియేషన్ హాలు నందు శ్రీగాయత్రీ ఆధ్యాత్మిక సాంస్కృతిక మండలి అధ్యక్షులు మైనంపాటి సాయికుమార్ ఆధ్వర్యంలో సద్గురు కందుకూరి శివానందమూర్తి సంస్మరణ సభ జరిగింది. కురుగంటి శ్రీరామశర్మ సభకు అధ్యక్షత వహించగా,వక్తలుగా ధారారామనాథశాస్త్రి ప్రసంగించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కుర్తాళం పీఠాధిపతి సద్గురు శ్రీశ్రీశ్రీసిద్దేశ్వరానంద భారతి మహాస్వామి వారు అనుగ్రహభాషణం చేశారు. సభలో బ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

---

**కాకినాడ విద్యార్థిని అన్వితకు జిప్‌మర్‌లో 28వ ర్యాంకు:** జిప్‌పమర్ – 2015 పరీక్ష ఫలితాల్లో కాకినాడ భానుగుడి సెంటర్‌కు చెందిన రాళ్లపల్లి అన్వితకు జాతీతయ స్థాయిలో మెడిసిన్‌లో 28వ ర్యాంకు లభించింది. ఏపీ ఎంసెట్ మెడిసిన్‌లో అన్విత 13వ ర్యాంకుతెలంగాణ ఎంసెట్ మెడిసెన్‌లో 19వ ర్యాంకు కైవం చేసుకుంది. **"ఈనాడు"** నిర్వహించిన మాక్ టెస్ట్‌లోను మెడిసిన్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో అన్వితకు 5వ ర్యాంకు పొందింది.

**జీవితంలో సర్వస్వం కోల్పోయిన ఒకటి మాత్రం మిగిలి వుంటుంది. అదే భవిష్యత్తు.**

## ప్రకాశంజిల్లాలో బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఒంగోలు పర్యటన రెండుసార్లు వాయిదా పడినందున మనస్తాపానికి గురైన జిల్లాలోని బ్రాహ్మణీకం

ప్రకాశంజిల్లా ఒంగోలులో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ వారు **"బ్రాహ్మణ సదస్సు"** ఏర్పాటు చేయమని రెండు సార్లు వాయిదా వేశారని,దీనివల్ల జిల్లా బ్రాహ్మణసేవా సంఘం తరుపున జిల్లాలోని అన్ని సంఘాలకు సమాచారం పంపి,అనంతరం మళ్ళీ సమావేశం జరగడంలేదని సమాచారం తెలపాల్సివచ్చిందని వారు వాపోయారు. పేపరు ప్రకటన,కరపత్రాల ముద్రణ,ఫెక్సీ ఏర్పాట్లు, విచ్చేవారికి భోజన ఏర్పాట్లు చేసి తిరిగి ఈ సదస్సు వాయిదా పడడంతో తమ వ్యయప్రయాసలు వృధాఅయ్యాయని వారన్నారు.

తొలుత 2015 జూన్ 9వతేదీన ప్రకాశంజిల్లా ఒంగోలులో **"బ్రాహ్మణ సదస్సు"** ఏర్పాటు చేయమని జూన్ 2వతేదీన ఒక లేఖద్వారా కోరగా తాము సమావేశం ఏర్పాటు చేశామని, ఒంగోలు యం.యల్.సి.ఎన్నికలు జరుగుతున్నందున **"బ్రాహ్మణ సదస్సు"** సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఫోన్‌ద్వారా తెలిపారని,ఈ విషయాన్ని జిల్లాలోని అన్ని సంఘాలవారికి వాయిదా సమాచారం తెలపాల్సివచ్చిందని వారన్నారు.జులై 12వతేదీ మళ్ళీ **"బ్రాహ్మణ సదస్సు"** ఏర్పాటు చేయమని కోరగా తిరిగి కరపత్రాలు,పత్రికా ప్రకటన,ఫెక్సీలను ఏర్పాటు చేసుకున్నామని అయితే ఈ పర్యాయం సభావేదికపై తెలుగుదేశం పార్టీకి చెందిన ఇరువురు పేర్లు సూచించి వారు తప్పక వేదికపై ఉండేలా చూడాలని కార్పోరేషన్‌వారు ఆదేసించారు. దీనికి తాము కష్టపడి సమావేశం ఏర్పాటు చేస్తే,ఇతరులను వేదికపై అదీ ఒక పొలిటికల్‌పార్టీ వారిని వేదికపైకి పిలిచే ప్రశక్తేలేదని జిల్లా సంఘంవారు తెలియపర్చడంతో రెండవ సారి ఒంగోలులో ఏర్పాటుచేసిన సభ మళ్ళీ వాయిదా పడింది.

కార్పోరేషన్ కొత్తగా ఏర్పడిన తరువాత ప్రప్రధమంగా ఎలాంటి పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సు లేకుండా బ్రహ్మాండంగా **"బ్రాహ్మణ సదస్సు"**ను నెల్లూరు టౌన్ హాల్‌లో జరిపారు. ఇదే రీతిలో రాష్ట్రమంతా జరుగగలదని ఆశించారు. అయితే అప్పటినుంచే కార్పోరేషన్‌కు రాజకీయాలు పులుముకున్నాయి. తెలుగుదేశంపార్టీ ఏర్పాటు చేసిన ఈ కార్పోరేషన్‌కు తెలుగుదేశంపార్టీ వారి ప్రమేయం లేకుండా సదస్సులు ఎలా జరుపుతారని తెలుగుదేశంపార్టీలో వున్న బ్రాహ్మణ నేతలు కార్పోరేషన్ యం.డికి మరియు డైరెక్టర్లకు ఒత్తిడి చేశారు. దీంతో కార్పోరేషన్ పూర్తిగా పొలిటికల్ పులుముకుంది.**మాంసం తినే వ్యక్తి తాను మాసం తింటానని చెప్పడంకోసం ఎముకలను మెడలో వేసుకున్నాడట. ఇదో సామెతలా పెద్దలు చెబుతుంటారు. ఇది కూడా అలానే వుంది. పబ్లిసిటీ కంటే ఏదైనా పనులు చేయించుకోవడంలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులు పైరవీచేసి లబ్ది పొందితే బాగుంటుంది.వేదికపై సీటుకన్నా,తమ పలుకుబడిని వినియోగించుకొని పదిమంది విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు ఇప్పిస్తే బాగుండేది**అంతేకాదు,జిల్లాల్లో త్వరలో కార్పోరేషన్‌వారు నియమించాలనుకున్న స్వచ్ఛంధసేవకును తమ శిఫారసుతో నియమించుకోవడానికి వినియోగించుకుంటే బాగుండేది.అలాగాక సభావేదికలపై తమస్ధానానికోసం పోరాడ్డంవల్ల కార్పోరేషన్ పట్ల ప్రజల్లో సదాభిప్రాయం సన్నగిల్లే ప్రమాదం ఏర్పడింది.కార్పోరేషన్ లక్ష్యాలకు గండి ఏర్పడుతున్నది.

రాష్ట్రమంతా ప్రతి మండలంలో బ్రాహ్మణ సంఘాలు వున్నాయి.అవి అన్నీకూడా కొద్దోగొప్పో ఏడాదికి రెండు మూడైనా కార్యక్రమాలు చేస్తూనే వున్నారు. కొన్నిచోట్ల ఆయా మండలంలో బీద బ్రాహ్మణ విద్యార్ధులకు తమకు తోచినంత ఆర్ధిక సహాయం అందిస్తున్నవారూ వున్నారు. కొన్ని సంఘాలవారు విద్యార్ధులకోసం విరాళాలు సేకరించి మరీ స్కాలర్‌ఫిస్‌లు ఇస్తున్నవారూ వున్నారు. బ్రాహ్మణ కార్పోరేషన్ వారు విద్యాపధకం ప్రారంభించేయుందు 13జిల్లాల్లో కనీసం 13ప్రాంతాల్లోనూ బ్రాహ్మణ సదస్సులు ఏర్పాటు చేసి ఈ స్కాలర్‌షిప్‌ల విషయం బ్రాహ్మణులందరికీ తెలియపరిస్తే బాగుండేది. వారు అలా చేయకుండా ఈ పథకాన్ని ప్రారంభించి,ఈలోపుగా రాజకీయరంగు పులుముకున్నారు. పోనీ ఈ విద్యాపధకం గురించి కేవలం **"ఈనాడు"**దినపత్రికలోనే గాక బ్రాహ్మణ పత్రికలకు ప్రకటనలు ఇస్తే వారూ పబ్లిసిటీ చేయడానికి అవకాశం వుండేది. అయినా బ్రాహ్మణ పత్రికలు కార్పోరేషన్ యాడ్‌గా ఇవ్వకపోయినా,ప్రెస్‌నోట్‌గా (ఉచితంగా ప్రచురించమని) కోరకపోయినా,బ్రాహ్మణులందరికీ వినియోగపడే విషయం కదా అని ఈ ప్రకటనను చూసి వార్తలను ప్రముఖంగానే ప్రచురించాయి.అయినా ఇంకా బ్రాహ్మణ పేద విద్యార్ధులకు మరియు వారి తల్లిదండ్రులకు అందరికీ తెలియలేదు.**పొలిటికల్ పార్టీలకు మరియు వర్గాలకు అతీతంగా కార్పోరేషన్‌వారు ప్రతి మండలస్ధాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి,గ్రామీణస్ధాయిలో వున్న బీద బ్రాహ్మణులందరికీ కూడా స్కాలర్‌షిప్ సమాచారం అందేలా కార్పోరేషన్‌వారు చూడాలి.**

---

**పాత శింగరాయకొండలో ఘనంగా జరిగిన సామాహిక బ్రాహ్మణ ఉపనయనాలు.**:–ప్రకాశంజిల్లా పాత సింగరాయకొండ బ్రాహ్మణ అన్నదాన సమాజము వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగలా జరిగాయి.ఈ సందర్భంగా సామూహిక బ్రాహ్మణ ఉపనయాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి చీమలమర్రి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను అన్నదాన సమాజం అధ్యక్షులు మాచవరం వెంకట రాఘవరావు,కార్యదర్శి కనుమళ్ళ నరశింగరావు,కోశాధికారి మన్నేపల్లి ప్రభాకరరావు లు నిర్వహించారు అన్నదాన సమాజం భవన నిర్మాణం చేయనున్నట్లు,ఇప్పటికి రూ.3లక్షలు వసూలు చేసామని, ఇంకా భూరి విరాళాలు అవసరమని వారు తెలిపారు.

**ఉన్నత లక్ష్యాలనే కలిగి ఉండు,అత్యున్నతమైదానిని సాధించాలని గాఢంగా కోరుకో-నెపోలియన్.**



**శ్రీవరలక్ష్మీవ్రతకల్పం**
**( పూజాధి విధానములతో)**

## వరలక్ష్మీవ్రతకల్పము

ఏవంగుణ విశేషణ విశిష్టాయా... మస్యాం ...శుభతిథౌ.,. అస్మాకం సహ కుటుంబానాం క్షేమస్థైర్య విజయాయు రారోగ్యైశ్వరాయభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థం, ఇష్టకా మ్యార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య శుభ ఫలావాప్యర్థం వర్షేవర్షే ప్రయుక్తాం వరలక్ష్మీ ముద్దిశ్య వరలక్ష్మీ ప్రీత్యర్థం భవిష్యోత్తర పురాణకల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే, తదంగత్వేన కలశపూజాం కరిష్యే. కలశే గంధపుష్పాక్షతైరభ్యర్చ. కలశ శ్యోపరి హస్తం నిధాయ.

*శ్లో॥ కలశస్యముఖేవిష్ణు: కంఠేరుద్ర స్సమాశ్రిత:,*
*మూలేతత్రస్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా:స్మృతా:*
*కుక్షౌతు సాగరస్సర్వే సప్తద్వీపా వసుంధరా,*
*ఋగ్వేదో థయజుర్వేద స్సామవేదో హ్యథర్వణ:,*
*అంగైశ్చసహిత స్సర్వే కలశాంబు సమాశ్రితా:,*
*ఆయాంతు లక్ష్మీపూజార్థం దురితక్షయకారకా:,*
*గంగేచయమునే చైవ గోదావరి సరస్వతి,*
*నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు.*

*ఏవం కలశపూజాం కుర్యాత్ –*
*అథౌ గణపతి పూజాంకుర్యాత్* –అనంతరం వరలక్ష్మీ పూజామారభేత్

**షోడశోపచారపూజా ప్రారంభ:**

ప్రార్థనం : *శ్లో॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే,*
*నారయణప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా,*
ధ్యానం : *శ్లో॥ క్షీరోదార్ణవసంభూతే కమలే కమలా లయే*
*సుస్థిరాభవ మే గేహే సురాసురనమస్కృతే.*
శ్రీవరలక్ష్మీ దేవతాం ధ్యాయామి

**ఆవాహనం** : *సర్వమంగళమాంగల్యే విష్ణువక్ష:స్థలాలయే,*
*ఆవాహయామి దేవీ త్వాం సుప్రీతా భవసర్వదా.*
శ్రీ వరలక్ష్మీ దేవతా మావాహయామి

**ఆసనం** : *సూర్యాయుతనిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితే,*
*సింహాసనమిదం దేవీ స్వీయతాం సురపూజితే,*
రత్నసింహాసనం సమర్పయామి

**పాద్యం** : *సువాసితజలం రమ్య సర్వతీర్థసముద్భవం,*
*పాద్యం గృహాణ దేవీ త్వం సర్వదేవనమస్కృతే.*
పాద్యం సమర్పయామి

**అర్ఘ్యం** : *శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితం,*
*అర్ఘ్యం దాస్యామి తే దేవి గృహాణ సురసూజితే.*
అర్ఘ్యం సమర్పయామి

**ఆచమనీయం**: *సువర్ణకాశానీతం చందనాగరుసంయుతం,*
*గృహాణాచమనం దేవి మయా దత్తం శుభప్రదే.*
ఆచమనీయం సమర్పయామి

**పంచమృతస్నానం** : *పయోదధిఘృతోపేతం శర్కరామధుసంయుతం,*
*పంచామృతస్నానమిదం గృహాన కమలాలయే,*
పంచామృతస్నానం సమర్పయామి

**శుద్ధోదక స్నానం** : *గంగాజలం మయానీతం మహాదేవ శిర:స్థితం,*
*శుద్ధోదకమిదం స్నానం గృహాణ విధుసోదరీ.*
శుద్ధోదక స్నానం సమర్పయామి

**వస్త్రయుగ్మం** : *సురార్చితాంఘ్రియుగళే దుకూల వసనప్రియే,*
*వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే,*
వస్త్రయుగ్మం సమర్పయామి

**ఆభరణాని** : *కేయూరకంకణై ర్దివ్యై ర్హారనూపురమేఖలా: ,*
*విభూషణాన్యమూలాని గృహాణ ఋషిపూజితే.*
ఆభరణాని సమర్పయామి

**ఉపవీతం** : *తప్త హేమకృతంసూత్రం ముక్తాదామ విభూషితం,*
*ఉపవీతమిదం దేవి గృహాణ త్వం శుభప్రదే,*
ఉపవీతం సమర్పయామి

**గంధం** : *కర్పూరాగరుకస్తూరీ రోచనాదిభిరన్వితం,*
*గంధం దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం*
గంధం సమర్పయామి

**అక్షతాన్** : *అక్షతాన్ ధవళాన్‌ది వ్యాదిన్ శాలీయాం స్తండులాన్*
*శుభాన్,హరిద్రా కుంకుమో పేతాన్ గృహ్యతా మబ్ధిపుత్రికే.*
అక్షతాన్ సమర్పయామి

**పుష్పపూజ** : *మల్లికాజాజికుసుమై శ్చంపకై ర్వకుళై స్తథా,*
*నీలోత్పలైశ్చకల్హారై: పూజయామి హరిప్రియే.*
పుష్పై: పూజయామి

## అథాంగ పూజ

| | | |
|---|---|---|
| ఓం చంచలాయై నమ: | పాదౌ | పూజయామి |
| ఓం చపలాయై నమ: | జానునీ | పూజయామి |
| ఓం పీతాంబరధరాయై నమ: | ఊరూం | పూజయామి |
| ఓం కమలవాసిన్యై నమ: | కటిం | పూజయామి |
| ఓం పద్మాలయామై నమ: | నాభిం | పూజయామి |
| ఓం మదనమాత్రే నమ: | స్తనౌ | పూజయామి |
| ఓం లలితాయై నమ: | భుజద్వయం | పూజయామి |
| ఓం కంబుకంఠ్యై నమ: | కంఠం | పూజయామి |
| ఓం సుముఖాయై నమ: | ముఖం | పూజయామి |
| ఓం శ్రియై నమ: | ఓష్టౌ | పూజయామి |
| ఓం సువాసికాయై నమ: | నాసికాం | పూజయామి |
| ఓం సునేత్రై నమ: | నేత్రం | పూజయామి |
| ఓం రమాయై నమ: | కర్ణౌ | పూజయామి |
| ఓం కమలాయై నమ: | శిర: | పూజయామి |
| ఓం వరలక్ష్యై నమ: | సర్వాణ్యంగాని | పూజయామి |

మిగతా ప్రక్కపేజీలో . . .




## శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి:

ఓం ప్రకృత్యై నమ:
ఓం వికృత్యై నమ:
ఓం విద్యాయై నమ:
ఓం సర్వభూతహితప్రదాయై నమ:
ఓం శ్రద్ధాయై నమ:
ఓం విభూత్యై నమ:
ఓం సురభ్యై నమ:
ఓం పరమాత్మికాయై నమ:
ఓం వాచ్యై నమ:
ఓం పద్మాలయాయై నమ: 10
ఓం పద్మాయై నమ:
ఓం శుచ్యై నమ:
ఓం స్వాహాయై నమ:
ఓం స్వధాయై నమ:
ఓం సుధాయై నమ:
ఓం ధన్యాయై నమ:
ఓం హిరణ్మయై నమ:
ఓం లక్ష్మ్యై నమ:
ఓం నిత్యపుష్టాయై నమ:
ఓం విభావర్యై నమ: 20
ఓం ఆదిత్యై నమ:
ఓం దిత్యై నమ:
ఓం దీప్తాయై నమ:
ఓం వసుదాయై నమ:
ఓం వసుధారిణ్యై నమ:
ఓం కమలయై నమ:
ఓం కాంతాయై నమ:
ఓం కామాక్ష్యై నమ:
ఓం క్రోధసంభావాయై నమ:
ఓం అనుగ్రహప్రదాయై నమ: 30
ఓం బుద్ధ్యై నమ:
ఓం అనఘాయై నమ:
ఓం హరివల్లభాయై నమ:
ఓం అశోకాయై నమ:
ఓం అమృతాయై నమ:
ఓం దీప్తాయై నమ:
ఓం లోకశోకవినాశిన్యై నమ:
ఓం ధర్మనిలయాయై నమ:
ఓం కరుణాయై నమ:
ఓం లోకమాత్రే నమ:
ఓం పద్మప్రియాయై నమ:
ఓం పద్మహస్తాయై నమ:
ఓం పద్మాక్ష్యై నమ:
ఓం పద్మసుందర్యై నమ:
ఓం పద్మోద్భవాయై నమ:
ఓం పద్మముఖ్యై నమ:
ఓం పద్మనాభప్రియాయై నమ:
ఓం రమాయై నమ:
ఓం పద్మమాలాధరాయై నమ:
ఓం దేవ్యై నమ: 50
ఓం పద్మిన్యై నమ:
ఓం పద్మగంధిన్యై నమ:
ఓం పుణ్యగంధాయై నమ:
ఓం సుప్రసన్నాయై నమ:
ఓం ప్రసాదాభిముఖ్యై నమ:
ఓం ప్రభాయై నమ:
ఓం చంద్రవదనాయై నమ:
ఓం చంద్రాయై నమ:
ఓం చంద్రసహోదర్యై నమ:
ఓం చతుర్భుజాయై నమ: 60
ఓం చంద్రరూపాయై నమ:
ఓం ఇందిరాయై నమ:
ఓం ఇందుశీతలాయై నమ:
ఓం ఆహ్లోదజనన్యై నమ:
ఓం పుష్ట్యై నమ:
ఓం శివాయై నమ:
ఓం శివకర్యై నమ:
ఓం సత్యై నమ:
ఓం విమలాయై నమ:
ఓం విశ్వజనన్యై నమ: 70
ఓం పుష్ట్యై నమ:
ఓం దారిద్ర్యనాశిన్యై నమ:
ఓం ప్రీతిపుష్కరిణ్యై నమ:
ఓం శాంతాయై నమ:
ఓం శుక్లమాల్యాంబరాయై న
ఓం శ్రియై నమ:
ఓం భాస్కర్యై నమ:
ఓం బిల్వనిలయాయై నమ:
ఓం వరారోహాయై నమ:
ఓం యశస్విన్యై నమ: 80
ఓం వసుంధరాయై నమ:
ఓం ఉదారాంగాయై నమ:
ఓం హరిణ్యై నమ:
ఓం హేమమాలిన్యై నమ:
ఓం ధనధాన్యకర్యై నమ:
ఓం సిద్ధ్యై నమ:
ఓం స్త్రైణసౌమ్యాయై నమ:
ఓం శుభప్రదాయై నమ:
ఓం నృపవేశ్మగతానందాయై నమ:
ఓం వరలక్ష్మ్యై నమ: 90
ఓం వసుప్రదాయై నమ:
ఓం శుభాయై నమ:
ఓం హిరణ్యప్రాకారయై నమ:
ఓం సముద్రతనయాయై నమ:
ఓం జయాయై నమ:
ఓం మంగళాదేవ్యై నమ:
ఓం విష్ణువక్షస్థలస్థితాయై నమ:
ఓం విష్ణుపత్న్యై నమ:
ఓం ప్రసన్నాక్ష్యై నమ:
ఓం నారాయణసమాశ్రితాయై నమ: 100
ఓం దారిద్ర్యధ్వంసిన్యై నమ:
ఓం దేవ్యై నమ:
ఓం సర్వోపద్రవారిణ్యై నమ:
ఓం నవదుర్గాయై నమ:
ఓం మహాకాళ్యై నమ:
ఓం బ్రహ్మావిష్ణు శివాత్మికాయై నమ:
ఓం త్రికాలజ్ఞాన సంపన్నాయై నమ:
ఓం భువనేశ్వర్యై నమ: 108

**అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి**

ధూపం : *దశాంగం గుగ్గులోపేతం సుగంధంచ మనోహరం*
*ధూపం దాస్యామి దేవేశి వరలక్ష్మీ గృహాణ తం*
ధూపం సమర్పయామి

దీపం : *ఘృతాక్తకర్తి సంయుక్త మంధకార వినాశకం*
*దీపం దాస్యామి తే దేవి గృహాణ ముదితా భవ.*

మిగతా ప్రక్కపేజీలో . . .

అనుకున్న ఫలితం రాకపోతే,ఫలితం వచ్చే వరకు మళ్ళీ మళ్ళీ శాస్త్రానుగుణంగా ప్రయత్నించాలి-మహాత్మాగాంధీ.



## శ్రీవరలక్ష్మీవ్రతకల్పం
( పూజాధి విధానములతో)

దీపం సమర్పయామి.

నైవేద్యం : *నైవేద్యం షడ్రసోపేతం*
*దధిమధ్వాజ్య సంయుతం*
*నానాభక్ష్యఫలోపేతం*
*గృహాణ హరివల్లభే.*

నైవేద్యం సమర్పయామి.

పానీయం: *ఘనసారసుగంధేన*
*మిశ్రితం పుష్పవాసితంపానీయం*
*గృహతాం దేవి శీతలం సుమనోహరం.*

పానీయం సమర్పయామి.

తాంబూలం : *పూగీఫలసమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం,*
*కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం.*

తాంబూలం సమర్పయామి.

నీరాజనం : *నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం,*
*తుభ్యం దాస్యా మ్యహం దేవి గృహతాం విష్ణువల్లభే.*

నీరాజనం సమర్పయామి.

మంత్రపుష్పం: *పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే,*
*నారాయణప్రియే దేవి సుప్రీతో భవ సర్వదా.*

మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణాన్ : *యానికానిచ పాపాని జన్మాంతరకృతానిచ,*
*తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే.*

ప్రదక్షిణం సమర్పయామి.

నమస్కారాన్ : *నమస్త్రైలోక్య జనని నమస్తే విష్ణువల్లభే.*
*పాహిమాం భక్తవరదే వరలక్ష్మై నమోనమ:*

శ్రీవరలక్ష్మీ దేవతాయైనమ: నమస్కారాన్ సమర్పయామి

### అధ తోరగ్రంధి పూజా

| | |
|---|---|
| ఓం కమలాయై నమ: | ప్రధమగ్రంధిం పూజయామి |
| ఓం రమాయై నమ: | ద్వితీయగ్రంధింపూజయామి |
| ఓం లోకమాత్రే నమ: | తృతీయగ్రంధింపూజయామి |
| ఓం విశ్వజనన్యై నమ: | చతుర్ధగ్రంధింపూజయామి |
| ఓం మహాలక్ష్మ్యై నమ: | పంచమగ్రంధింపూజయామి |
| ఓం క్షీరాబ్ధితనయాయై నమ: | షష్టమగ్రంధింపూజయామి |
| ఓం విశ్వసాక్షిణ్యై నమ: | సప్తమగ్రంధింపూజయామి |
| ఓం చంద్రసోదర్యై నమ: | అష్టమగ్రంధింపూజయామి |
| ఓం హరివల్లభాయై నమ: | నవమగ్రంధింపూజయామి |

### తోరబంధన మంత్రం

*బధ్నా మిదక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం.*
*పుత్రపౌత్రాభివృద్ధించ సౌభాగ్యం దేహి మే రమే.*

( ఈ మంత్రం పఠిస్తూ తోరణము కట్టుకోవలెను.)

### వాయనవిధి:

*ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీం స్వశక్తిత:*
*దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హి ద్విజాతయే.*

వాయనదాన మంత్రం:

*ఇందిరాప్రతిగృహ్ణాతు ఇందిరా వై దదాతి చ,*
*ఇందిరా తారకోభాభ్యాం ఇందిరాయై నమో నమ:*

ఇతి పూజావిధానమ్ సంపూర్ణమ్

అధ కథా ప్రారంభ:

*కైలాస శిఖరే రమ్యే నానాగణనిషేవితే మందార విటసీప్రాంతే నానామణి భూషితే. పాటలాశోకపున్నాగ ఖర్జూరవకుళాన్వితే. కుబేర వరుణేంద్రాది దిక్పాలైశ్చసమావృతే. నారదాగస్త్య వాల్మీకి పరాశరసమా వృతే, రత్నపీఠే సుఖాసీనం శంకరం లోకశంకరం. సప్రచ్ఛ గౌరీ సంతుష్టా లోకానుగ్రహకామ్యయా.*

గౌరీ ఉవాచ:- *భగవాన్ సర్వలోకేశ సర్వభూత హితేరత, యద్రహస్య మిదం పుణ్యం తదాచక్ష్వ మమానఘ.*

ఈశ్వర ఉవాచ:- *వ్రతానాముత్తమం నామ సర్వసౌభాగ్య కారణం. సర్వసంపత్ర్పదం శీఘ్రం పుత్రపౌత్ర ప్రవర్ధనం. సౌమాంగల్యకరం దేవీ సర్వేప్సిత ప్రదాయినం అద్వితీయ మతిరమ్యంచ సర్వస్త్రీ విధాయినం. వరలక్ష్మీవ్రతం నామ వ్రతమస్తి మనోహరం, శక్లేశ్రణివే మాసే పూర్ణి మోపాంత్య భార్గవే. యదాతు నారీ వర్తేత వ్రతే తస్యా: ఫలం శ్రుణు.*

గౌరీ ఉవాచ:- *విదినా కేన కర్తవ్యం తత్ర కా నామ దేవతా, కయా చారాధితా పూర్వం సాభూత్సంతుష్టమానసా.*

**ఈశ్వర ఉవాచ:-** వరలక్ష్మీ వ్రతం పుణ్యం వక్ష్యామి శృణు పార్వతి, కుండినం నామ నగరం సర్వమండన మండితం. హేమప్రాకార సంయుక్తం చామీ కరగృహోజ్వలం, తత్రాభూద్బ్రాహ్మణీ కాచిన్నామ్నా చారుమతీ శ్రుతా. పతిభక్తిరతా సాధ్వీ శ్వశ్రూశ్వశురయోర్మతా, కళావతీ సా విదుషీ సతతం ముజుభాషిణీ. తస్యా: ప్రసన్నచిత్తాయా లక్ష్మీ స్స్వప్నగతా తదా, ఏహి కళ్యాణి భద్రం తే వరలక్ష్మీ సమాగతా. నభోమాసే పూర్ణిమాయాం నాతిక్రాంతే భృగోర్దినే, మాత్పూజా తత్ర కర్తవ్యా వరం దాస్యామి కాంక్షితమ్. ఇత్యుక్త్వా వరలక్ష్మీం సా తుష్టా చ పరయా ముదా, నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యముర్తయే శరణ్యే త్రి జగద్వంద్యే విష్ణువక్ష: స్థలాలయే, త్వయావలోకిత స్సద్య స్స ధన్య స్సగుణాన్విత: సశ్లాఘ్య స్స కుటుంబీ చ సశూర స్సచపండిత: జన్మాంతరసహస్రేషు కిం మయా సుకృతం కృతం. ఆత స్త్వత్పాదయుగళం పశ్యామి హరివల్లభే, ఏవంస్తుత్వా సా కమలా ప్రాదా త్తస్యై బహున్వరాన్. తత శ్చారుమతీ సాధ్వీ స్వప్నా దుత్థాయ సంభ్రత్,తత్సర్వం కధయామాస బంధూనాం పురతస్తదా. శ్రుత్వాతు బాంధవాస్సర్వే సాధు సాధ్వితి చాబ్రువన్, తద్దైవ కరవామేతి తదాగమన కాంక్షిణ:, భాగ్యోదయేన సంప్రాప్తే వరలక్ష్మీదినే తథా, స్త్రియ: ప్రన్నహృదయా నిర్మలా శ్చిత్రవాససా: నూతనైస్తండులై: పూర్ణే కుంభే చ పటవల్లభై:, సాయం చారుమతీముఖ్యశ్చక్రు: పూజాం ప్రయత్నత:. పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే, నారాయణప్రియే దేవీ సుప్రీతా భవసర్వదా. ఇత్యాదిమంత్రై స్సకలై రుపచారున్ యధాక్రమాత్, కృత్వాతు దక్షిణే హస్తే నవసూత్రం దధు:స్త్రియ: హనిష్యం సఘృతం చైవ వరలక్ష్మ్యైర్నివేదయా, గంధాదిబి రలంకృత్య సుశీలం

మిగతా ప్రక్కపేజీలో . . .

ఆశావాది ఆపదలో అవకాశాన్ని చూస్తే,నిరాశావాధి అవకాశంలో ఆపదను చూస్తాడు.-ప్రాచీన సూక్తి.



**శ్రీవరలక్ష్మీవ్రతకల్పం**
**( పూజాధి విధానములతో)**

వృద్ధభూసురం. తస్మై దత్వా వాయనం చ ద్వాదశాపూపసంయుతం, తతో దేవీ సమీపేతు హవిష్యం చక్రు రంగనా: అధ లక్ష్మీప్రసాదేన ముక్తామాణిక్యభూషితా:, నూపురాక్రాంత చరణా మణికాంచనభూషణా:, పుత్రపౌత్రై: పరివృతా ధనధాన్యసమృద్ధిభి:, అన్నదాన రతానిత్యం బంధుపోషణ తత్పరా. స్వం స్వం సద్మ సమా జగ్ము ర్హస్త్యశ్వరథసంకులమ్, అన్యోన్యం కథయామస శ్రుతం చాదుమతీముఖాత్. ఇదం సత్య మిదం సత్యం నరో భద్రాణి పశ్యతి,వయం చారుమతీ ముఖ్యా ఉపలబ్ధ మనోరథా.పుణ్యా చారుమతీ ధన్యా భూయో భాగ్యవతీ చిరం. స్వయం యస్మా న్మహాలక్ష్మ్యాబోధితం హి వ్రతోత్తమమ్. ఇతి చారుమతీం సాధ్వీం తుష్టువు స్త్రత్రయోషిత:, వరలక్ష్మీవ్రతం నామ తదాది భువి విశ్రుతం. ఏతత్తే సర్వమాఖ్యాతం వ్రతానా ముత్తమం వ్రతం, య ఇదం శృణుయాద్వాపి శ్రావయేద్వా సమాహిత: . ఏవం విధ సంపత్కర వ్రతకల్పకధాదిషు జీవీస్వామీ సన్నుత శ్రీ ప్రకటితమి దంసత్యం ॥
సిద్ద్యంతి సర్వకార్యాణి వరలక్ష్మీ ప్రసాదత:,
ఇతి భవిష్యోత్తర పురాణే పార్వతీ పరమేశ్వర
**సంవాదే వరలక్ష్మీ వ్రతకల్పకథా సంపూర్ణము.**

### వరలక్ష్మీ వ్రతకథా ప్రారంభము

**సూ**తపౌరాణికుండు శౌనకుడు మొదలగు మహర్షులంజూచి ఇట్లనియె! మునివర్యులారా! స్త్రీలకు సకల సౌభాగ్యంబులు గలుగునట్టి ఒక వ్రతరాజంబును పరమేశ్వరుండు పార్వతీదేవికిం జెప్పె. దానిం జెప్పెద వినుండు–

ఒకప్పుడు కైలాసపర్వతమున వజ్ర విద్రుమ వైడుర్యాది మణి గణఖచితంబగు సింహాసనమునందు పరమేశ్వరుండు కూర్చుండి యుండ పార్వతీదేవి పరమేశ్వరునకు నమస్కరించి **'దేవా! లోకమున స్త్రీలు ఏవ్రతం బొనర్చిన సర్వసౌభాగ్యంబును, పుత్రపౌత్రాదులం గలిగి సుఖంబుగ నుందురో అట్టి వ్రతంబు నా కానతీయవలయుననిన నప్పరమేశ్వరుండిట్లనియె.!**

**"ఓ మనోహరీ! స్త్రీలకు పుత్రపౌత్రాది సంపత్తుల గలుగం జేసిడి వరలక్ష్మీ వ్రతంబను ఒక వ్రతంబు గలదు. ఆ వ్రతంబును శ్రావణ మాస శుక్లపక్ష పూర్ణిమకు ముందు వచ్చెడి, శుక్రవారంనాడు చేయవలయు**"ననిన పార్వతీదేవి ఇట్లనియె.

**"ఓ లోకారాధ్యా! నీ వానతిచ్చిన వరలక్ష్మీ వ్రతంబును ఎట్లు సేయవలయును? ఆ వ్రతమునకు విధియేమి? ఏ దేవతను పూజింప వలయును? పూర్వం బెవరిచే ఈ వ్రతం బాచరింపబడినది? వీని నెల్ల వివరంబుగా వచింపవలయు**"నని ప్రార్ధింప పరమేశ్వరుండు పార్వతి దేవింగాంచి ఇట్లనియె.

**"ఓ కాత్యాయనీ! వరలక్ష్మీ వ్రతంబు సవిస్తారంబుగ జెప్పెద వినుము.** మగధ దేశంబున కుంబినంబను నొక పట్టణము కలదు. ఆ పట్టణము బంగారు ప్రాకారంబుల తోడను, బంగారు గోడలుగల ఇండ్లతోడను గూడి యుండును. అట్టి పట్టణము నందు చారుమతియను నొక బ్రాహ్మణ స్త్రీ గలదు. ఆ వనితామణి పెనిమిటిని దేవునితో సమానముగా దలంచి ప్రతి దినమును ఉదయంబున మేల్కాంచి స్నానంబునచేసి పుష్పంబులచే పెనిమిటిని పూజచేసిన పిదప అత్తమామలకు అనేక విదంబులైన యుపచారంబులం జేసి ఇంటిపనులం జేసికొని, గయ్యాళిగాక మితముగాను, ప్రియముగాను, భాషించుచు నుండెను.

ఇట్లుండ ఆ మహాపతివ్రతయందు మహాలక్ష్మికి అనుగ్రహంబు గలిగి ఒకనాడు స్వప్నంబున ప్రసన్నయై " **ఓ చారుమతీ! నేను వరలక్ష్మీ దేవిని, నీయందు నాకు అనుగ్రహము గలిగి ప్రత్యక్షమైతిని. శ్రావణశుక్ల పూర్ణిమకు ముందుగా వచ్చెడి శుక్రవారము నాడు నన్ను సేవించినచో నీకు కోరిన వరముల నిచ్చెద**"నని వచించిన, చారుమతీదేవి స్వప్నములోనే వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి –

***శ్లో ॥ నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే,***
***శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే ॥***

–అవి యనేక విధంబుల స్తోత్రముచేసి" **ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు గలిగెనేని జనులు ధన్యులుగను, విద్వాంసులు గను, సకల సంపన్నులుగను నయ్యెదరు.నేను నాజన్మాంతర మున చేసిన పుణ్య విశేషంబువలన మీ పాదదర్శనంబు నాకు గలిగెనని నమస్కరించెను.** మహాలక్ష్మి సంతోషంబు జెంది చారుమతికి అనేక వరంబులిచ్చి అంతర్ధానంబు నొందెను.

చారుమతి తక్షణంబున నిదురమేల్కొని ఇంటికి నాల్గు ప్రక్కలం జూచి వరలక్ష్మీ దేవిని గానక " **ఓహో! మనము కలగంటి" మని, ఆ స్వప్న వృత్తాంతమును పెనిమిటి – మామాగారు మొదలైనవారితో జెప్ప, వారు" ఈ స్వప్నము మిగుల నుత్తమమైనది. శ్రావణ మాసము వచ్చినతోడనే వరలక్ష్మీ వ్రతం బవశ్యముగ చేయవలసిన**"దని చెప్పిరి.

పిమ్మట చారుమతీ దేవియును, స్వప్నంబున విన్న స్త్రీలును శ్రావణమాసము ఎప్పుడు వచ్చునాయని ఎదురు చూచు చుండిరి. ఇట్లుండ వీరి భాగ్యోదయంబు వలన శ్రావణ మాస పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారము వచ్చెను. అంత చారుమతి మొదలగు స్త్రీలందరును ' **ఈ దినంబేగదా వరలక్ష్మీ దేవి చెప్పిన దినం**'బని ఉదయంబుననే మేల్కాంచి స్నానముచేసి చిత్రవస్త్రంబులం గట్టుకిని చారుమతీదేవి గృహంబున నొక ప్రదేశమునందు గోమయంబుచే నలికి మంటపం బేర్పరచి యందొక ఆసనంబు వైచి దానిపై బియ్యంపోసి కలశంబేర్పరచి యందు వరలక్ష్మీ దేవిని ఆవాహనము చేసి చారుమతి మొదలగు స్త్రీలందరు మిగుల భక్తియుక్తులై సాయంకాలమున –

**మిగతా ప్రక్కపేజీలో . . .**

**ఏ కొద్దిపాటి అవకాశం వున్నా నేను ఎప్పుడూ ఆశను విడనాడను-మహాత్మాగాంధి.**



## శ్రీవరలక్ష్మీవ్రతకల్పం
### ( పూజాధి విధానములతో)

*శ్లో॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే*
*నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా ॥*

– అను శ్లోకముచే ధ్యానావాహ నాది షోడశోషచార పూజులంచేసి తొమ్మిది సూత్రములుగల తోరముల ను దక్షిణ హస్తముల గట్టుకొని వరలక్ష్మీ దేవికి నానావిధ భక్ష్యభోజ్యంబులను నివేదనముచేసి, ప్రదక్షిణము చేసిరి.

ఇట్లొక ప్రదక్షిణము చేయగా నా స్త్రీలకందరికి కాళ్లయందు ఘల్లుఘల్లుమను నొక శబ్దము కలిగెను. అంత కాళ్లం జూచుకొనిన గజ్జెలు మెదలగు నాభరణములు గలిగియుండ చారుమతి మొదలగు స్త్రీలయం దరును **'ఓహో! ఇవి వరలక్ష్మీదేవి కటాక్షము వలన గలిగినవి'** అని పరమా నందము నొంది మఱియొక ప్రదక్షిణము చేసిన హస్తములందు ధగద్ధగాయ మానముగ మెరయుచుండు నవరత్న ఖచితములయిన కంకణములు మొద లగు నాభరణము లుండుటం గనిరి. ఇంక జెప్పనేల! మూడవ ప్రదక్షిణము గావించినతోడనే ఆ స్త్రీలందరు సర్వభూషణ అలంకార భూషితలయిరి. చారుమతి మొదలగు ఆ స్త్రీల గృహములనెల్ల స్వర్ణమయము లయి రథగజ తురగ వాహనములతోడ నిండియుండెను.

అంత నా స్త్రీలం దోడ్కని గృహములకు పోవుటకు వారివారి ఇండ్ల నుండి గుఱ్ఱములు, ఏనుగులు, రథములు, బండ్లను వరలక్ష్మీ దేవిని పూజించుచుండెడి స్థలమునకు వచ్చి నిలిచియుండెను.

పిదప చారుమతి మెదలగు స్త్రీలందరును తమకు కల్పోక్త ప్రకారముగ పూజ చేయించిన బ్రాహ్మణోత్తముని గంధపుష్పాక్షతలచే పూజించి పండ్రెండు కుడుములు, పాయస దానంబిచ్చి దక్షిణ తాంబూలము ల నొసంగి నమస్కారము చేసి ఈ బ్రాహ్మణోత్తమునిచే నాశీర్వాదంబునొంది వరలక్ష్మీ దేవికి నివేదనము చేసిన భక్ష్యాదులను బంధువులతోడ ఎల్లరును భుజించి, తమకొరకు వచ్చి కాచుకొనియున్న గుఱ్ఱములు, ఏనుగులు మొద లగు వాహనములు నెక్కి తమ తమ ఇండ్లకుంపోయిరి. అపుడు వారు ఒకరితో నొకరు ' **ఆహా! చారుమతీ దేవి భాగ్యం బేమని చెప్పవచ్చును.**

వరలక్ష్మీదేవి తనంతట తానే స్వప్నములో వచ్చిప్రత్యక్షంబాయెను. ఆ చారుమతీదేవి వలననేగదా మనకిట్టి మహాభాగ్య సంపత్తులు గలిగె'నని చారుమతీ దేవిని మిక్కిలి పొగడుచు తమ తమ ఇండ్లకు పోయి చేరిరి.

నాటినుండియు చారుమతి మెదలగు స్త్రీలందరును ప్రతి సంవత్సరము ఈ వ్రతంబు చేయుచు పుత్రపౌత్రాభివృద్ధి గలిగి ధనకనక వస్తు వాహనముల తోడం గూడుకొని సుఖంబుగ నుండిరి.

కావున **ఓ పార్వతీ! ఈ ఉత్తమమైన వ్రతమును బ్రాహ్మణాది నాలుగు జాతులవారును చేయవచ్చును. అటు లొనర్చి సర్వ సౌభాగ్యములు గలిగి సుఖంగనుందురు. ఈ కథను వినువారలకు, చదువువారలకు వరలక్ష్మీ ప్రసాదము వలన సకల కార్యంబులు సిద్ధించును.**

*ఇది భవిష్యోత్తర పురాణమునందు పార్వతీ పరమేశ్వర సంవాదమైన వరలక్ష్మీ వ్రతకల్ప కథా సంపూర్ణము.*

## గద్దలాంటోడు కంచ ఐలయ్య

**— విశ్వహిందూపరిషత్ నేత రాఘవులు**

హైదరాబాద్: జులై:22, హిందూ జీవన విధానాన్ని అర్ధం చేసుకోలేక పోయిన కంచ ఐలయ్య ఒక గద్దలాంటి వారని విశ్వహిందూ పరిషత్ జాతీయ సంయుక్త కార్యదర్శి వై.రాఘవులు విమర్శించారు.కొన్ని రకాల గద్దలు కుళ్ళిన పదార్ధాలపైకే పోతాయని,వాటి జన్మ ఆవిధంగానే తయా రవుతుందని,మంచివాటివైపు అవి పోలేవని వ్యాఖ్యా నించారు. అయితే కొంతమంది మంచిని చూడలేరని, మంచిని ఆలోచించలేరని, మంచి మాట్లాడలేరని రాఘ వులు అన్నారు. దేవుడు ప్రజాస్వామ్యవాదా కాదా? మహా పుష్కరాల్లో స్నానాలు చేయవద్దు వంటి పేర్లతో హిందూ జీవన విధానంపై కంచ ఐలయ్య లేనిపోని అవాకులు, చవాకులు చేస్తున్నారని విమర్శించారు.ఏది లోక కళ్యాణం అదే విషయం వారి <u>**మనసులో ఉండదని**</u>, పది మందిలో ప్రచారం కోసమే కొంత మంది ప్రయత్నిస్తారని, సమాజం లో తమ వాదనలు వినేవారు, సమర్ధించేవారు ఒక్కడూ ఉండరని తెలిసి కూడా ఈగిల్స్ స్వభావాన్ని వీరు ప్రదర్శిస్తారని ఆరోపించారు.భూమి స్వభావం ఏమిటో తెలుసుకోకుండా, ఇతిహాసం చదవకుండా సమాజం ఏదైనా సంతోషించాలనుకుంటుందో అది చెప్పకుండా, అర్ధం లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.చేప నీటిలో ఉండడం అనేది సహజ ప్రక్రియ అని,వారిని అతిగా ప్రేమించి చేపను తీసువచ్చి పొలాల్లో వేస్తే అది బ్రతుకదని, అలాంటి పనినే కొంత మంది చేస్తున్నారని అన్నారు. చేపను పొలాల్లో వేస్తుంటే కూడా చూసి సహించ లేకపోతున్నారనే అడ్డదిడ్డమైన వాదనలు చేసే వారున్నారని రాఘవులు వ్యాఖ్యానించారు. అదే విధంగా భూమి స్వభావం తెలుసుకోకుండా మాట్లాడితే ఆధారం,అర్ధం ఉండదని, కాని మాటలు లోతుగా అర్ధం చేసుకోవల్సి ఉందని పేర్కొన్నారు . మహాపుష్కరాల్లో లక్షలాది మంది పుష్కరస్నానాలు భూమిపై జరగాల్సిన చారిత్రాత్మక కార్య క్రమమని ఇది తెలుసుకోకుండా, తాను చెబితే పుష్కర స్నానాలు చేస్తున్నారనే భావనతో ఉన్నారని,పుష్కరాలు అంటే మూఢనమ్మకంతో జరుగుతున్నది కాదని, జలానికి ఉండే శక్తిసామర్ధ్యం శాస్త్రీయమైన వ్యవహారమని ,గ్రహ ణం,నక్షత్రాల అధ్యయనం తెలిసిన వారు ఏదో ఒకటి మాట్లాడుతుంటారని, రాశుల గమన జ్ఞానం లేని వారు మాట్లాడే మాటలకు విలువ ఉండదని, గ్రహ గమనంతో అనేక అంశాలు ముడిపడి ఉంటాయని ఆయన అన్నారు.

విజయం సాధించడం నుంచి ఎవరూ నిన్ను మోసం చేయలేరు-నిన్ను నీవు మోసంచేసుకుంటే తప్ప.-ప్రాచీన సూక్తి.

## ఆంధ్రా పుష్కస్నానాల్లో రాజకీయ లబ్ధి




ఆంధ్రరాష్ట్రంలో గోదావరా మహా పుష్కరాలు రాజకీయ నేతలకు రాజకీయ లబ్ది కోసం పరితపించారు. చంద్రబాబు కుటుంబసమేతంగా పుష్కర స్నానాలను ఆర్భాటంగా చేశారు. కనీసం చొక్కా విప్పకుండానే పుష్కర స్నానమాచరించారు. ఇక ప్రతిపక్షనేత జగన్ క్రిష్టియానిటి తీసుకున్నా హిందూసాంప్రదాయలపట్ల శ్రద్ధవున్న వ్యక్తిలా చొక్కా విప్పి శాస్త్రబద్ధంగా పితృదేవతలకు పిండ ప్రధానం చేశారు. ఆయన చొక్కా విప్పగానే మనకు ఆయన మెడలో బంగారుగొలుసులో ఏసుక్రీస్తు శిలువవున్న లాకెట్ దర్శన మిచ్చింది. పాపం ప్రొఫెసర్ ఐలయ్య క్రిష్టియానిటీ తీసు కున్న జగన్ హిందూ సాంప్రదాయం ప్రకారం పుష్కరస్నానం,పిండ ప్రధానం ఏమిటి? అని విమర్శించారు.

## తిరుమలకు రోప్‌వే వెయ్యచ్చు!



తిరుమల:తిరుమలకు రోప్‌వే వెయ్య చ్చని తిరుమల గగన మార్గంలో విమా నాలు తిరగవచ్చని, అదేవిధంగా పైకి రైళ్ళను నడపవచ్చని, ఆవిష యంలో ఎలాంటి దోషం లేదని కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరి భారతీస్వామి పేర్కొన్నారు. అయి తే గర్భాలయ పరిధిని మాత్రం విడిచి పెట్టాలన్నారు. శ్రీవారి దర్శనం కోసం ఇటీవల ఇక్కడకు చేరుకున్న స్వామికిటి.టి.డిఅధికారులు,అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆల యం వెలుపల స్వామి మీడియాతో మాట్లాడుతూ పాదయాత్రతో వచ్చిన యాత్రికులు నేడు వాహ నాల్లో వస్తున్నారని,భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఈక్రమంలో తిరుమలకు రోప్‌వే వేయవచ్చునని,రైళ్ళను కూడా నడపవచ్చని అభి ప్రాయపడ్డారు.గర్భగుడికి సంబంధం లేకుండా వీటికి దారిని ఏర్పాటు చేస్తే ఎలాంటి దోషం వుండదన్నారు. హెలీకాప్టర్ ల్యాండ్ చేసు కోవడం లోనూ దోషం లేదని అన్నారు. గర్భాలయంపై నుంచి విమానాన్ని వెళ్ళడాన్నే శాస్త్రాలు అంగీక రించవని,ఆ పరిధిని విడిచిపెట్టి గగన మార్గంలో విమానాలు నడపవచ్చని అన్నారు.

## పరకాల పరిస్థితి ఏమిటి?




పరకాల ప్రభాకర్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారి ప్రతినిధిగా నియమితులై,ప్రభుత్వ విషయాలపై నేగాక, ప్రతిపక్షపార్టీలపై విమర్శాస్త్రాలు సంధించి వార్తల్లో నిలిచిన ప్రభాకర్‌ను గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.కాకపోతే రెండు,మూడు చిన్న చిన్న విషయాలలో చంద్రబాబు పరకాల పట్ల బాహాటంగా అసంతృప్తి వ్యక్తం చేయడంతో పరకాల **అసహానికిలోనై** యం.యల్.సిగానీ లేదా మంత్రి పదవిని ఆయన ఆశిస్తున్నా రన్న వార్తలు వినపడుతున్నాయి.పరకాల ప్రభాకర్ సతీమణి నిర్మలా సీతారామన్ శిఫారసు మేరకే ఈ పదవి లభించిందన్నది అందరికీ తెలిసిందే. వయా,మీడియా ఆమె కేంద్రంలో తెలుగుదేశం ప్రభుత్వానికి సహాయపడడానికోసం చంద్రబాబు ఈ బిస్కెట్ ప్రభాకర్‌కు ఇచ్చారు.ఆంధ్రానుంచే రాజ్యసభకు ఆమె ఎంపికై కేంద్ర మంత్రి అయ్యారు. వచ్చే జూన్ నాటికి నిర్మలాసీతారామన్ రాజ్యసభ పదవీకాలం పూర్తవు తుంది.మళ్ళీ ఆమె ఆంధ్రానుంచే చంద్రబాబు సహకారంతోనే మళ్లీ రాజ్యసభకు ఎంపిక కావాల్సివుంది. అలాంటప్పుడు పరకాల తాను వదిలించుకోవాలన్న ప్రభుత్వ ప్రతినిధి పదవికి బదులుగా యం.యల్.సి నుండి మంత్రిగా చంద్రబాబు అవకాశం ఎక్కడ ఇవ్వగలుగుతారు.చూద్దాం కాలమేం చెబుతుందో...

## సంస్కృత భాషకు విస్తృత ప్రచారం అవసరం.



### బ్యాంక్‌కాంగ్ సదస్సులో కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్

బ్యాంక్‌కాంగ్: సంస్కృత భాషకు మరింత విస్తృత ప్రచారం కల్పించాలని,భారత విదేశాంగ వ్యవహారాల శాఖమంత్రి సుష్మాస్వరాజ్ అన్నారు.సంస్కృతభాష ప్రజల మనస్సులను పరిశుద్ధం చేస్తుందని,తద్వారా యావత్ ప్రపంచం పునీతం అవుతుందని ఆమె పేర్కొన్నారు.సంస్కృతంపై ఇక్కడ ఐదు రోజులపాటు జరిగినకార్యక్రమానికి ఆమె ప్రారంభోత్సవం చేశారు.**సుమారు 60దేశాల నుంచి సంస్కృత పండితులు ఈ సదస్సుకు హాజరయ్యారు.**సంస్కృతం ఆధునికం సార్వజనీనమైన భాష అని ఆమె అన్నారు. జన్మస్థలమైన గోముకం నుండి సాగరంలో కలిసే గంగా సాగర్ వరకు కూడా పవిత్ర గంగానది అత్యంత పవిత్రంగా కొనసాగుతున్నది. ఉపనదులను ఉప నదులను పునీతం చేస్తూ ముందుకు వెళుతున్నది. సంస్కృతం కూడా అంతే అని ఆమె అన్నారు.సంస్కృత పండితులంతా కూడా సంస్కృతమనే గంగలో పునీతులైనవారే నంటూ సుష్మస్వరాజ్ పేర్కొన్నారు.భారత విదేశాంగ వ్యవహారాల శాఖలో **సంస్కృతభాషకు సంబంధించి ప్రత్యేకంగా ఒక సంయుక్త కార్యదర్శి పోస్టును ఏర్పాటు చేస్తున్నట్లు** ప్రకటించారు. **సంస్కృతభాషలో విశేష పరిశోధనలు చేసిన ఇద్దరు విదేశీయులకు ఏటా రెండు అంతర్జాతీయ పురస్కారాలను అందజేయాలని భారత సాంస్కృతిక వ్యవహారాల మండలి (ఐ.సిసి.ఆర్) నిర్ణయించినట్లు సుష్మాస్వరాజ్ తెలిపారు. సుమారు రూ.12లక్షల నగదు బహుమతి,ప్రశంసాపత్రం ఈ అవార్డుక్రింద అందజేస్తారని తెలిపారు.**

### సాంబమూర్తి విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయింపు

నెల్లూరు కస్తూర్బా కళాక్షేత్రంలో మహనీయులు,బ్రాహ్మణోత్తములు, సమాజంలో శాస్త్రీయ సంగీతం,బహుళ ప్రచారం, బిక్షాటన ప్రక్రియలో పాలుపంచుకొనిన శ్రీపతి పండితారా ధ్యుల సాంబమూర్తి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా జులై3వతేదీన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు భూమి పూజ జరుపబడింది. భూమి పూజ జరిపినందుకు,విగ్రహప్రతిష్ఠ నిర్వహణ కమిటీ చైర్మన్ గ్రోసు గోపాలయ్య, హజరత్‌బాబు,తుంగా శివప్రభాత్‌రెడ్డి, యనమండ్ర నాగదేవి ప్రసాద్‌లకు నెల్లూరు బ్రాహ్మణ మహాసభ కృతజ్ఞతలు తెలిపింది.

**ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే కలిగే జ్ఞానం జీవితం మొత్తమీద గడించి అనుభవ పాఠంతో సమానం-వివేకానందస్వామి.**

## బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకారవేతనాలు




అనంతపురం:విద్యాభారతి ఫర్ ఎడ్యుకేషన్ స్కీమ్ పరిధిలో బ్రాహ్మణ విద్యార్థులకు ఇవ్వనున్న ఉపకార వేతనాల సమాచారం తెలియజేసే కంప్యూటర్ ఆన్‌లైన్ సిస్టమ్‌ను జూన్ నెలలో **బ్రాహ్మణసంఘ రాష్ట్ర అధ్యక్షులు జ్వారాపురం శ్రీకాంత్ ప్రారంభించారు.** స్థానిక రెండవ రోడ్డులోని బ్రాహ్మణ సంక్షేమ వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాంత్ మాట్లాడుతూ రూ. 2. లక్షల50వేలఆదాయం లోపుగా ఉన్న బ్రాహ్మణ కుటుంబాల విద్యార్థుల్లో 10వత రగతి,ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసన్ చదువుతున్న వారికి బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా వచ్చిన 60కోట్ల రూపాయలను స్కాలర్‌షిప్‌గా ఇవ్వబడుతుందని, దీనికోసం విద్యార్థులకు ఎటువంటి రుసుము చెల్లించకుండా ఆన్‌లైన్ ద్వారా దరకాస్తు చేసుకోవడానికి వీలుగా సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే హిందూపురం,కదిరి, పామిడి, ఉరవకొండ, మడకసిరి తదితర ప్రాంతాల్లో సైతం అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మరిన్ని వివరాలకోసం: 944092 2888 నెంబరును సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు ఏ. యల్. యన్. శాస్త్రి, రమణయ్య,సత్యానంద్, శ్రీనిధి, రఘు తదితరులు పాల్గొన్నారు

## పి.వి.కి భారతరత్న ఇవ్వాలి.

గుంటూరుజిల్లా మాచర్ల నియోజకవర్గ శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘము వారి ఆధ్వర్యంలో దివంగిత ప్రధాని పి.వి. నరసింహారావు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు దండెంరాజు హనుమంతరావుకృష్ణా రావు,ప్రసంగి స్తూ పి.వి.కి భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఆయన సరిపాలనలో అనేక సంస్కరణలు చోటుచేసు కున్నాయని, మైనార్టీలో ప్రభుత్వాన్ని తన చాణిక్యప్రతిభతో చాకచక్యంగా పరిపాలించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘకార్యదర్శిఎస్.వి.ఎస్.నాగరాజు ,సి.హెచ్.రామ నాథశర్మ, యం.శ్రీని వాసశర్మ, దానం శివప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం నూతన కార్యవర్గ ఎన్నిక

జూన్28వతేదీన స్థానిక జిల్లా బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మూడవ రోడ్డు విద్యార్థి వసతిగృహంలో **రాష్ట్రబ్రాహ్మణ సేవాసంఘసమాఖ్య అధ్యక్షులు శ్రీకాంత్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు.** అధ్యక్షకార్యదర్శులుగా డి. విజయ కుమార్,యం. యస్. సత్యప్రసాద్. ఉపాధ్యక్షులుగా సరవిందు పాండు రంగాచార్యులు, ఉపకార్యదర్శులుగా రామసుబ్రహ్మణ్యం, రఘురామ రావు. కోశాధికారిగా రమణమూర్తి,కార్యవర్గసభ్యులుగా సత్యనారాయణ,కాశీ విజయకుమార్,జ్యోషి ఏ. యన్. గురుప్రసాద్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థి వసతి గృహంకు 8వ తరగతి నుండి చేరబోయే పేద విద్యార్థులు స్వీకరించబడునని తెలిపారు. **-రఘు,అనంతపురం**





మత సామరస్యానికే కాదు, హిందువులతో నిత్యం మమేకమయ్యే ముస్లీం సోదరులు ఈ గోదావరి పుష్కరాల్లో పలు ప్రాంతానుండివచ్చిన హిందువులకు ఉచితంగా అన్నదాన శిబిరాలు ఏర్పాటుచేసి సహభాష్ అనిపించుకున్నారు.

## మాండూత్యాద్వైత స్వరూపము- గ్రంథ ఆవిష్కరణ

జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీశారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతీ మహాస్వామి వారు వ్యాఖ్యానము చేసిన "మాండూత్యాద్వైత స్వరూపము" అను దివ్య గ్రంథమునకు శ్రీచాగంటి ప్రకాశరావు సంకలనము చేసారు. ఈ గ్రంథము జులై 3వతేదీన హైదరాబాద్‌లోని చందానగర్‌లోగల శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థాన ములో ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐ.వై.వి. కృష్ణా రావు,తెలంగాణ రాష్ట ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణా చారి,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అజయ్ కల్లాం సమక్షంలో ఈ గ్రంథ ఆవిష్కరణ జరిగింది.శ్రీస్వామిచాతుర్వాన్ని దీక్షాకాలంలో ఋషీకేశ్‌లోని పవిత్ర గంగానది తీరమున 3సంవత్సరాలుగా వ్యాఖ్యాన ము చేసిన మాండూత్వాద్వైత స్వరూపము .ఈ గ్రంథం 1226పేజీలు, వెల రూ.1200లు వివరాలకు: 0891-2763332, 99440393333

**తా**బేలు ప్రతిమను ఇత్తడిలో గానీ,క్రిష్టలులో గానీ తీసుకొని దానిని ఇత్తడి ప్లేట్‌లోగానీ పింగాణీ లేదా గాజు పాత్రలో గానీ నీటిని పోసి తాబేలు ప్లేట్‌తోసహా ఉత్తరం దిక్కున ఉంచాలి. ప్రతిరోజూ ప్లేట్‌లోవున్న నీటిని తీసి కొత్త నీటిని పోసి ఉత్తరం దిక్కున ఉంచాలి. ప్లేట్‌లో నీటిని పోసేటప్పుడు మన మనసులో వున్న కోరికలను,మనస్సులో తలచుకొని నీటిని పోయాలి. తాబేలు నీటిలో వుంటే బ్రతుకుతుంది.కనుక తాబేలును నీటిలో వుంచటం వలన తాబేలుకు సహజవాతావరణంలో ఉంచాము అన్న అనుభూతి కలుగుతుంది.బ్రతికివున్న తాబేలును కూడా ఎక్వేరియంలో వుంచి ఉత్తరం దిక్కున ఉంచవచ్చు.తాబేలును విష్ణు భగవానుడి స్వరూపంగా కొలుస్తారు. వాస్తుశాస్త్ర రీత్యా ఉత్తరం దిక్కు బుధుడికి చెందిన దిక్కు అని,ఉత్తరం కుబేరస్థానంగా భావిస్తారు.జ్యోతిష శాస్త్రంలో బుధ గ్రహానికి ఆది దేవుడు విష్ణు భగవానుడు.



**ఉపయోగాలు:-1.తాబేలుని నీటిలో ఉంచి ఉత్తరం దిక్కున ఉంచటంవలన బుధగ్రహదోషాలు తొలగిపోతాయి.2.తాబేలు వున్న ఇంటిలో పిల్లలు అందరూ మంచి విద్యతో విద్యావంతులుగా ఎదుగుతారు.మంచివాక్‌శుద్ధితో భావప్రకటన చేయగల సామర్థ్యం కలిగి వుంటారు.3.తాబేలు వున్న ఇంటిలో వాస్తు దోషాలు వుంటే కొంతవరకు దోషనివారణ జరుగుతుంది.ఆ ఇంటిలో వున్న మనుషులకు మానసిక ప్రశాంతత కలుగుతుంది.4.తాబేలు వున్న ఇంటిలో ధనానికి ఎటువంటి లోటుండదు.5.తాబేలు షాపులలో వుంచడంవలన వ్యాపారాభివృద్ధి వుంటుంది.**

నీలోవున్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్య చేరగలవు,ముందు నీగురించి నీవే పరిశోధించుకో-రామకృష్ణ పరమ హంస.



# పంచాంగములలో సిద్ధాంతం ఏకత్రాటిమీదకు తీసుక రాలేమా?

- శ్రీకప్పగంతుల సుబ్బరామ సోమయాజులు

**1**954-55లో దివంగిత ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ గారు శ్రీకారం చేశారు.అయితే లహరిగారు వక్రమార్గ పట్టించారు. అప్పటి నుండి చర్చలు జరుగుతున్నా,ఫలితం తేలడం లేదు.ఇక్కడ పూర్వ పద్ధతిరీత్యా పంచాంగం చేయువారితో చర్చకు అవసరం లేదు.ధృత్ పద్ధతి గ్రహములతో జ్యోతిష్యం చెప్పవలెను అనే బృహత్పరాశరీ గ్రంథం వాదన ప్రకారం ధృక్ సిద్ధాంత గ్రహములు గ్రహించాలి.మరి ధృక్ సిద్ధాంతం ఎవరి ధృక్ సిద్ధాంతం గ్రహించాలి? 20రకాల అయనాంశాలతో ప్రజల మతి పాడుచేస్తున్న ఈ ధృక్‌లో ప్రధానంగా లహరి అయనాంశం తప్పు అని చెప్పుతూ

***"యస్మిన్ కలేయత: బేతాయాన్తి ధృగ్గణి విదా॥***
***సర్వార్థ చింతామణి కూడా దీనిని సమర్థిస్తూ***
***స్ఫుట గ్రహాన్ లగ్నముఖాధి భావాన్***
***నసంధికాన్ ధృక్సమ శాస్త్ర సిద్ధాన్***
***సంసాధ్య పూర్వోక్త విచార సిద్ధ***
***బలేన సంజ్ఞాది ఫలం విమృగ్యత్*** -అన్నారు.బాగుంది మరి పూర్వ పద్ధతిని ఎందుకు నిర్మించారు?దానిప్రకారం ధృక్ ప్రకార కూడా అమావాస్య,పౌర్ణమి ఒకరోజునే వస్తున్నాయి.కానీ అంత్య సమయాలు వేరుగా వస్తున్నాయి.తద్వారా జాతకుని నక్షత్రములు,తిథ్యాదులు మారిపోతుంటే సంఘంలో భారతీయ సంస్కృతికి మూలమైన జ్యోతిష శాస్త్రం అపహాస్యం అవుతుంటే ఈ పంచాంగ కర్తలలో చలనం రావడం లేదు. ఇది సంస్కరించవలసి బాధ్యత మాది అనే భావన వారిలో రావడంలేదు.**"ధృక్‌లో అయనాంశాలద్వారా ఇన్ని రకాలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి"** అనే విషయం ధృక్ సిద్ధాంత పంచాంగ కర్తలు మాత్రమే చర్చించుకోవాలి. ఒకవేళ చర్చ జరిగినా పిడపర్తి అయ్యా! మా సిద్ధాంతం తప్పు అని చెప్పరు. అలానే మధుర వారు మా సిద్ధాంతం తప్పు అనివారూ చెప్పరు. అలాగే ధృక్ పద్ధతి పంచాంగ కర్తలు కూడాను" అందరూ మాదే కరెక్టు అంటారు. మరి ఇటువంటి సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానంవారు నిర్వహించే **"జ్యోతిష పాఠశాల"** తెలుగుయూనివర్శిటీలో (పొట్టిశ్రీరాములు) వంటి వాటిలో సిద్ధాంతం చేయడం, నేర్పడం అత్యావశ్యకం.

సూర్యసిద్ధాంతం – పంచ సిద్ధాంతిగా – మహాసిద్ధాంతం గోళ గణితం– **" సిద్ధాంత తత్వవివేకం "**వంటి గ్రంథాలు విమర్శనాత్మకంగా మాట్లాడగలిగిన బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తి సిద్ధాంతి లాంటివారు మనకు ఇక దొరకరు.కేవలం సిద్ధాంత నర కంఠీరవం తిథి చంద్రిక,గ్రహలాఘువం,గణకానాంధం,కళ్యాణ గణితం వంటి గ్రంథాలు నిర్వహించగలిగిన పంచాంగ కర్తలు మాత్రమే మనకు గోచరిస్తారు.వారు కూడా కనుమరుగు అవ్వకముందే యూనివర్శిటీలు ఈ బాధ్యత చేపట్టాలి.60సంవత్సరాల చరిత్రలో తేలని అంశం 60నిముషాల టివీ ప్రోగ్రాంలో తేలదు. రెండు సంవత్సరాలు సిలబస్‌లో సూర్యసిద్ధాంతం,గ్రహలాఘువం యూనివర్శిటీవారు ఎందుకు నేర్పడం లేదు.**(ఒకవేళ నేర్పడం చేతకాదా?,మీకు ఆగ్రంథాల విషయాలు రావా?,మీదగ్గర వున్న పండితులకు తెలియదా?)**

గ్రహాలు ఏవి కరెక్టు అనే సబ్జక్టు తెలియకుండా జ్యోతిషం చెప్పడం–జ్యోతిషం పాఠాలు చెప్పడం ఎంత తప్పు?. యూనివర్శిటీలలో ప్రభుత్వ వారి డబ్బును బాగా నిరుపయోగం చేస్తున్నారు.

పిడపర్తి,మధుర,బుట్టే,తంగిరాల,లంకా,నేమాని వంటి అనువంశిక పంచాంగ కర్తలను గౌరవ ఉపాధ్యాయులుగా నియమించి యూనివర్శిటీలలో సిలబస్ మార్చి పాఠాలు చెప్పిస్తే,రెండు సంవత్సరాలలో కొత్త విద్యార్థులు ఈ ప్రాజెక్టు పూర్తిచేస్తారు.

కారణం వారికి అనువంశీయకత లేదు. అహంకారం అడ్డు రాదు.తిథిచంద్రిక,సిద్ధాంతనరకంఠీరవం గణకానందం,గ్రహలాఘువం,కళ్యాణ గణితం ఆధారంగా ఏ పుస్తక ప్రకారమైనా తిథులు వస్తాయి.అయితే అంత్య సమయాలు ఎందుకు తేడా వస్తున్నాయి? అనే అంశం చర్చించగలిగిన పండితులు రావాలి.నేడు ఎఫెమరీస్ ఆధారంగా పంచాంగం చేయు పండితులు ఎక్కువయ్యారు.వారందరూ దయతో పంచాంగాలు వ్రాయడం మానివేస్తే కొంత పంచాంగ గణిత సంస్కారం జరుగుతుంది.

చర్చలు వృథా! కారణం గణితం యొక్క తత్వం.అయనాంశ పుట్టుక వంటివి. చర్చించగల సత్తా వున్న పండితులు వున్న కాలంలో తేలని విషయం నేడు తేలుతుందా! అవ్వదు.

నేడు వున్న పంచాంగకర్తలలో గణితము వచ్చినవారు ఉన్నవారు వున్నారు కానీ,దానిని విమర్శగా మాట్లాడగలిగిన వారు లేరు.మరి ఈ నేపథ్యంలో ...

గణితం వచ్చిన వారిద్వారా యూనివర్శిటీలలో విద్యార్థులను తయారు చేసి ప్రాజెక్టు వర్కు చేయిస్తే రెండు సంవత్సరాలలో వంద శాతం సమస్యకు పరిష్కాం దొరకుతుంది.

**పుష్కరాల విషయం . ..**

***జూన్ 28,జులై7,జులై14,వారి వారి గ్రంథాల రీత్యా పుష్కారాల ప్రారంభం కరెక్టు.ఇంతకీ ఏ సిద్ధాంతం కరెక్టో తేలాలి.సిద్ధాంతులు కరెక్టే. ఇది ప్రజలు గమనించాలి.***

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

## ప్రముఖ గాయకుడు రామకృష్ణ





1947 ఆగష్టు 20వతేదీన ప్రముఖగాయకుడు విస్సంరాజు రంగసాయి,రత్నంలకు రామకృష్ణ జన్మించారు.ప్రముఖ గాయిని శ్రీమతి సుసీల తన తల్లికి అత్త (తల్లి సోదరి),బియస్సీ చదివారు.ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు పాటలంటే అమిత ఇష్టం.ఆ ఇష్టతచేత ఆయన కూడా గాయకుడిగా రాణించాలని చాలా కష్టపడ్డారు.రేడియోలో అనేక పాటలను పాడారు.రామకృష్ణ పాటలను విన్న ఘంటసాల రామకృష్ణను అనేక సందర్భాల్లో మెచ్చుకున్నారు.సుమారు 5000పాటలు పాడారు. ఎక్కువగా భక్తిరస పాటలు ఆలపించారు.1977లో అప్పటి దూరదర్శన్‌లో చాలా ప్రసిద్ధ గాయకుడు మరియు రాష్ట్రంలో అనేక కచేరీలు చేశారు. జ్యోతిఖన్నాను ఆయన వివాహం చేసుకున్నారు.1972లో తొలిసారి తాతామనుమడు సినిమాలో తొలిపాటను పాడారు.1973లో అందాల రాముడు,భక్త తుకారాం,పల్లెటూరి బావ,శారద సినిమాల్లోను,1974లో కృష్ణవేణి,అల్లూరి సీతారామరాజు,అందరూ దొంగలే,చక్రవాకం,1975లో బలిపీఠం,గుణవంతుడు,యశోదకృష్ణ,ముత్యాలముగ్గు,1976లో చక్రధారి,అయరదీపం,దానవీరశూర కర్ణ,1978లో కరుణామయుడు,వయసు పిలిచింది,1984లో శ్రీమద్విరాట్ వీరబ్రహ్మంగారి చరిత్ర 1986లో శ్రీషిర్డీసాయిబాబా, 1987లో విశ్వనాధ నాయకుడు,1988లో బావమరుదుల సవాల్,1996లో నిన్నే పిలిచింది తదితర చలన చిత్రాల్లో పాటలు పాడారు. ఆయన ప్రతి పాటా సూపర్‌హిట్టయ్యింది.1970-1980 మధ్యకాలంలో సంగీత దర్శకుడిగా మంచిపేరు ప్రఖ్యాతులు గడించారు.గత 10నెలలుగా క్యాన్సర్‌తో పోరాడుతూ 2015 జులై 10వతేదీన స్వర్గస్తులయ్యారు.చనిపోయేనాటికి వీరి వయస్సు కేవలం 67సంవత్సరాలు. వీరికి ఇద్దరు పిల్లలు.కుమారుడు సాయికిరణ్.మంచిగాయకుడు.నువ్వేకావాలి సినిమాలో నటించి నటనకు శ్రీకారం చుట్టారు.కొన్ని సినిమాల్లో పాటలు పాడారు. హీరోగా కొన్ని చిత్రాల్లోనూ,సీరియల్స్‌లోనూ నటించారు.నటిస్తున్నారు.రామకృష్ణ కూతురు పేరు లేఖ.సంగీత దర్శకుడు చక్రవర్తి రామకృష్ణ అభ్యున్నతికి అడ్డుగా నిలిచాడని,చక్రవర్తి మరణానికి ముందు రామకృష్ణకే ఆ విషయం చెప్పి పశ్చాత్తాపపడ్డారని సినీ పరిశ్రమవారు చెబుతారు.

### ఈ శతాబ్ధపు మహొన్నత వ్యక్తి మన అబ్దుల్ కలామ్



తొలిఏకాది రోజున ఒక క్రిష్టయన్ గ్రామంలో తనకు ఇష్టమైన విద్యార్ధుల నడుమ ఒక ముస్లీం వ్యక్తి మరణం సంభవించడం విచిత్రం అదుంభతమే కదా!

ఒక సామన్యవ్యక్తిగా కష్టించి పనిచేసి,కోట్లాది మందికి ఆదర్శవ్యక్తిగా నిలవడం అబ్దుల్ కలాంకే చెల్లింది. తమిళనాడులోని రామేశ్వరం గ్రామంలో జన్మించిన కలాం బీదరికం దేనికి అడ్డురాదని,లక్ష్యానికి కష్టపడిసాధించేందుకు అవిరళకృషిసలిపిన మహొన్నతుడు కలాం. ప్రపంచదేశాల్లో మరెవ్వరికీ లభించని గొప్పకీర్తి కలాంకు అందింది.40యూనివర్శిటీల ద్వారా ఆయన గౌరవ డాక్టరేట్లు పొందిన ఏకైక వ్యక్తి. కుల,మత, వర్గ,రాజకీయాలకు అతీతంగా అందరితో కొనియాడబడిన ఏకైక వ్యక్తి కలాం.ముస్లీం అయి అన్ని మతాలను,అందర్నీ గౌరవించడం ఆయనలోని సుగుణం. ఆయన ఆశయాలను మనం ఆచరించగిగితే మనం ఆయనిచ్చే నిజమైన నివాళులు-

మీమాంస

### దేవునికి కొట్టిన కొబ్బరికాయ కుళ్ళిపోతే కీడా?

మన సాంప్రదాయంలో దైవానికి కొబ్బరికాయను సమర్పించడాన్ని చూస్తుంటాం. కొబ్బరి కాయను కొట్టం శాంతి కారకం, అరిష్టనాశనం. శాస్త్ర ప్రకారం కొబ్బరికాయను కొట్టడానికి కొన్ని నిమయాలున్నాయి. కొబ్బరి కాయను స్వామికి సమర్పించే ముందు దానిని స్వచ్ఛమైన నీటితో కడిగి, ఆతరువాత కొబ్బరికాయను జుట్టున్న ప్రదేశాన పట్టుకుని, భగవంతుని స్మరిస్తూ కొట్టాలి.

రాయిపై కొట్టేటప్పుడు, ఆ రాయి అగ్నేయ కోణంగా ఉండటం మంచిదే. ఒకవేళ వంకరటింకరగా పగిలినప్పటికీ, కుళ్లిపోయినట్లు కనిపించినప్పటికీ దిగులు పడనక్కరలేదు. అదేదో కీడు కలిగిస్తుందని దిగులు పడనక్కరలేదు. కొబ్బరి నీటిని అభిషేకించినపుడు కొబ్బరి కాయను కొట్టి, దానిని విడదీయకుండా చేత బుచ్చుకుని, అభిషేకం చేయరాదు. అలా చేస్తే ఆ కాయ నివేదనకు పనికిరాదు. కాయను కొట్టి, ఆ జలాన్ని ఒక పాత్రలోనికి తీసుకుని, కాయను వేరు చేసి ఉంచాలి. పాత్రలోని కొబ్బరి నీటిని మాత్రమే అభిషేకించాలి. వేరుగా ఉంచిన కొబ్బరి కాయ చిప్పలను నివేదన సమయంలో నివేదించాలి.

నీ శత్రువులు నీలోనే వున్నారు,నిజానికి వేరే శత్రువులు ఎవరూ లేరు,తప్పుత్రోవ తొక్కే నీమనసే నీ శత్రువని తెలుసుకో-భాగవతం.

గోత్రాలు

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| రాజుర్‌కర్ | యజుర్వేదం | బందుల్ | బాలాజీ | వశీం |
| రాయ్‌ల్‌కర్ | ఋగ్వేదం | ముద్గల్ | యోగేశ్వరి, అంబజోగాయ్ | చావుల్, అలీబాగ్ దగ్గర |
| రాజ్‌పతాక్ | యజుర్వేదం | కాత్యాయన్ | రేణుకదేవి, మహూర్, | నాందేడ్, మహారాష్ట్ర |
| రాజ్‌గురు | యజుర్వేదం | తెలియదు | తెలియదు | తెలియదు |
| రాజోపాధ్యాయ్ | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| రాక్షే | యజుర్వేదం | గౌతమ మహర్షి | రేణుక మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| రసల్ | యజుర్వేదం | గౌతమ మహర్షి | రేణుక మహూర్, నందేడ్, మహారాష్ట్ర | తెలియదు |
| రతన్‌జన్‌కర్ | తెలియదు | భరద్వాజ్ | తులజాభవాని, రతన్‌జన్ గ్రామం, భర్షి జిల్లా, షోలాపూర్ | తెలియదు |
| రత్నపార్ఖి | ఋగ్వేదం/యజుర్వేదం | అగస్త్య, గార్గేయ భరద్వాజ | రేణుక మహూర్, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర | సప్తశృంగి, నాశిక్ (వాణి) జల్లా, మహారాష్ట్ర |
| రవేట్కర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | సప్తశృంగి, వాణి (నాశిక్) | రవెట్ |
| రాయ్‌రికర్ | ఋగ్వేదం | అత్రి | ఖండోబా, జజూరి, మహాలక్ష్మీగుడి, (అంబాబాయి), కొల్హాపూర్ | తెలియదు |
| రావ్‌కే | యజుర్వేదం | భరద్వాజ | రేణుక మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | నందేడ్, మహారాష్ట్ర |
| రెకి | యజుర్వేదం | వత్స | రేణుక, మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| రెల్కర్ | యజుర్వేదం | కశ్యప | రేణుక, మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | రెల్/కుటస, అకోట్ తాలూక, అఖోల |
| రెనాపూర్‌కర్ | ఋగ్వేదం | కశ్యప | ఖండోబా (జజూరి), | రేణాపూర్ |
| రెనావికర్ | ఋగ్వేదం | అత్రి/హరితస్య | రేణుక, మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| రిషి | యజుర్వేదం | భరద్వాజ | రేణుక మాత, మహూర్, మహారాష్ట్ర, | అహ్మద్‌నగర్, మహారాష్ట్ర |
| రోన్ | ఋగ్వేదం | కాశ్యప | భవాని, తులజాపూర్ | రోన్,కర్ణాటక |
| రోంగే | యజుర్వేదం | గార్గేయ | రేణుక మహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తెలియదు |
| రోట్కర్ | ఋగ్వేదం | శాండిల్య | వేంకటేశ్వర, తిరుపతి | తెలియదు |
| రోట్వాడ్కర్ | యజుర్వేదం | కశ్యప | సప్తశృంగి, వాణి (నాశిక్) | తెలియదు |
| సబ్డే | యజుర్వేదం | పరాశర | బాలాజీ, తులజాపూర్, పాల్కెడ్, నాశిక్ జిల్లా | తెలియదు |
| సబ్నిస్ | యజుర్వేదం (ఋగ్వేదం) | భరద్వాజ(శ్రీవత్స) | యమై, అవుంధ్ (తులజా భవాని) | తెలియదు (నిలంగా, ఒస్మానాబాద్) |
| సదర్లేకర్ | ఋగ్వేదం | భరద్వాజ | కేదార్లింగ్ (జ్యోతీబా), కొల్హాపూర్, ఏకవీర, కొల్హాపూర్ | కంషేట్, పూణా జిల్లా |
| సగడే | ఋగ్వేదం | వత్స | యమై, రషిన్, అహ్మద్‌నగర్ రేణుక, మహూర్‌గడ్ | వీట్, కర్మలతాలూక్, షోలాపూర్ |
| సల్కడే | ఋగ్వేదం | లోహిత్ | భవాని, తులజాపూర్, ఖండోబా జజూరి | వించుర్ (నాశిక్ జిల్లా), వాయి (సతార జిల్లా) |
| సమగ్ | ఋగ్వేదం | హరితస | మహాలక్ష్మీ | తెలియదు |
| సమక్ | ఋగ్వేదం | అత్రి | బాలాజీ, తిరుపతి, ఎపి | తెలియదు |
| సంబ్రె | ఋగ్వేదం | భరద్వాజ | సప్తశృంగి, వాణి (నాశిక్) | తెలియదు |
| సంభుస్ | ఋగ్వేదం | పాయిన్‌గాస్ | సప్తశృంగి, వాణి (నాశిక్) | తెలియదు |

(ఇంకా వుంది)



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

**25.పిల్లలు లేనివారు ఉత్తర క్రియలు చేసే వారుండరనే ఆలోచనలో, బతికి ఉండగానే ఏమైనా కార్యం చేయవచ్చా?**

యిది పిల్లలు లేనివారే కాదు పిల్లలు ఉన్నవారు కూడా బ్రతికి ఉండగానే బదరిలో స్వయంగా **"ఆత్మపిండం"** వేసుకోవచ్చు. తనకు ఉత్తర కర్మలు సరిగా జరగవేమో అనే సంశయం ఉన్న ఎడల ఎవరికి వారు స్వయంగా జీవర్మ ప్రాయశ్చిత్తం చేసుకోవచ్చు. అనగా ఉత్తరకర్మలలో చేసే దశమహాదానములు, షోడశమహాదానములు చేసుకోవచ్చు,. ఈ పనిని పిల్లలు లేనివారు. పిల్లలు ఉన్ననూ వారు మనకు ఉత్తర కర్మలు సరిగా చేస్తారో? లేదో అనే అనుమానం వున్నవారు కూడా చేసుకోవచ్చు. అయితే యిది అంతా వైదిక కర్మకాండ. దీనికి బాగా అనుభవం ఉన్నవారిచేత మాత్రమే చేయించాలి. ఈ విషయంలో కొన్ని పాఠాంతరములు కూడా ఉన్నాయి. పెద్దలు ఆచరిస్తూ ఉండేవారు. ఇది చేయించడానికి వేపండితులు, స్మార్త పండితులు మాత్రమే సమర్థులు.

**26. వివాహం అయిన స్త్రీకి పినతండ్రి పెదతండ్రి విషయాలలో అశౌచం ఉండదా?**

వివాహం అయిన తర్వాత ప్రతి స్త్రీకి ఆచార వ్యవహార, విధానములు భర్తను అనుసరించి ఉంటాయి. భర్త ఆచరించే అశౌచమే భార్యకు ఉంటుంది. ధర్మశాస్త్రంలో **"పితామహ పితృవ్యాదే: ఊఢ కన్యాస్నానమాచరేత్"** అని ఉన్నది. వివాహ మంత్రముల అర్థం కూడా భర్తను అనుసరించి భార్య ఉండాలి అని. వివాహానంతరం భార్య తల్లితండ్రిసోదరుల మృత అశౌచం భర్త అనుసరిస్తాడు. కావున ప్రతి స్త్రీ పుట్టింటి తరపు అశౌచరం అంతరకే పాటిస్తుంది. మిగిలిన పుట్టింటి వారి తరపు అశౌచములు పాటించదు. రక్తసంబంధమే అయినప్పటికీ అవసరం లేదు. ఇది కాదనే వారు ధర్మశాస్త్ర గ్రంధాలు, వివాహ వేద మంత్రాల అర్థాలు కూడా పరిశీలించి అప్పుడు కూడా కాదంటే వారిని మనం పరిగణలోనికి తీసుకోరాదు.

**27.కల్కి అవతారం గూర్చి వివరించండి?**

శ్రీమన్నారాయణుని అవతార గాధల వివరాలు తెలిపే శ్రీమద్భాగవతం ద్వాదశ స్కంధంలో ఈ కల్కి అవతార వివరం ఉన్నది. కలి కాలపు చివరలో ధర్మ సంరక్షణకు గాను భగవంతుడు అవతారం ఎత్తును. సంబల గ్రామమును విష్ణుయశుడు అను బ్రాహ్మణునికి శ్రీమహావిష్ణువు కల్కి అవతారముగా జనించును. అతడు దేవదత్తము అను గుర్రమును ఎక్కి ఖడ్గము ధరించి బయలుదేరును. అతని శరీరము నుండి అద్భుతమయిన తేజస్సు ప్రసరించును. ప్రపంచమంతా సంచరించి దుర్మార్గులయిన రాజులను సంహరించును. అంతేకాక పాపములను పారద్రోలి సత్యయుగము ప్రారంభింప చేయును. కలియుగం చివర్లో కల్కి అవతరిస్తారు. ద్వాపరయుగం గడచిన వెంటనే కలియుగ ప్రవేశం అయినది. అందువలన ఈ యుగాల మధ్య ఖాళీ రాలేదు. కావున మన పంచాంగ కర్తల నిర్ణయం ప్రకారం 5108 సంవత్సరాల కలియుగ వయస్సు సరి అయినదే అందువలన కల్కి అవతరించడానికి యింకా సమయం చాలా ఉన్నది.

**28.మేము నూతనంగా గృహనిర్మాణము చేశాము. గృహప్రవేశము మరునాడు మా తండ్రిగారు కాలం చేశారు. అందరూ "యింట్లో వాస్తు దోషం ఉన్నదేమో?" అంటున్నారు. వాస్తు అంతస్థాయిలో పనిచేస్తుందా?**

మీరు వాస్తు ప్రకారం యిల్లు కట్టుకున్నారు. కావున మీ తండ్రిగారిని కొంత కాలము ఆయుష్షు పెంపు ఉండదు. అలాగే మీరు వాస్తు ప్రకారం యిల్లు కట్టకపోవడం వలన కొంతకాలము తగ్గింపు ఉండదు. బ్రహ్మరాసిన లలాట లిఖిత ఆయుర్దాయం యమధర్మరాజు తూ.చ.తప్పక అమలు చేస్తారు. భగవద్గీతలో కృష్ణపరమాత్మ అర్జునునికి చేసిన జ్ఞాన బోధ యిదే. తల్లితండ్రులను, గురువులను తాతలను చంపలేను అని అర్జునుడు అంటే దానికి సమాధానంగా శ్రీకృష్ణుడు చెప్పే మాటలు యొక్క అర్థం **"నీవు బాణం వేసిననూ వారికి ప్రాణాలు కోల్పోయే యోగం నేను వ్రాస్తేనే ప్రాణం పోతుంది. నీ బానం, నీవు కూడా నిమిత్త మాత్రులే"** అందువలన సృష్టిలో యిప్పటివరకు ప్రాణాలు తీసే వాస్తు సృష్టింపబడలేదు గుర్తించండి. అతి ఆలోచనలతో అసలు మహర్షులు చెప్పిన వాస్తు శాస్త్రం చదవకపోవడం వలన వచ్చిన నష్టం ఇవి.

**29.ఇంట్యూషన్ (దైవీబలం) ఉంటుందా?**

ఒక ఉదాహరణ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి మృతికి పూర్వం జూన్, జూలై మాసాలలో విజయవాడ కామకోటినగర్‌లో ఒక యాగం జరిగింది. రోశయ్య యాగదర్శనం కోసం వచ్చారు. కీర్తిశేషులు విష్ణుబొట్ల లక్ష్మీనృసింహ ఘనపాఠి రోశయ్యని తమ ప్రక్కన ఉన్న ఇతర వేద పండితులతో కలిసి ముఖ్యమంత్రి ప్రాప్తిరస్తు అని ఆశీర్వదించగా అసెంబ్లీలో లాబీలో రాజశేఖర్‌రెడ్డి రోశయ్యని హాస్యం చేసినట్లుగా మరుసటి రోజు పేపర్లలో ఈనాడు, ఆంధ్రజ్యోతిలలో **"ముఖ్యమంత్రి ప్రాప్తిరస్తు" "ఆశీర్వచనం ఫలించేనా?"** అని హెడ్డింగ్‌లతో మేటర్ వచ్చినవి. మర అప్పటి దాకా ఊహలో లేని రోశయ్యకి ముఖ్యమంత్రిత్వం సిద్దించినది అంటే మరి దేవీ బలం ఉన్నాదా? లేదా? మీరే తేల్చుకోండి? అయితే రోశయ్య ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ పేపర్‌లు వీటి గురించి మరలా వ్రాయలేదు.

**30.అవధూతకు, సన్యాసికి గల తేడా ఏమిటి?**

ప్రారంభం నుండి ఏదైనా దేవతా ఆరాధనలతో ఉండి పూర్తిగా ఆ దేవతా బోధనలు అందరికీ తెలియజేస్తూ, ఆ దేవతానుగ్రహంతో భూత భవిష్య ద్వర్తమానములు తెలుసుకునే స్తాయికి చేరి, వారు స్వయంగా ఆ దేవత యొక్క రిప్రజెంటిటివ్‌గా

మిగతా ప్రక్కపేజీలో . . .

28వ పేజీ తరువాయి . . .

వ్యవహరించేవారిని అవధూతలు అంటారు. ఆ అవధూతల జీవనశైలి సన్యాసుల జీవన శైలికి దగ్గరగా ఉంటుంది. సన్యాసికి దండ కమండలములు తప్పనిసరి. అవధూతకు అవి ఉండవు. సన్యాసికి కాషాయ వస్త్రధారణ తప్పనిసరి. అవధూతకు ఆ నియమం లేదు, భిక్షాటన సన్యాసికి విధించిన ప్రధాన నియమం, ఏ బంధం అనుబంధంలేని జీవితం సన్యాసి గడపవలెను. అయితే అవధూతకు తాను నిమ్మన దేవతాబంధం జీవితాంతం ఉంటుంది. అన్ని బంధాలు, కోరికలు వదలి సన్యాసి జీవనం చేయవలెను. సన్యాసి ఒకచోట నివాసం ఉండరాదు. సన్యాసి మోక్షగామి అయి నిరంతరం నారాయణ నామస్మరణం చేయుచూ జీవనం చేయవలెను. సన్యాసి నియమాలు తెలుసుకోగోరు వారు శ్రీమద్భాగవతం సప్తమస్కంధం చదవండి. అవధూత ఇచ్ఛానుసారి, ధర్మసంచారి.

**31.శివుడు సర్వ విద్యలకు, అస్త్ర, శస్త్రములను అధిపతియా?**

అవును. ఈ విషయం రామాయణంలో కూడా ఉన్నది. వశిష్ట ఆశ్రమంలో ఒకనాడు విశ్వామిత్రుడు (రాజుగా ఉన్న సమయంలో) తను, తన సేనతో సహా విందు ఆరగించి, ఆ విందు ఏర్పాటు చేసిన **"కామధేను"** అనే మహిమ గల ధేనువును బలవంతంగా అయినా తసుకుపోవలెను అనే కోరికతో బల ప్రదర్శన చేసి ఆ కామధేపను చేతిలో పరాజయం పొందిన వాడై ఆశ్రమం నుండి వెళ్ళెను. విశ్వామిత్రుడు వశిష్ఠుని ఎదిరించేందుకుగాను అన్నీ అస్త్రములు పొందాఇ. దీని గూర్చి ఎవరిని అర్చించాలి అనే సందేహంలో ఉండగా ఆయనకు మహాదేవుడు శివుని అర్చించిన ఎడల సర్వ అస్త్రములు లభింపగలవు అనే ఉద్దేశ్యం కలిగి హిమాలయములకు వెళ్ళి శివుని అర్చించి అన్నీ అస్త్రములు శస్త్రములు సంపాదించెను, దీనిని బట్టి సర్వ అస్త్రశస్త్రములకు అధిపతి శివుడే అని తేలింది కదా! యిక విద్యల విషయానికి వస్తే భారతీయ సాంప్రదాయంతో వేదముల నుండి శాస్త్రములు ఉద్భవించాయి. వేదశాస్త్రములే విద్యలు. **"వేదశ్శివ: శివో వేద:"** అని ప్రమాణమే ఉన్నది కదా? దీనిని బట్టి సర్వ విద్యలకు శివుడే అధిపతి. విద్యాయోగం కలగాలి అంఏ శివారాధన చేయాలి. **"ఈశానస్సర్వ విద్యానాం"** వేద వాక్యం.


**32.ద్రోణాచార్యుని పేర అవార్డులు యిస్తారు కదా? ద్రోణుడు గురువుగా అంతగొప్పవాడా?**

చాలా చక్కటి ప్రశ్న. **"కృష్ణం వందే జగద్గురుమ్"** అని శ్రీకృష్ణపరమాత్మను నిత్యం స్తుతించే ఈ భారతదేశంలో కృష్ణుని పేర అవార్డు యివ్వచ్చు గదా? అలాకాక ద్రోణుని పేర యిస్తున్నారేమిట? అని మీ సంశయం కావచ్చు. యిక్కడ శ్రీకృష్ణపరమాత్మ ద్వాపర యుగంలో భూమి మీదకు వచ్చినది మొదలు తన అవతారం చాలించే వరకు నడిచిన ప్రతినడవడీ కూడా ప్రతిమనిషికీ ఒక పాఠమే. అంతేకాదు ప్రతి మనిషికీ అజ్ఞానం పోగొట్టి వారు చక్కటి విజ్ఞానంతో బ్రతకడానికి గాను – శ్రీకృష్ణపరమాత్మచే అర్జునునికి చెప్పబడి – తద్వారా లోకానికి అందించబడినది భగవద్గీత. ప్రతి మనిషీ సుఖజీవనం చేయవలెను అనినా (లేదా) ఏదైనా సమస్యలో ఉన్నా ఒక శ్రీకృష్ణుని గూర్చి భారత భాగవతాలలో శోధన చేస్తే తప్పనిసరిగా మన సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సుఖజీవనం లభిస్తుంది. అందుకే ఆయన జగత్‌కు గురూజీ అయ్యారు. అయితే తాను ప్రత్యక్షంగా ఎప్పుడూ గురుస్థానంలో ఏలరు. యిక ద్రోణుణి గూర్చి పరిశీలిస్తే భారతంలో ద్రోణ పాత్ర గురువుగానే ప్రారంభం అక్కడి నుండి ద్రోణుని చివరి శ్వాసవరకు గురుస్థానంలోనే ఉన్నారు. ఆయన పరస్పరం శతృవులయిన కౌరవపాండవులకు విద్యాభ్యాసం చేయించారు. అలాగే ఎంతోమంది ఆనాటి రాజులు రాజపుత్రులు ఆయన శిష్యులే. యిక ఆయన గురువుగా గొప్ప స్థానం సంపాదించుటకు కారణాలు ఎన్నోఉండగా అందలి ప్రధాన కారణం గూర్చి చూద్దాం. ద్రుపదుడు అనే మహారాజు ద్రోణాచార్యుల వారిని తీవ్రంగా అవమానించాడు. అయితే పాండవులు గురుదక్షిణగా ద్రుపద మహారాజును యుద్ధంలో ఓడించి బంధించి ద్రోణునికి అప్పగించారు. ద్రోణుడు ద్రుపదుడు ఒక గురువు శిష్యులే. కావున ఆ పాత స్నేహంతో ద్రోణుడు ద్రుపదుని విడుదల చేశారు. ఆ తర్వాత **"ద్రోణుని సంహరించు పుత్రుని పొందాలి"** అనే కోరికతో ద్రుపదుడు యాగం చేసి యజ్ఞ ప్రసాదంగా ద్రౌపదిని, దుష్టద్యుమ్నుని పొందాడు. దుష్టద్యుమ్నుని జన్మకు ప్రధాన లక్ష్యం ద్రోణుని వధించడమే. అది తెలిసి కూడా ద్రోణాచార్యుల వారు దుష్టద్యుమ్నుని చేత విద్యాభ్యాసం చేయించారు. గురువు యొక్క ధర్మం తన దగ్గరకు ఎవరైనా వచ్చి విద్య నేర్పమంటే ఆ అడిగినవాడు అర్హుడే కనుక అయితే తప్పనిసరిగా విద్యను నేర్పాలి. ఆ కోణంలోనే దుష్టద్యుమ్నుడు విద్యార్థిగా అర్హత కల వాడే అందువలన ద్రోణాచార్యులువారు **"దుష్టద్యుమ్నుడు తనను వధించుటకు పుట్టినవాడు"** అనే విషయం పక్కన పెట్టి అతనికి చదువు చెప్పి లోకంలో, కిర్తి పతాకంలో ఎగురవేశారు. అంతేకాక ద్వారయుగంలో విద్యా ప్రదర్శన చేసి కీర్తి గడించిన వారిలో ఎక్కువ మంది ద్రోణుని శిష్యులే. గురువు స్థానం ఆక్రమించి గురువుగా కిర్తి గడించి గొప్పగా గురువు లక్షణాలు ప్రదర్శించిన ద్రోణుడి పేర అవార్డులు యివ్వండంలో అతిశయోక్తి లేదు.

**33.సత్పురుషులు ఆశీర్బలం – గ్రహబలమును అధిగమిస్తుంది అంటారు నిజమేనా?**

గ్రహబలం ప్రదానం తప్పదు. 100 శాతం నిష్కల్మషంగా ఆశీర్వచనం చేయువారి ఆశీర్బలం ప్రభావంగా మనకు మంచి జరుగుతుంది. జరగబోయే చెడు ముందుగా తెలుస్తుంది. చెడు దాటగలుగుతాం. మంచి పొందగలుగుతాం. సత్‌పురుషుల ఆశీర్బలం విశేషమే.

మిగతా వచ్చే సంచికలో . . .



# ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

**యం.శేషగిరిశర్మ,కలవకుంట్ల,కడపజిల్లా**

**ప్రశ్న:** *త్రయంబకం అంటే ఏమిటి?*

**జవాబు**: మీ ఇంటి పేరు పూర్తిగా వ్రాయడం మన పద్ధతి.ఆంగ్లేయుల పరిపాలన అంతమై సుమారుగా ఒక శతాబ్ది గడిచిననూ,వాళ్ళ మర్కటమార్క్ కేశాలంకరణ,గొట్టంప్యాంట్లు,ఇంగ్లీషు పుట్టాక్షరములు పోలేదు. అందువలన ఇకపై తమరు యం.అంటే మా అని గానీ,మే అని గానీ మేలిక అక్షరములు వ్రాయగలరు.

*త్రిణి అంబకాన్ని (నేత్రాణి) యశ్య స: త్రయంబక*– అనగా మూడు కన్నులు కలవాడని అర్థం.

**ప్రశ్న:** ***తండ్రి బ్రతికుండగా ఆయన కుమారుడు జ్యేష్టుడు కానీ కనిష్ఠుడు కానీ అత్యవసర సమయంలో ఇతరుల గృహము నందు ఆబ్ధిక భోక్తగా కూర్చొన వచ్చునా?***

**జవాబు**: కూర్చొన వచ్చును.

**ప్రశ్న:** ఒక తండ్రికి ముగ్గురు లేక నలుగురు కుమారులు.ఆయన పెద్దకుమారుడు మరణించినపుడు అతనికి ఒక కుమారుడు కలదు. వానికి ఉపనయనము కాలేదు. అందువలన ఆపిల్లవాడి తాత యజమానశ్య పితు: అని సంకల్పము చెప్పుచూ కర్మకార్యక్రమ మంతా నెరవేర్చినాడు.ఇంతవరకు తండ్రియే చనిపోయిన కుమారు నికి ప్రతి సంవత్సరము **యజమానస్య పితు:** అని చెప్పుచూ ఆబ్ధికము జరుపుచున్నాడు. ఇటీవలనే ఆపిల్లవానికి ఉపనయనము అయినది.ప్రస్తుతం ఆ ఆబ్ధికం ఎవరు పెట్టాలి? ఉపనయనము అయిన పిల్లవాడా? (15సం॥ల వయసు) లేక తండ్రియా?ఎవరు నిర్వర్తించాలి? ఒకవేళ ఆపిల్లవాడు తాతగారితో విభేధించి నేను పెట్టను అనిన అన్నాడనుకోండి అపుడు తాతయే యజమానస్య పితు:అని చెప్పి ఆబ్ధికము పెట్టవచ్చునా?

**జవాబు**: అయ్యా! జ్యేష్ఠునికి కుమారుడు ఉన్నచో అతనికి ఉప నయనము కాకపోయినను,ఒక ఉత్తరియం కానీ,ఏదో మూడు దారపు పోగులు గానీ వేసి అతనితో పలక గలిగిన మంత్రాలు పలికించుచూ,ఐదారు ఏళ్ళు పెద్దవాడైనచో పలుక గలడు. అతనితోనే కర్మలన్నీ చేయించవలెను.చేయించుచూ రెండు,మూడు నెలలు అయిన తర్వాత సంవత్సర శౌచం ఉన్ననూ అతనికి ఉపనయనం చేసి అతనితోటే మాసికములు,ఏడూడి,విమోకము ఇత్యాదులు ప్రత్యాబ్దికము చేయించవలెను. వాడు చేయనుపో అంటే చచ్చిపోయిన ఆ పిల్లవాని తండ్రికి ఆ పిల్లవానికి రాగల జన్మలలో సద్గతులు ఉండవు.ఆ చచ్చిపోయిన వాని తండ్రి బుద్ధిపెట్టినచో చేయవచ్చును.

**ప్రశ్న:** ఆబ్ధికమైన తర్వాత రాత్రిపూట అటు భోక్తలు కానీ,కర్త గానీ ఏమియూ తినరాదు.(టిఫిన్‌తో సహా) అని అంటారు.**"పునర్భుక్తంతు వాయసం"** అని అంటారు.ఉండలేనివారి పరిస్థితి ఏమిటి?ఏదైనా పండు లేక పండ్లు (అరటి,మామిడి వగైరా) తినవచ్చునా?

**జవాబు**: అయ్యా! భోక్తలు,యజమాని శ్రాద్ధాంత భోజనమగు నప్పటికి సుమారుగా అపరాహ్ణములో 3గంటలు కావచ్చును. అప్పుడు తినవానికి రాత్రిపూట సామాన్యముగా ఉండలేని పరిస్థితి రాదు.అందుకే అశ్రాద్ధాంత భోజనము యద్రోచతే తత్గ్రాహ్యం, యన్నరోచతే తత్ త్యాజం– అని సుష్ఠుగా భోజనము చేయవలసి నది.అందుకే టిఫెన్‌లు,ఫలహారములు ఇవన్నియూ ఏమీ తిన్ననూ భోజించుటయే అగును.అందువలన ఏమీ చేయకుండా ముడుచు కొని పండుకొనుట మంచిది.

**ప్రశ్న:** ***తదంగా కలశ పూజాం కరిష్యే॥*** *(భూప్రార్థనే వినియోగ:)* ***గోమయేన వర్తుల మండలం కృత్వా అని కొందరు గోమయేన చతురస్ర మండలం కృత్వా అని కొందరు తెలియ చేయుచున్నారు. ఏది ఆచరించాలి?***

**జవాబు:** కొందరి ఆచారములలో శ్రాద్ధములలో కలశము లేదు. కొందరి ఆచారములలో ఉన్నది. అట్టివారు గంధముతోనే కొద్దిగా నీరు ప్రోక్షించి మండలం చేసినట్లు చేయుదురు.అది శ్రాద్ధమునకు సంబంధించినదైననూ విశ్వేదేవులు వున్నారు కనుక చతురస్రముగా చేయుటయే మంచిది.

**ప్రశ్న:** ***ఇత్యుదకం కలశపాత్రే నిక్షిప్య: ఇతి గంధం నిక్షిప్య: మూడు వైపులా గంధం పెట్టాలా? లేక ఒకే ఒక గంధపు బొట్టు పెట్టాలా?***

**జవాబు:** ఎట్లు పెట్టిననూ తప్పులేదు.గంధమును కలశములో వేయవలెను. నువ్వులూ,బియ్యం,కూర్చ,నాణెములు వెయ్యవలెను.

**ప్రశ్న:** ***ఆబ్ధిక సమయమునందు భోక్తలు భుజించిన తదుపరి పిండ పితృదేవతలకు అకూప నైవేద్యం (పిండి వంటలు) పెట్టుచున్నారు. కొంతమంది ఈ విషయంలో భోక్తలు అనగా విశ్వదేవులు మరియు పితృదేవుల స్థానములో నియమింపబడినవారు భుజించిన తర్వాత పితృదేవతలకు (పిండములకు) పెట్టునైవేధ్యము ఉచ్ఛిష్ఠము అవుతుంది కదా? (ఎంగిలి అవుతుంది కదా) అని చెప్పుచున్నారు, కొందరునే తిని మాత్రమే పెట్టాలని అంటున్నారు ఏది వాస్తవం?***

**జవాబు**: పిండస్థ పితృదేవతలకు అపూపములు నైవేధ్యముగా పెట్టవచ్చును.

**ప్రశ్న:** ***షష్ఠి శ్రాద్ధమనగా ఏమి?ఏలా ఆచరించాలి?***

**జవాబు**: ఎవరైననూ మరణించినపుడు మొదటి సంవత్సరం కాక మందే ఇంట్లో శుభకార్యములు చేయదలచినచో కనీసం ఆరు మాసికములు అయినచో తక్కిన మాసికములన్నింటిని,విమోకమును అపకర్షచేసుకొని సమాన తంత్రముతో శ్రాద్ధము పెట్టవలెను. అట్టి శ్రాద్ధమునకు షష్ఠి వ్రాద్ధమని పురోహితులలో వాడుక.

**ప్రశ్న:** ***దేవతా విగ్రహాలకుగానీ,పూజా పటములకు గానీ,వేళ తిలకము(నుదుట బొట్టు) ధరించునపుడు ఉంగరపు వ్రేలు వాడ వచ్చునా? లేక మధ్యవ్రేలు(నడుమ వ్రేలు) వాడవచ్చునా?***

మిగతా 31వ పేజీలో . . .

ప్రయత్నంలోనే ఆనందం వుండి.మన గమ్యస్థానానికి చేరే మార్గంలో అనేక మనోహరమైన దృశ్యాలన్నీ సందర్శించగలం.



# జ్యోతిర్మార్గదర్శిని

-జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో). హైదరాబాద్.

**టి.వి.వి.యస్.నారాయణ,ద్వారకపూడి**

ప్రశ్న: పుణ్యతీర్థాలు ఆరోగ్యం గురించి ఏదైనా మంత్రం చెప్పడి-

***జవాబు:*** మీరు పునర్వసు నక్షత్రం-1వ పాదంలో జన్మించారు. మిధునరాశి,తుల లఘ్నం.ప్రస్తుతం మీరు శుక్రమహాదశ లో గురు అంతర్దశ జరుగుతున్నది. మీ జాతకంలో అపసవ్య కాల సర్పయోగం (లోపం)వున్నది. మీ ఆరోగ్యం 2016 సెప్టెంబరు నెల నుండి కుదురుతుంది. దగ్గరలోని పుణ్యతీర్థాలు తిరిగిరండి. దూరప్రయాణాలు చేయుటకు సమయం అనుకూలంగా లేదు. మీరు ప్రతిరోజూ కాలభైరవ స్తోత్రం పారాయణం ఉదయం,సాయంత్రం చేయుట మంచిది.

*శ్లో॥ వజ్ర దేహాయ కాలాగ్ని*
*రుద్రాయామిత తేజసే,*
*బ్రహ్మాస్త్ర స్తంభనాయాస్మై*
*నమ: శ్రీరుద్రమూర్తయే॥* - ప్రతిరోజూ 21మార్లు పఠించాలి.

**బలభద్రరాముడు,అమలాపురం.**

ప్రశ్న: వ్యాపారం,జీవితం ఎలా వుంటుంది?

***జవాబు:*** జాతకుడు శతభిషం 1వ పాదంలో జన్మించారు.కుంభరాశి, సింహల్నం.ప్రస్తుత దశ బుధగ్రహ మహాదశలో శనిఅంతర్దశ జరుగుతున్నది. తదుపరి కేతుగ్రహ దశ 2015అక్టోబరు నుండి ప్రారంబమగును. భూమి వ్యాపారము అనుకూలతమగును.ఆరోగ్యం కూడా కుదుట పడును.కొన్ని ముఖ్యమైన మంచి సంఘటనలు చోటు చేసుకుంటాయి. సెప్టెంబరు నెలలో శుభవార్త మీకు ఆనందాన్ని కలుగజేస్తుంది.

*శ్లో॥ సర్వ విఘ్న హరం దేవం*
*సర్వ దిఘ్న వివర్జితమ్ ।*
*సర్వశుద్ధ ప్రదాతారం*
*వందేహం గణనాయకమ్ ॥* ప్రతిరోజు వీలైనంత జపం కేతు మహాదశ 7సంవత్సరాల వరకు చేసుకోవలెను.

**యం.సురేష్ బాబు,అద్దంకి.**

ప్రశ్న: నాకు ఏ వృత్తి కలిసి వస్తుంది?

***జవాబు:*** జాతకులు పుష్యమి నక్షత్రం 2వ పాదం కర్కాటక రాశి,కర్కాటక లగ్నంలో జన్మించాడు.ప్రస్తుతం కేతు గ్రహ మహాదశలో రాహు గ్రహ అంతర్దశ 12-11-2014 నుండి మొదలై 30-11-2015 వరకు ఉండును. మీకు 2016 మేనెల నుండి వృత్తిలో గొప్పమార్పు చేకూరును. మీరు బ్యాంకింగు రంగంలో స్థిరపడుటకు అవకాశం కలదు.మీరు ముఖ్యంగా ఈ క్రింది శ్లోకమును నిత్యం పారాయణం చేయుట ద్వారా త్వరగా మీరు మంచి స్థితిలో ఉండుటకు దోహదపడును.

*శ్లో॥ జలే రక్షతు దారాహా:*
*స్థలే రక్షతు నామన:*
*అటవ్యాం నారసింహశ్చ*
*సర్వత: పాతు కేశవ:*

**పి.ప్రవీణ్ కుమార్‌శర్మ,కొప్రాడు**

ప్రశ్న: ప్రభుత్వ ఉద్యోగ యోగం కలుగుటకు ఏం చేయాలి? వివాహం గురించి కూడా తెలుపగలరు-

***జవాబు:*** మీరు తుల లగ్నం తుల రాశి,స్వాతి నక్షత్రం 2వ పాదంలో జన్మించారు. మీకు శనిగ్రహ మహాదశలో శని అంతర్దశ జరుగుతున్నది. ప్రస్తుతం ఏలినాటి శని దశ జరుగుచున్నది. అవకాశాలు అంది పుచ్చుకోవడంలో జాప్యం కలుగును.ప్రయత్న లోపం కలుగుతుంది. దీర్ఘ ప్రణాళికలు ఆలస్యమగును.అయిననూ పట్టు వదలక కృషి చేయగలరు.మీరు ప్రభుత్వ ఉద్యోగము కొరకు పెనుగొండ క్షేత్రం దగ్గరలో కాతాలపర్రు క్షేత్రంలో స్వయంభువులైన శ్రీకేశవస్వామికి అభిషేక అర్చనలు మరియు హోమాం జరిపించవలెను. ఈవిధంగా 5 ఏకాదశి తిధులయందు చేయవలెను. తప్పక మీకు శుభం కలుగుతుంది. **2).**వివాహం మీకు 2017 సెప్టెంబరు నుండి అనుకూలం. ***శుభం భవతు॥***

**ధర్మసందేహాలకు సమాధానాలు 30వ పేజీ తరువాయి...**

***జవాబు :*** చూపుడు వ్రేలు తప్ప ఏ వ్రేలినైనా వాడవచ్చును.

***ప్రశ్న: పూర్వము బ్రాహ్మణ కుటుంబములలో అవుట్ అఫ్ డోర్స్ (ఋతుస్నాతము) అయిన స్త్రీలు మూడు రోజులు విధిగా ఇంటి బయటనే ఉండి నాల్గవరోజు స్నానమాచరించి ఇంళ్ళలోనికి ప్రవేశించేవారు.అందువలన సంధ్యావందనం తదితర అనుష్ఠానములకు ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం కాల పరిస్థితులు మారి స్త్రీలు ఉద్యోగం చేయుట తదితర పరిస్థితుల వలన ఆమూడు రోజులు ప్రతిరోజూ తల స్నానము చేయువారు కొందరు.మరి కొందరు మామూలుగా స్నానము చేసి ఇల్లు అంతయూ తిరుగుచున్నారు.అలాంటప్పుడు ఆఇంటిలో సంధ్యావందనాది అనుష్ఠానములు చేయవచ్చునా?అపవిత్రో పవిత్రోవ అని సరిపెట్టుకొనవలయునా?***

***జవాబు :*** అయ్యా! ధర్మములు దేశకాల,మాన పరిస్థితులపై ఆధారపడియుండును. మనదక్షిణ దేశపు ప్రజలకంటే ఉత్తర దేశ ప్రజలు ఎక్కువ.మనకంటే వారే వేద శాస్త్ర ప్రామాణిక గ్రంథ కర్తలు.సోమయాగాదులు చేసినవారు. ఆఉత్తర దేశమున స్త్రీల మాసిక ఋతు కాలములో అస్పృశ్య దోషము పాటించరు. దక్షిణ దేశమున అన్ని రాష్ట్రములలోనూ పాటింతురు.ఎక్కడ ఆచారములు అక్కడివే.అందువలన దాదాపు ఈ అస్పృశ్యత్వం ఈ కాలములో ఇరుకుగా వుండే అద్దెకొంపలలో కొంచెం పలచబడిన మాట వాస్తవమే.పాటించువారు అస్పృశ్యత్వం పాటించవలె గానీ, ఇంట్లోనే ఒక మూలకు ఒదిగి పండుకొనుటకు దోషము లేదని అనిపించు చున్నది. తర్వాత ఎవరి తృప్తి వారిది.

**తెలంగాణాలో 25వేల పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం – ఈనెల్లో నోటిఫికేషన్లు**
అతి త్వరలో టి.యస్.సర్వీస్ కమీషన్
నోటిఫికేషన్లు,డి.యస్.సి,పోలీసు ఉద్యోగాలకు త్వరలో ప్రకటన–
వీటికై ప్రభుత్వం 45కోట్లరూపాయల నిధులు కేటాయింపు.

**ఆంధ్రప్రదేశ్‌లో 2వేల 300 పంచాయితీ సెక్రటరీ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్.**

***స్టాప్ సెలక్షన్ కమీషన్ టైర్-1,***
పరీక్ష తేది:9 ఆగష్టు,16 ఆగష్టు
**కానిస్టేబుల్ జి.డి.**
వ్రాతపరీక్ష: 4–10–2015.
**కాంబ్‌హయ్యర్ సెకండరీ (10+2)**
పరీక్ష తేది: నవంబరు–1,8,15వ తేదీలలో
**జూనియర్ ఇంజనీర్: (సివిల్,ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్)**
పరీక్ష తేది: డిశెంబరు 6వతేది.
**స్టేనోగ్రాఫర్ గ్రేడ్–సి అండ్ డి పరీక్ష**
పరీక్షతేది: డిశంబర్–27వతేది.
**జూనియర్ హింది ట్రాన్సిలేటర్ ఇన్ సబార్డినేట్ ఆఫీస్**
పరీక్ష తేది: 17 జనవరి2016
**మల్టీటాస్కింగ్ (నాన్‌టెక్నికల్ స్టాప్)**
7,14,21ఫిబ్రవరి 2016.
**ఐ.బి.పియస్– ఆర్.ఆర్.బి.సి.డబ్ల్యు.ఇ–4**
సెప్టెంబర్–2015
**పి.యస్.బి–సి.డబ్ల్యు.ఇ పి.ఓ/యం.టి.5 ప్లిమినరీ పరీక్ష**
తేది:అక్టోబర్–3,4,10,11–2015.
**పి.యస్.బి.సి.డబ్ల్యు.ఇ–పి.ఓ/యం.టి.–5 మైన్ పరీక్ష**
అక్టోబర్ 31–2015.
**పి.యస్.బి.–సి.డబ్ల్యు.ఇ.క్లర్క్–5,ప్లిమినరీ పరీక్ష**
డిశంబరు–5,6,12,13,19,20–2015.
**పి.యస్.బి–సి.డబ్ల్యు.ఇ–క్లర్క్–5 మైయిన్ పరీక్ష**
3 జనవరి2016
**పి.యస్.బి.సి.డబ్ల్యు.ఇ.స్పెషలిస్ట్–5 పరీక్ష**
2016 జనవరి–30,31.

### రానున్న ఉద్యోగ ప్రకటనలు

**ఐ.బి.పి.యస్.క్లర్క్,యస్.బి.ఐ,పి.ఓలు,/ స్పెషలిస్ట్ ఆఫీసర్స్,ఆర్.బి.ఐ/ గ్రేడ్–బి ఆఫీసర్స్,యల్.ఐ.సి–ఏ.ఏ.ఓ/ అసిస్టెంట్స్,ఆర్.ఆర్.బి. టెక్నికల్/నాన్ టెక్నికల్ పోస్టులు,ఆర్.ఆర్.సి గ్రూప్–డి పోస్టులు,**
**యు.పి.యస్.సి. కొత్త నోటిఫికెషన్**
పోస్టులు: సి.డి.యస్.కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్
తేది:ఎంప్లాయ్‌మెంట్‌న్యూస్ 2015 జులై 25–31
క్వాలిఫికేషన్: ఏదైనా డిగ్రి
వయస్సు: 18–23,20–25
(ఓ.టి.ఏ)
ఆఖరితేది: 2015 ఆగష్టు14.
పరీక్ష: 1,నవంబరు2015

## విద్యా,ఉద్యోగ సమాచారం

**యస్.యస్.సి.స్టెనోగ్రాఫర్ గ్రూప్–సి అండ్ డి.,నోటిఫికేషన్:** ఆగష్టు.
క్వాలిఫికేషన్స్: పదవతరగతి,వయస్సు:20–27.
**యల్.ఐ.సి అసిస్టెంట్స్,నోటిఫికేషన్:** ఆగష్టు.
క్వాలిఫికేషన్: 10+2,వయస్సు:20–27,
**యల్.ఐ.సి.ఏ.ఏ.ఓ ,నోటిఫికేషన్** ఆగష్టు
క్వాలిఫికేషన్: డిగ్రి,వయస్సు:21–30.
**యు.పి.యస్.సి.సి.డి.యస్,ఐ.యం.ఏ,ఐ.యన్.ఏ,ఎయిర్‌ఫోర్స్**
అకాడమి తేది: 2015 నవంబరు1.
**సివిల్ సర్వీసెస్ ప్లిమినరీ పరీక్ష,ఇండియన్ ఫారెస్టు సర్వీసు**
2015–ఆగష్టు–23.
**యన్.డి.ఏ అండ్ యన్.ఏ పరీక్ష(2)**
2015 సెప్టెంబరు 27
**యస్.ఓ/స్టెనో(జిడి–డి/జిడి–1) పరీక్ష**
వ్రాత పరీక్ష: 2015 అక్టోబర్ 17.
**ఇండియన్ ఫారెస్టు సర్వీస్ మెయిన్ పరీక్ష**
2015 నవంబరు 21.
**సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్ష**
2015 డిశంబరు 18.
**ఇ.పి.యఫ్.ఓ.కమీషనర్**
2015 అక్టోబరు.

### ఘనంగా జరుగుతున్న శ్రీలక్ష్మీగణపతి,శతచండీ సహిత రుద్రయాగము

హైదరాబాద్‌కు చెందిన శ్రీయజ్ఞేశ్వర సేవా సమితి వారి ఆధ్వర్యంతో శ్రీశైల మహాక్షేత్రంలో జులై 31వతేదీ నుండి ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమాలు శ్రీసదాశివానంద ఆశ్రమం ట్రస్ట్ ప్రాంగణంలో ఆగష్టు 5వతేదీ వరకు పాంచరాత్ర దీక్షతో ఘనంగా జరుగుతాయని నిర్వాహకులు నుదురుపాటి సూర్యవిశ్వనాథశర్మ తెలిపారు. వివరాలకు: 9866294083,8885555615ను సంప్రదించవచ్చు.


బ్రాహ్మణులచే నిర్వహించబడుతున్న
A to Z కన్సల్‌టెన్సీ

వివాహాది శుభకార్యాలకు కళ్యాణమండప
వసతి,రూములు,భజంత్రీలు,పురోహితడు,లైటింగ్‌తో
ఏర్పాటు చేయబడును.
'బ్రాహ్మణ కేటరింగ్ మాప్రత్యేకత
ఆర్గనైజర్: శ్రీమతి వసుంధర,
W/o వి.యస్.గిరిబాబు,ద్వారకాతిరుమల,
పశ్చిమగోదావరిజిల్లా,సెల్:9177123988,9391372225.

ఇతరుల నుండి నీవు ఏమి ఆశిస్థావో దానినే నీవు ఇతరులకు చేయడం నిజమైన మానవధర్మం-గౌతమ బుద్ధుడు.

# ఇంద్రద్యుమ్నుని కథ

మహాభారతంలోని కథ

చిన్నారుల పేజి



**పూ**ర్వం ఇంద్రద్యుమ్నుడనే రాజేంద్రుడు ఉండేవాడు. అతడు ఎన్నో దానధర్మాలు చేసి ధర్మాచరణలో తనంతటి వాడు లేడనే ఖ్యాతిని పొందినాడు. లెక్కగట్టలేనన్ని గో, భూ, హిరణ్య దానములు పాత్రులైన వారికిచ్చి అనంత పుణ్యసంపదను ఆర్జించుకొన్నాడు. రాజర్షి అయ్యి ప్రజారంజకముగా పాలన చేసినాడు. అలా ఎన్నో వర్షములు రాజ్యపాలనము చేసి తన పుణ్యనిధి ప్రభావముతో కాలం చెల్లాక స్వర్గం చేరుకున్నాడు. చాలా కాలము స్వర్గభోగాలు అనుభవించిన తరువాత ఒకరోజు దేవేంద్రుడు ఇంద్రద్యుమ్నుని పిలిపించి

**"మహాత్మా! నీవు అనేక దానధర్మాలు చేసి ఎంతో పుణ్యమును ఆర్జించినావు కనుక ఇంత దీర్ఘకాలము స్వర్గములో ఉండగలిగినావు. కానీ పరమేశ్వరుని శరణువేడి ఆయన కృపతో పొందెడి మోక్షపదము ఒక్కటే శాశ్వతమైనది (ఇతరములు శాశ్వతములు కావు). నీ పుణ్యఫలమును అనుభవించినావు కావున స్వర్గమును వీడు సమయము వచ్చినది"** అని చెప్పేవాడు. స్వర్గాధిపతి మాటలు విని ఇంద్రద్యుమ్నుడు ఇంతకొద్ది కాలములోనే తన పుణ్యరాసులు ఎలా కరిగిపోయినాయి? అని ఆశ్చర్యపోయినాడు. అది చూసి శచీపతి **"రాజా! భూలోకములో నిన్ను కానీ నీవు చేసిన సత్కర్మలను కాని గుర్తుపెట్టుకొన్న వానిని నాకు చూపిస్తే నీవు స్వర్గములోనే ఉండవచ్చు,. చేసిన దానములు మహనీయములు కాకపోతే జనులు చిరకాలము గుర్తుంచుకొనరు కదా! కావున నీ దానములను ఎంతకాలము ప్రజలు ఉపయోగింతురో అంతకాలము నీవిక్కడ నుండి వచ్చు"** అని హితవు చెప్పినాడు. ఇంద్రుని ఆజ్ఞ తీసుకొని అట్టివారు ఉన్నారేమో వెదకటానికి బయలుదేరినాడు ఇంద్రద్యుమ్నుడు.

చిరంజీవి అయిన మార్కండేయ మహర్షి వద్దకు వెళ్ళి నమస్కరించి **"ఓ తపస్వీచంద్రమా! నన్ను మీరు ఎరుగుదురా?"** అని అడిగాడు. అప్పటికి ఎంతో కాలముగా తీర్థయాత్రలు చేసి ఉపవాస వ్రతాలు చేసి కృశించి ఉన్న మార్కండేయ మహర్షి గుర్తులేదని చెప్పినాడు. అప్పుడు ఇంద్రద్యుమ్నుడు **"స్వామీ! చిరంజీవులైన మీకంటే ముందుపుట్టిన ప్రాణీ ఏదైనా బ్రతికి ఉన్నదా?"** అని అడిగాడు. **"పవిత్ర హిమాలయ పర్వత ప్రాంతములో ప్రవారకర్ణం అనే గుడ్లగూబ ఉన్నది"** అని బదులిచ్చినాడు మార్కండేయ మహర్షి.

వెంటనే ఆ ఉలూకము వద్దకు చేరి **"అయ్యా! నేన్నెరుగుదువా?"** అని ప్రశ్నించాడు, తెలియదు. అని చెప్పి **"ఇక్కడికి కొన్ని యోజనాలు దూరములో ఇంద్రద్యుమ్నమను సరోవరమున్నది. ఆ సరోవరములో నాడీ జంఘమనే కొంగ ఉన్నది."** అని ప్రావారకర్ణం చెప్పగా ఇంద్రద్యుమ్నుడు బ్రహ్మదేవుని స్నేహితుడైన నాడీజంఘుని వద్దకు చేరి **"ఓ బకరాజా! నన్ను మరు గుర్తుపట్టినారా?"** ప్రశ్నించాడు. **"లేదు. ఈ సరోవరములో ఆకూపారమనే తాబేలు ఉన్నది. అది నాకంటే పెద్దది. దానికి నీవు తెలుసేమో కనుక్కో"** అని చెప్పినది.

ఇంద్రద్యుమ్నుని చూడగానే ఆకూపార కళ్ళు చెమ్మగిలాయి **"అయ్యా! వెయ్యి యజ్ఞములు సాంగముగా చేసి వెయ్యి యూపస్తంభాలు కట్టించినావు. ఆ ఆ యజ్ఞదానాలలో లెక్కకట్టలేనన్ని గోదానాలు ఇచ్చినావు. నీవు దానము ఇచ్చిన గోవుల రాకపోకలతో ఈ భూమి దిగబడి యింత సరోవరము అయినది. ఇది అంతా నీ చలవే"** అని కృతజ్ఞతాపూర్వకముగా చెప్పినది. మరుక్షణం దేవతలు దివ్యవిమానములో ఇంద్రద్యుమ్నుని స్వర్గానికి తీసుకొని వెళ్ళినారు.

**పిల్లలూ! ఈ కథలో నీతిని మరొక్కమారు చూద్దాం:**

**–** మన సత్కీర్తి భూలోకములో ఉన్నంత కాలము స్వర్గలోకము కరతలామలకము. ఆకూపార ఇంద్రద్యుమ్నుడు చేసిన దానములు మరువలేదు కావున ఇంద్రద్యుమ్నునికి పున: స్వర్గలోక ప్రాప్తి కలిగినది. కనుక మనము నలుగురికీ ఉపకరించే పనులు చేయాలి. అవియే పనులను రక్షించు సంపదలు (ధనము కాదు)

**–** దేవేంద్రుడు చెప్పినట్లు మోక్షము ఒక్కటి శాశ్వతపదము. ఇంత పుణ్యాత్ముడు కాబట్టి మహావిష్ణువు గజేంద్ర రూపములో ఉన్న ఇంద్రద్యుమ్ననిచే **"నీవే తప్ప హిం: పరంబెఱుగును...."** అని అనిపించి అతనికి శాశ్వతమైన మోక్షమును ప్రసాదించినాడు (గజేంద్ర మోక్షము కథ). కావున మోక్షమునకు పుణ్యమే ప్రథమ సోపానము.

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో,అలా కావడానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకతవుంది.



# ఆగష్టు నెలరాశి ఫలాలు

పంచాంగకర్త :
శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**మేషం :**



గ్రహచారం మీకు తెలివిగా ప్రవర్తించే లక్షణాలు యిస్తుంది. ద్వితీయార్థంలో సోమరితనం, జ్ఞాతివైరం, కుటుంబసభ్యులకు ఆరోగ్యసమస్యలు వచ్చే అవకాశం గోచరిస్తుంది. స్నేహితులద్వారా యిబ్బందులు కలుగకుండా చూసుకోవాలి. అయితే ఎటువంటి సమస్యాత్మక అంశంలో అయినా కంగారు పడరు. బహువిధప్రయత్నాలలో కార్యలాభం కోసం ప్రయత్నిస్తారు. వృత్తి సౌఖ్యం మెరుగు పడుతుంది. అధికారులు సహకరిస్తారు. ఆర్థిక విషయాలయందు మీకు ఆదాయం వచ్చే విషయంలో ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఖర్చులు సాధారణం ఆరోగ్యం విషయంలో ప్రత్యేక యిబ్బందులు ఉండవు. ముందు జాగ్రత్తలు పాటిస్తారు. విద్యార్థులకు అనుకూలమ

**వృషభం:**




బహు అనుకూలమయిన కాలము. రోజూ ప్రతిపనీ ఆలస్యంగా జరిగినా అన్నింటిలోను లాభాలు అధికంగా అందుకుంటారు. మంచి జీవనం సాగిస్తారు. అంతేకాదు ఈ నెల కొత్త ప్రయోగాలు చేయుటకు సరిఅయిన కాలము కాదు. వ్యవహారం ప్రతిబంధకములు తెలివిగా సరిచేయగలుగుతారు. ఉద్యోగ విషయాలలో నష్టములు ఉండవు కానీ శ్రమ ఎక్కువ. వ్యాపారం సాధారణ స్థాయి లాభాలు యిస్తుంది. గౌరవం, స్నేహభావం పెరుగును. ఆర్థిక విషయములయందు అధికమయిన ఒత్తిడిని తెలివిగా సాధించి విజయం పొందుతారనే చెప్పాలి. ఆరోగ్యం విషయంలో అంతటా శుభఫలితాలే ఉంటాయి. విద్యార్థులకు రైతులకు కాలము అనుకూలము.

**మిధునం:**



కొత్త ప్రయోగాలు చేయకుండా ఉంటే మంచి జీవనం సాగుతుంది. అంతా అభివృద్ధి ఉండే కాలమే. క్రమంగా ఈ నెల సత్ఫలితాలు పెరుగుతాయి. అందరితో సహవాసంగా వుంటూ, అన్ని విషయములు వ్యవహారములలో మంచి ఫలితం అందుకుంటారు. కుటుంబ విషయంగా అనుకూలస్థితి ఉంటుంది. కానీ ఉద్యోగ వ్యాపార విషయముల యందు చికాకులు తప్పవు. కొంత గోప్యంగా వ్యవహరించడం భవిష్యత్తుకు మంచిది అని గుర్తించరిడ ఆర్థిక విషయముల యందు ఆదాయం బాగా ఉంటుంది. ఖర్చులు మితంగా చేస్తారు. ఋణ ప్రతిబంధకములు ఉండవు. ఆరోగ్యం విషయంలో యిబ్బందులు ఉండవు కానీ బలహీనం వలన కొంత ప్రతిబంధకాలు వస్తాయి.

**కర్కాటకం:**



అందరితో సహాయ సహకారములు బాగా అందుకుంటారు. మంచి జీవనం పొందడం కోసం ఆగ్రహావేశాలు తగ్గించాలి. అందరితో మిత భాషణ చేయాలి. ఓర్పు అవసరం, రవి, కుజ సంచారం బహు ప్రతికూలముగా ఉన్నది. ప్రతి పనీ బాగా ఆలోచించి నిర్ణయం చేయడం వలన మంచి ఫలితాలు అందుకునే అవకాశం ఉంటుంది. ఋణ విషయంగా అవమానం జరుగగలదు. ఉద్యోగ వ్యాపార విషయాలలో జాగ్రత్తలు పాటించండి. ఆర్థిక విషయములయందు ఆదాయం బాగానే ఉంటుంది. ఖర్చులు నియంత్రించడం బహు కష్టమయిన విషయం. ఆరోగ్యవిషయంలో ముందు జాగ్రత్తలు, వైద్య సలహాలు రెండూ కూడా పాటించి జాగ్రత్త పడతారు.

**సింహం :**



కొన్ని సందర్భాలు అనుకూలమే. మీ తెలివి బాగా పనిచేస్తుంది. అయితే రవి కుజులు ప్రభావంగా చికాకులు తప్పనిసరిగా ఉంటాయి. కలహాలకు దూరంగా ఉండండి. ఋణ అవసరమయిన ఉద్యోగ వ్యాపార విషయంలో అధికారులు, మీ వర్కర్స్ యిరువురూ యిబ్బందులు సృష్టిస్తారు. మంచిగా పనులు చేయాలి అని ప్రయత్నించినా అవి చివరకు యిబ్బందికరంగా మారే అవకాశం ఎక్కువగా గోచరిస్తోంది. జారగత్త పడండి ఆర్థిక విషయ ములయందు మంచి కాలమే నడుచుచున్ననూ ఖర్చులు, ఋణములు యిబ్బందికరంగా మారుతాయి. ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తలు తీసుకోవాలి. తరచుగా చిన్న చిన్న యిబ్బందులు వెంబడిస్తాయి. నేత్ర బాధలుంటాయి

మిగతా ప్రక్క పేజీలో . . .


నీ బాధకు కారణం ఏదైనా కావచ్చు,ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.-గౌతమ బుద్ధుడు.

**కన్య :**



అన్ని పనులలో డబ్బు ఖర్చు అధికము. పనిముట్లు, వాహనాల వలన 13వ తేదీ తరువాత గాయములు అయ్యే అవకాశం అదికము. కార్య విఘ్నములకు అవకాశం ఎక్కువ. అయినా ధైర్యంగా వుంటారు. మితిమీరిన ఆత్మవిశ్వాసం కూడా అవసరం. తరచుగా అధిక శ్రమ ఒత్తిడికి లోనవుతారు. మాసారంభంలో ఉన్న ధైర్యం ద్వితీయార్థంలో ఉండదు. అందరితోను సహవాసంగా ఉండండి. ప్రయాణాలు చేయవద్దు. ఆర్థిక విషయములయందు మంచి తెలివి, ఓర్పు అవసరం. పరిస్థితి మీ చేతుల్లో లేదు అని చెప్పడానికి అవకాశం ఉన్నది. ఆరోగ్య విషయంలో ద్వితీయార్థం అనుకూలం లేదు. అంతేకాదు ప్రత్యేక జాగ్రత్తలు అవసరం.

**తుల :**



చాలా మంచి కాలము అన్ని విషయాలలో సానుకూల స్థితి నెలకొని ఉంటుంది. అందరి నుండి సానుభూతి లభిస్తుంది. ప్రతిపనీ విజయమే. యిబ్బంది పడరు. శుక్ర సంచారం బాగుంది. కావున మీరు కుటుంబ విషయములయందు సానుకూల ఫలితాలు అందుకుంటారు. అందరితో మైత్రీ భావన పొందుతారు. అంతేకాదు మంచి వార్తలు వింటారు. మంచి సహాయసహకారములు అందుకుంటారు. ఆర్థిక విషయాలయందు ఆదాయం వ్యయం రెండూ బాగుంటాయి. వృత్తి విషయములు బాగా అనుకూలము. ఆరోగ్య విషయాలలో అంతా శుభమే. విద్యార్థులకు, రైతులకు మంచి కాలమే.

**వృశ్చికం:**



జన్మంలో శని వున్ననూ ఈనెల నుండి క్రమక్రమంగా మంచి ఫలితాలు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల సహకారం మరియు వారి ఆరోగ్య విషయంలో వచ్చే మంచి మార్పులు మీకు లాభదాయకం. స్నేహితులు ద్వారా 15వ తేదీ తరువాత మంచి ఫలితాలు పెరుగుతాయి. ప్రత్యేక ప్రయత్నాలు ఎన్నో చేసి విజయం సాధించుకుంటారు. మీ యొక్క వృత్తి విషయాలలో చాలా లాభదాయక ఫలితాలు అందుకుంటారు. యిక ఆర్థిక విషయాలయందు ఆదాయం మందగమనంగా అందిననూ ఖర్చులు మాత్రం ఎదుర్కోగలుగుతారు. ఆరోగ్య విషయాలలో సానుకూల స్థితి ఉంటుంది. విద్యార్థులకు కాలము అనుకూలమే.

**ధనుస్సు :**



రవి, కుజులు బాగాలేదు కదా! ఒత్తిడి ఎక్కువ ఉంటుంది. అయితే గురు శుక్ర సంచారం అనుకూలంగా ఉన్న నేపథ్యంలో మీరు తెలివి ప్రదర్శిస్తే మంచి జరుగుతుంది. అవరోధములు ప్రతి పనిలోను వస్తుంటాయి. అలాగే మీ యొక్క వృత్తి విషయంలో అధికారుల ద్వారా ఒత్తిడి పెరుగుతుంది. మీరు వృత్తి రీత్యా లేదా కుటుంబరీత్యా చేయు పనీ శ్రమ యుక్తమై పనులు చివరకు సానుకూలం అవుతుంది. రవి, కుజులు బాగా లేదు. ఆర్థిక విషయాలయందు ఆదాయం వ్యయం రెండూ కూడా అధికస్థాయిలో ఉంటాయి. ఋణ చికాకులు ఉంటాయి. ఆరోగ్య విషయంలో సాధారణ స్థాయి ఫలితాలు అందుతాయి. విద్యార్థులకు కాలం అనుకూలం.

**మకరం :**



అంతా మంచి కాలము కాదు. ఉద్యోగ విధి నిర్వహణ మీరు బాగా చేస్తున్నా! మీకు అధికారుల నుండి ఒత్తిడి తప్పదు. రావసిన ప్రతిఫలము సరిగా రాదు. ప్రతివిషయంలోను భయము పొందుతారు. కోపంగా మాట్లాడే లక్షణములు పెరుగుతాయి. భార్యా పుత్రులకు ఆరోగ్య రీత్యా కానీ యితర విషయముల యందు కానీ చికాకులు వచ్చి తద్వారా మీరు అన్ని విషయములు చికాకు పొందుతారు. ఆర్థిక విషయముల యందు ఆదాయం బాగా ఉన్నా ఖర్చులు ఋణములు యిబ్బంది కలిగిస్తాయి. ఆరోగ్య విషయంలో మీ యొక్క జాగ్రత్తలు మీకు శ్రీరామరక్ష అవుతుంది.

**కుంభం :**



మంచి పనులు చేసినా, అవి యిబ్బంది పెట్టే అకాశం ఉన్నది. కేవలం శని కుజ సంచారం అనుకూలం దృష్ట్యా ఈ నెల ప్రతిపనీ సానుకూలం చేసుకోవడం కోసం ప్రయత్నిస్తారు. కానీ చికాకు తప్పదు. 15 వరకు రవి బబాగున్నది కదా! అందువలన కొంత మంచి ఫలితాలు అందుతాయి. వృత్తి విషయం పరిశీలిస్తే శ్రమ ఎక్కువ ఫలితం లాభదాయకం. కుటుంబ విషయంలో ఒత్తిడి తప్పదు. ఆర్థిక విషయముల యందు తరచు ద్రవ్య నాశనం జరుగుతుంది. వృథా ఖర్చులు ఉంటాయి. ఆరోగ్య విషయంలో మంచి ఫలితాలు అందుతాయి. శారీరక ఒత్తిడి ఉంటుంది.

**మీనం :**



ఒక విచిత్రమయిన కాలము. గ్రహచారం సరిగా లేదు. నవగ్రహహోమం చేయించుకోండి. ఎవరివిషయాలలోను కలుగచేసుకోవద్దు. మీ పనులు స్వయంగా చేసుకోవడం మంచిది. గ్రహ సంచారం దృష్ట్యా ఓర్పు నేర్పు స్నేహ దృష్టి ప్రతి విషయంలోను ప్రసరింపచేయాలి. అంతేకాదు వృత్తి జాగ్రత్తలు చాలా అవసరం. భార్యా పుత్రుల కారణంగా కష్టనష్టములు తరచుగా రాగలవు. దూరదృష్టి చాలా అవసరమే. ఆర్థిక విషయాలయందు అతి జాగ్రత్తగా ఉండవలసిన కాలము. ఫైనాన్స్ షేర్ విషయాలు ప్రతి బంధకం. ఆరోగ్య విషయములలో జాగ్రత్తలు పాటించండి. విద్యార్థులకు కాలము అనుకూలము లేదు.

ఒకరు మరొకరికి హాని చేస్తుంటే,చూసి నవ్వడం చాలా తేలిక.అదే హాని తనకు జరిగితే భరించడం చాలా కష్టం-స్వామి వివేకానంద.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువులు:

**1.**ఆ.ని., ఆత్రేయస, వాకిచర్ల కాంతి సుధ **(డైవర్సీ)**, పుతే:8-12-1980, నక్షత్రం:మూల 2వ పాదం, ఎత్తు:5.0, రంగు:తెలుపు, విద్య:డిప్లమో ఇన్ ఎలక్ట్రానిక్స్ బి.ఎ, ఉద్యోగం:ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగం, జీతం:నెలకు 10వేలు, కావి:బిటెక్ లేదా పిజి, స్థిరమైన ఉద్యోగం, జీతం నెలకు 40వేల పైన ఉండాలి, నియోగులు అన్నీ శాఖలు/వైదీకులు, **కాంటాక్టు:**వాకిచర్ల వెంకటసుబ్బయ్య, అడ్వకేటు,ఇం.నెం.:3-6-89/2,పాత బద్వేలు రోడ్డు, గిద్దలూరు-523357, ప్రకాశంజిల్లా,సెల్:9989372426, 9177820191. 9989372426.(3-3)


**2.**వైదికి,తెలగాణ్యం,ఇసుకపల్లి వెంకట సాయి శ్రవంతి.(డైవర్సీ),పు.తే:23-9-1989,తెల్లవారుఝామున 4.15ని॥లకు,మైత్రేయస, ఆరుద్ర-4వ పాదం,సింహ లగ్నం,బిటెక్ (ఈ.ఈ.ఈ),5.5",తెలుపు,ఉద్యోగం ప్రస్తుతం చేయడంలేదు. **కా.వి:** శాఖాభేదం లేదు, ఉద్యోగం మరియు ఇల్లు ఆస్తులు ఉండాలి,30సం॥లు,రెండవ వివాహమైనా ఫర్వాలేదు.**కాంటాక్టు:** ఇసుకపల్లి వెంకట సాయి శ్రవంతి డాటర్ఆఫ్ ఐ.పి.ఆర్.శర్మ,పోస్టల్ అసిస్టెంట్,ఏ.టి.అగ్రహారం,7/2,గుంటూరు-522004.సెల్: 9492732655,9492046244

**3.**గాడిచర్ల అరుంధతి,20-1-1985,మధంవ,కౌండిణ్యస,పూర్వాషాడ,బి.టెక్,5అడుగులు,చామనఛాయ, **కా.వి:**కట్న కానుకలు ఆసించని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,**కాంటాక్టు:** జి.ప్రాణేష్,ఐ-660,మిత్రాహెూటల్ వద్ద,2వ రోడ్డు,కొత్తవూరు, అనంతపురం, సెల్:94911 60516, 8008740565..

### రైలు ప్రయాణాల్లో ఆపద ఎదురైతే 1512 నంబరుకు ఫోన్ చేయాలి!

రైల్వే ప్రయాణీకులు తమకు ఏదైనా ఇబ్బంది,ఆపద కలిగినపుడు అఖిల భారత రైల్వే హెల్ప్‌లైన్ నవబరు 1512కు ఫోన్‌చేస్తే చాలు... పోలీసుల నుంచి రక్షణ సహాయం లభిస్తుంది. దేశంలోని ఏప్రాంతంలో ప్రయాణిస్తున్నా సరే... ప్రయాణీకులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. ఈ ప్రత్యేక నంబరు హెల్ప్‌లైన్ సదుపాయానికి కేంద్ర మంత్రి హరిభాయ్ పార్థిలాయ్ చౌదరి ఇటీవల ప్రారంభించారు.ప్రస్తుతం ఈ హెల్ప్‌లైన్ సేవలు 37రాష్ట్రాలు,అన్ని కేంద్రపాలిత ప్రాంతాలకూ అందుబాటులో ఉంటాయని చెప్పారు.

(కాశీనాథ్‌శర్మ,హైదరాబాద్)




### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు.........................................................

ఊరు.........................................................

మీప్రశ్న:.....................................................

...................................................................

...................................................................

పంపినవారి సంతకము.

### ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి, 3నెలలు పత్రిక పంపబడును.
సెల్:9966250595

### జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు........................................................

పుట్టిన తేది....................................

పుట్టిన సమయం..................................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం....................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి.................................

ఫోన్/సెల్ నెం.................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటిమ్రాయాలి)............................

........................................................................

........................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి.

పంపిన వారి సంతకము

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

నా వద్ద ప్రేమ తప్ప మరొక ఆయుధం లేదు.ప్రపంచంతో స్నేహమే నా గమ్యం- మహాత్మాగాంధి.



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం - హైదరాబాద్

**శ్రీఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.**
**ఫోన్: 040-23046192,సెల్: 9963203924.**



### వరులు:

**1.**ఆ.ని., శౌనకస, తురగా సుధాకర్ అనంతరామ సుబ్రహ్మణేశ్వరరావు, పుతే:28-2-1968, నక్షత్రం:శతభిషం, ఎత్తు:5.4, రంగు:ఎరుపు, విద్య:యం.యస్.సి., విద్య:బి.ఇడి, ఉద్యోగం:టీచర్, సొంత ఇల్లు, జీతం:నెలకు 30వేలు, **కావి:**5.3 ఎత్తు మించకూడదు, శాఖాబేధం లేదు, గృహిణి, **కాంటాక్టు:** తండ్రి: లక్ష్మీనారాయణమూర్తి, దుగ్గిరాల, సెల్: 9502889221.

**2.**ఆ.ని., హరితస, గంజాము సత్యనారాయణ, పుతే:20-7-1974, సమయం: ఉదయం 10.30, వేటపాలెం నక్షత్రంము: పుష్యమి 4వ పాదం, విద్య:యం.సి.ఎ., ఉద్యోగం:టెక్‌మహేంద్ర సాఫ్ట్‌వేర్, టీమ్ లీడర్, **కావి:** శాఖ/ఉపశాఖ, డిగ్రీ/పీజి, **కాంటాక్టు:**శివరామకృష్ణ, హైదరాబాద్, ఫోన్:040-27973414, సెల్:9866145583.

**3.**వై.కా., కాశావజ్జుల వెంకటలక్ష్మీనరసింహమూర్తి, పుతే:7- 12 -1979, సమయం:ఉదయం 7.15, నక్షత్రం:పునర్వసు 4వ పాదం, విద్య:ఎం.కాం., ఐసిడబ్ల్యూఎ, ఉద్యోగం:ఎకౌంట్స్ ఆఫీసరు, భారతీ సిమెంట్ హైదరాబాద్, జీతం:నెలకు 40వేలు, **కావి:**శాఖ/ఉపశాఖలు, గృహిణి, **కాంటాక్టు:**తండ్రి: ఆంజనే యులు, నల్గొండ, ఫోన్:086 82-225418, సెల్:916004 2991.

**4.**ఆ.ని., హరితస,భట్రాజు రవిశంకర్, పుతే:8-12-1983, ఉదయం: 4.05, నక్షత్రం:ఉత్తరాషాఢ 2వపాదం, విజయవాడ, ఎత్తు:5.8,ఉద్యోగం :సీటియస్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:సంవత్సరానికి 8లక్షలు, సొంత ఫ్లాట్సు, **కావి:** డిగ్రీ/పీజీ, **కాంటాక్టు:**తండ్రి: లక్ష్మయ్య, ఆంధ్రాబ్యాంక్, హైదరాబాద్, ఫోన్:040-27650116.

**5.**ఆ.ని., భారద్వాజస,ఖండవల్లి సందీప్, పుతే:23-5-1986, సమయం:ఉదయం 10.00, కాకినాడ, ఎత్తు:5.7, నక్షత్రం:విశాఖ2వ పాదం, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, యం.యస్. యుయస్ఎ, ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:సం॥ రూ.36లక్షలు **కావి:**బి.టెక్/శాఖాబేధం కలదు, **కాంటాక్టు:** తండ్రి: పార్థసారధి, హైదరాబాద్, ఫోన్:040-240 41472. సెల్:9985432106.

**6.**ఆ.ని., సాంఖ్యాయానస, కోనంకి ఫణిసాయి గోపాల్, పుతే:21-9-1982, సమయం:ఉదయం 2.40, గుంటూర్, ఎత్తు:5.11, నక్షత్రం: స్వాతి 3వ పాదం, విద్య:యం.బి.ఎ., ఉద్యోగం:శాప్ కన్సల్‌టెంట్, విప్రో, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 12 లక్షలు, సొంత ఇల్లు, ఆస్తిపాస్తులు. **కాంటాక్టు:**తండ్రి నరసింహమూర్తి, రిటైర్డ్ గవర్నమెంట్ ఆఫీసర్, హైదరాబాద్, ఫోన్:040-27615048.

**7.**ప్ర.శా.ని., కౌడిన్యస, తెనాలి కృష్ణ నిషాన్, పుతే:27-8-1986, సమయం:ఉదయం 6.51, కాకినాడ, నక్షత్రం:కృత్తిక, ఎత్తు:5.10, విద్య: ఎం.యస్.సి., సి.యస్., యు.యస్.ఎ., ఉద్యోగం:కాలిఫోర్ని యాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, **కా.వి:**శాఖఉపశాఖలు, సాఫ్ట్‌వేర్, పిజి., **కాంటాక్టు:** తండ్రి: భాస్కర్, హైదరాబాద్, ఫోన్:040-27100425, సెల్:97043 22252.

**8.**ఆ.ని., కాస్యపస, కొలిపాక శ్రీకృష్ణసాకేత్, పుతే:7-2-1987, సమ యం:రాత్రి 6.22, గుంటూర్, నక్షత్రం:రోహిణి 1వ పాదం, ఎత్తు:5.11, అందం, విద్య:బి.టెక్,ఎంబిఎ,యంయస్‌సి, ఉద్యోగం:శాప్ కన్సల్‌టెంట్, జీతం:నెలకు 60వేలు జీతం, **కావి:**ఎత్తు 5.3పైన, అందం, ఉద్యోగం, అదేశాఖ, **కాంటాక్టు:** తండ్రి: రామ కృష్ణ, హైదరాబాద్, సెల్:9848905357.

**9.**ఆ.ని,భరద్వాజ,వుండవల్లి నవీన్ కుమార్,20-6-1985, పునర్వసు-4పాదం,ఎరుపు,5.9",బి.టెక్,మెకానికల్,విప్రో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు,హైదరాబాద్,టీమ్ లీడర్,వార్షికంగా రూ.8.5 లక్షలు,ఆస్తిపాస్తులు కలవు,**కావి:**అదేశాఖ,డిగ్రి/సాఫ్ట్‌వేర్,**కాంటాక్టు:** తండ్రి: వుండవల్లి శేషప్రసాదు,సెల్:08645272312.

### వధువులు:

**1.**ఆ.ని, గౌతమస, చురడూరి అనూష,26-5-1987,తెలపు, రాత్రి.10.30,కృత్తిక,బి.టెక్,యం.టెక్,5.7, ఉద్యోగ ప్రయత్నం, **కా.వి.:** అదేశాఖ,బిటెక్/యం.టెక్,సాఫ్ట్‌వేర్,బ్యాంకు/గవర్నమెంటు ఉద్యోగం,**కాంటాక్ట్:**తండ్రి:కృష్ణకుమారు,గుంటూరు,ఫోన్: 0863 -2222742,సెల్:9256749887

**2.**వై.ములికినాడు,భరద్వాజస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10,కర్నూలు,ఆరుద్ర-3,5.3",కా.వి:మెడికో పనిచేయుచున్న వారు (యం.డి/యనస్తేషియా,**కాంటాక్టు:**తండ్రి:రాఘవశర్మ, కర్నూలు,సెల్:9490552488,టి-2874414,

**3.**స్మార్త,ములికినాడు,హరితస,పి.నాగప్రవల్లిక,12-9-1988,ఉత్తర-3,5.5".ఎరుపు,యం.టెక్,హైదరాబాద్‌లో ఉద్యోగం,**కావి:** శాఖ/ఉప శాఖ,యం.టెక్,**కాంటాక్టు:**తండ్రి: రామమోహనశాస్త్రి, అనంతపురం,సెల్:7032731920.

**4.**వై.వి,భారద్వాజస,తంగెళ్ళ శ్రీవిద్య,24-8-1989,రోహిణి-2,5.6",ఎరుపు,బి.టెక్,**కా.వి:** శాఖ/ఉప శాఖలు,**కాంటాక్టు:** తండ్రి సూరిబాబు,కరీంనగర్,సెల్: 9704318198.ఫోన్: 08728-228866.

**5.**ఆ.ని,పరాశర,వల్లూరి లక్ష్మీ భార్గవి,16-1-1990,ఉదయం: 11.12,కాకినాడ,5.4",బి.ఫార్మశి,**కావి:** సాఫ్ట్‌వేర్/మెడికో,శాఖ, ఉపశాఖలు,**కాంటాక్టు:** తండ్రి: రామమోహన్,కాకినాడ,సెల్: 87 90726672,9063358322.

**6.**వై.వె హరితస, మద్దూరి హరిప్రియ, పుతే:23 - 1- 1991, నక్షత్రం:భరణి, ఎత్తు:5.1, విద్య:బి.టెక్,రంగు:ఎరుపు,ఉద్యోగం: క్రిశంన్ట్ చెన్నయ్ జీతం:నెలకు 25వేలు, **కాంటాక్టు:** తండ్రి: శ్రీనివాసరావు, బెంగళూరు, సెల్:9866902910.

మిగతా ప్రక్క పేజీలో . . .

**మర్యాదకన్నా అమూల్యమైనది ఈ ప్రపంచంలో మరొకటి లేదు-గురునానక్.**

37వ పేజీ తరువాయి . . . .

**7.**ఆ.ని., కౌండిన్యస, నడింపల్లి పావని, పుతే:12-12-1984, సమయం: ఉదయం 11.10 నక్షత్రం:పుష్యమి 3వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి.టెక్, ఉద్యోగం:కాలేజ్ లెక్చరర్, కావి:అదే శాఖ, పిజి/సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:** తండ్రి:సాంబశివరావు, గుంటూర్, సెల్:9949525008.

**8.**గోల్కొండవ్యాపారులు భారద్వాజస, బోయనపల్లి రుక్మిణి, పుతే: 17-10-1984, సమయం: రాత్రి 7.32, రామచంద్రాపురం, నక్షత్రం:పునర్వసు 3వ పాదం, ఎత్తు:5.2, విద్య:యం.బి.బి. యస్, ఉద్యోగం:**కాకినాడలో డాక్టర్, కావి:**యంబిబియస్, యండి సాఫ్ట్ వేర్, **కాంటాక్టు:** తండ్రి రామదాసు, కాకినాడ, సెల్:96180 87598, 09008767327, 918978942404.

**9.**నందవదికి, కాశ్యపస, సుంకేసుల అనూష, పుతే:30-10- 1989, నక్షత్రం:స్వాతి 4వ పాదం. ఎత్తు:5.0, రంగు:ఎరుపు, విద్య:యం.టెక్, **కావి:**పిజి, శాఖ/ఉపశాఖ, **కాంటాక్టు:** తండ్రి రాము, టెలిఫోన్, మహబూబ్‌నగర్, ఫోన్:0854-2247577.

**10.**వై.వె.,హరితస,బొడ్డుపల్లి రేఖ,పుతే:5-11-1988, నక్షత్రం: ఉత్తర, ఎత్తు:5.8, అందం, రంగు:ఎరుపు, విద్య:బి.యస్.ఎ, డిగ్రీ, **కావి:**పిజిసాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:** హైదరాబాద్, సెల్:9294 103008, 9963674080.

## హైదరాబాద్‌లో ఆగష్టు 15వ తేదీన వివాహ పరిచయవేదిక

హైదారాబాద్‌లోని కూకట్ పల్లినగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో ఆగష్టు 15వ తేదీన 19వ జాగీయస్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కె.పి.హెచ్ కాలనీ,రమ్యాసెంటర్ దగ్గర గల శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి కళ్యాణమండపంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. **వివరాలకు: 9866552247,9989229271, 9704090108, 9948687281,9246218790**లను సంప్రదించవచ్చు.

## ఆగష్టు 30న కడపలో వివాహ పరిచయవేదిక

కడపలోని మద్రసురోడ్డునందుగల తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో ఆగష్టు 30వతేదీన (ఆదివారం) ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదికను నిర్వహిస్తున్నట్లు శాస్త్రి మాట్రిమోనియల్స్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. **మరిన్ని వివరాల కోసం:-** 9247156847,7396031113, 739603114ను సంప్రదించవచ్చు.

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంవేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:....................................................................................................

పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:...................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.............................................................

...........................................................................................................................

పూర్తి చిరునామా::-........................................................................................................

...........................................................................................................................

ఫోన్:..........................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేదీ:..................

**<u>గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-</u>**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**

**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# ' యజ్ఞోపవీతం '
## పత్రికను మీ " ఆత్మీయునిగా భావించి తోడ్పడండి "



దేశవ్యాప్తంగానే గాక ఇతర దేశాల వారు కూడా మన యజ్ఞోపవీతం పత్రికను ఇంటర్‌నెట్ ద్వారా చదువుతున్నవారి సంఖ్య అసంఖ్యాకంగా ఉన్నారు. మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో యజ్ఞోపవీతం పత్రిక ఒకటి ఉందని ఇది మన బ్రాహ్మణులకు సంబంధించి సమాచారం కోసం మా కార్యాలయమునకు ఫోన్ చేసి వివరాలు పొందుతున్నారు. దేశ వ్యాప్తంగా వున్న బ్రాహ్మణ సత్రాలు, వేద పాఠశాలలు, పేద విద్యార్థుల కోసం, స్కాలర్ షిప్ పొందడం కోసమే, పేద బ్రాహ్మణులకు విద్య, వైద్య సహాయాల కోసం, పౌరోహిత్య వివరాల కోసం, వివాహ వధూవరుల సమాచారం కోసం, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బ్రాహ్మణ సంఘాల వివరాల కోసం, ధర్మ సందేహాల కోసం ఇలా మనవారికి కావలసిన సమాచారం క్షణాల్లో తెలుసుకుంటున్నారు.

మీ ఇంట్లో వివాహం, గృహప్రవేశం, షష్టి పూర్తి, పుట్టినరోజు, మీ ఆత్మీయుని సన్మానం, బదిలీలు, ప్రమోషన్ వంటి ప్రకటనలు అతి తక్కువ ఖర్చుతో మన 'యజ్ఞోపవీతం' పత్రికలో ప్రకటనలిచ్చి ఇతోధికంగా మనం పత్రికను సహకరించామన్న తృప్తితో పాటు, ఈనాడు, సాక్షి, జ్యోతి వంటి దిన పత్రికల్లో వేస్తే ఆ కార్పొరేట్ సంస్థలు బ్రతుకుతాయి. మన బ్రాహ్మణ పత్రికలో మీరు పత్రికకు ప్రకటనలిచ్చి గర్వపడండి! రూ. 100/- నుండి 10,000/- రూపాయల వరకు మీకిష్టమైన సైజులో ఫోటోతో ప్రకటనలు బ్లాక్ & వైట్ మరియు మల్టీకలర్‌లో ఇచ్చి సహకరించమని ప్రార్థన.

బ్రాహ్మణ పత్రిక అంటే బ్రాహ్మణులే ఇవ్వాలి కదండీ అంటూ ఇతర కులస్థులు దాట వేస్తున్నారు. మన వారు మన పత్రికపై అభిమానం చూపి పత్రికలో ప్రకటనలు ఇవ్వాలని బ్రాహ్మణ సోదర, సోదరీమణులకు కోరుతున్నాం.

వివరములకు : యజ్ఞోపవీతం, బ్రాహ్మణ చైతన్య మాసపత్రిక, శివాలయం వీధి,
మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 9440458966ను సంప్రదించవచ్చు.

## యజ్ఞోపవీతం జిల్లా ప్రతినిధులు కావలెను.

బ్రాహ్మణ జాతిపట్ల గౌరవాభిమానాలు కలిగి, బ్రాహ్మణ అభ్యున్నతికి తన వంతుగా సహకారం అందించాలన్న లక్ష్యం కలిగిన వారిని " యజ్ఞోపవీతం " పత్రిక ఆహ్వానిస్తుంది. జిల్లా కేంద్రం / పెద్ద పట్టణాల్లో ప్రతినిధులుగా ఆహ్వానిస్తుంది. యజ్ఞోపవీతం పత్రికకు చందాలు మరియు ప్రకటనలు సేకరించడం వంటి వాటిపై ఆసక్తి కలిగిన వారు కావలెను. ఆకర్షణీయ కమీషన్ కలదు.

వివరములకు : యజ్ఞోపవీతం, బ్రాహ్మణ చైతన్య మాసపత్రిక, శివాలయం వీధి.
మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 9440458966ను సంప్రదించవచ్చు.

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/DLGS/2012-2015 Despatch Date : every Month 4th
August 2015 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20695/2007, Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2014 to 31-12-2016


## ఇంటర్‌నెట్‌లో త్రిపురాంతక క్షేత్రం గురించి..

త్రిపురాంతక క్షేత్రం చరిత్ర, పూజా కార్యక్రమ వివరాలు, పూజ రేట్లు, అక్కడ వున్న వసతులు,
శ్రీ స్వామి వారి, శ్రీ అమ్మవారి దేవస్థాన ఫోటోలు, అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్ర వివరాలు,
భోజన వసతుల వివరాలు, అన్నదాన స్కీముల వివరాలు, గోశాల, వేద పాఠశాల వివరాలు,
ఈ సత్ర ఆవరణలో చేసుకునేందుకు అపర కర్మలు, ఏడాది కార్యక్రమాల వివరాల కోసం

**Website : www.tripuranthakambrahmanasatram.com**
**E-Mail : abnas.tripuranthakam@gmail.com**

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం,ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 6 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము.
మీ పెళ్ళిరోజు, పుట్టినరోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదీన
**శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



మన సత్రంలో గోశాల వున్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు, గో పూజకు : రూ. 216/-లు,
చెల్లించవలయును.

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం /ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
SBI Online Tripuranthakam Current A/c. No. 34626606882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు
ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012198, Branch Code 12918 ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.
STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.
PAN CARD NO AADAA3354K
మీకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా,
సెల్ నెం. 9966250595, 9912417906
ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**


Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur

Edited, Printed, Published & Owned by: Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : 9440458066
Printed at: Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur. Ph 08596 222325 Editor : ORUGANTI MALLIK